WWW.VAARTHA.COM
epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
22-11-2025 శనివారం
సంపుటి: 31 సంచిక: 291
పేజీలు: 12 వెల: 6.50
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam






మిస్ యూనివర్స్-2025 2లో

## మెక్సికో సుందరి ఫాతిమా బోష్

# మూడేళ్లలో 17లక్షల ఇళ్లు

### మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు

### వచ్చే ఉగాదికి 5లక్షల మందికి ఇళ్లు అందజేత

### లబ్ధిదారుల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

### టిడ్కో, గృహనిర్మాణ సమీక్షలో సిఎం చంద్రబాబు



శుక్రవారం టిడ్కో, గృహనిర్మాణశాఖపై అధికారులు, మంత్రి పార్థసారథితో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 21, ప్రభాతవార్తప్రతినిధి:** అందరకి ఇళ్లు (హౌసింగ్ ఫర్ ఆల్) అంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ హామీని నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వ హించామన్నారు. ఇది ఇక్కడితో ఆగకూడదు, మరింత వేగంగా వెళ్లాలి.ఇప్పటినుంచే లక్ష్యాలు పెట్టుకుని హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని 2029 జనవరి నాటికి పూర్తి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారుగా 20 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాఅన్నారు. అందులో ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తై గృహప్రవేశాలు చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో మూడేళ్లల్లో 17లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుక ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లను పూర్తి చేసి. సామూహిక గృహప్రవేశాలు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రానున్న మూడేళ్లలోనూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. రానున్న మూడేళ్ల కాలంలో 17 లక్షలకుపైగా ఇళ్లను నిర్మించేలా కార్యాచరణ చేపట్టాలని టిడ్కో, గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్రతి మూడు నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గృహప్రవేశాలు >>2

## సిఐ శంకరయ్య డిస్మిస్

### పోలీసు సర్వీసు నుంచి తొలగింపు

### వివేకా హత్యకేసులో శంకరయ్యపై ఆరోపణలు

**కర్నూలు, నవంబరు 21, ప్రభాతవార్త :** కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు వి.ఆర్‌లో విధులు నిర్వహిస్తున్న సీఐ జె.శంకరయ్యను పోలీస్‌శాఖ సేవల నుంచి డిస్మిస్ చేస్తూ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా ఎస్పీ ఈ చర్యను అధికారికంగా ప్రకటించారు. పులివెందుల పట్టణంలో వైయస్ వివేకానంద రెడ్డి హత్య సమయంలో >>2



శుక్రవారం పోలవరం పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

## 'పోలవరం'ను పరిశీలించిన కేంద్ర బృందం

**పోలవరం, నవంబరు 21, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్ట్ ను శుక్రవారం కేంద్ర జల సంఘం ప్రతినిధులు పరిశీలించారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర జల సంఘం డిజైన్లు, పరిశోధన విభాగం ఎక్స్ ఫిషియో సభ్యుడు ఆదిత్య శర్మ,కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజనీర్ ఎస్ఎస్ భక్షిలతో పాటు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం. రఘురాం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్ట్‌లో జరుగుతున్న పనులను వారు ఆసాంతం పరిశీలించారు.వారికి జలవనరుల శాఖ ఈ ఎన్ సి కె నరసింహమూర్తి, పోలవరం ఎస్ఈ కె రామచంద్రరావు, క్వాలిటీ కంట్రోల్ విభాగం సిఈ కె శేషుబాబు, డీఈలు కె బాలకృష్ణ, డి.శ్రీనివాస్, ప్రేంచంద్, ఎం ఈ ఐఎల్ జిఎం ఏ గంగాధర్, డిజీఎం మురళి తదితరులు పనులు జరుగుతున్న తీరును చూపించటంతోపాటు వివరాలు >>2

## వచ్చే విద్యాసంవత్సరం నుంచి 'కలలకు రెక్కలు'



### కళాశాలల్లో ఆత్మహత్యల నివారణకు ఐదుగురు సభ్యులతో కమిటీ

### అనుమతిలేని ప్రైవేటు జూ.కాలేజీలపై చర్యలు

### స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమీక్షలో మంత్రి లోకేష్

**అమరావతి, నవంబరు 21 ప్రభాతవార్త:** వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థినులకు కలలకు రెక్కలు పథకాన్ని అమలుచేసేందుకు విధివిధానాలను సిద్ధం చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో కళాశాల విద్య, ఇంటర్మీడియట్, పాఠశాల విద్యాశాఖ, స్కిల్ డెవలప్ మెంట్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ శుక్రవారం 3గంటలకు పైగాసుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ స్వదేశంతోపాటు విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించాలన్న ఆసక్తిగల విద్యార్థినులకు >>2



## నేడు పుట్టపర్తికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి



### రెండురోజులు అక్కడే సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**పుట్టపర్తి, నవంబరు 21, ప్రభాతవార్త:** భగవాన్ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలలో భాగంగా శనివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్ర పతి రాధాకృష్ణ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యశాఖ, ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి నారాలోకేష్‌లు పుట్టపర్తి రానున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.అధికారులు అందించిన మేరకు వారి పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం 09:45 గంటలకు పుట్టపర్తి శ్రీసత్యసాయి విమానాశ్రయంకు చేరుకోనున్నారు. ఆయన ఉదయం 10:30 నుండి 10:40 గంటలకు విమానాశ్రయంలోనే వేచిఉండి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతంపలకి అటు పిమ్మట ఉదయం 11:00 గంటలకు శ్రీసత్యసాయి ప్రశాంతినిలయం చేరుకొని భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని ప్రత్యేకంగా దర్శించుకోని శతజయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం 12:10 గంటలకు రాష్ట్రపతితో కలసి సత్యసాయి విమానాశ్రయం చేరుకొని రాష్ట్రపతికి వీడ్కోలు పలకడం జరుగుతుందన్నారు. అనంతరం 12:30గంటల నుండి మధ్యాహ్నం 03:30గంటల వరకు విశ్రాంతి తీసుకొని 03:40 గంటలకు భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణకు స్వాగతంపలికి ప్రశాంతి నిలయంలో జరగనున్న >>2



22-11pg2exHMNWJQER 2_22-11pg2exHMNWJQER.qxd 22/Nov/25 12:37 AM Page 1





బెట్టింగ్ నిర్వాహకుల నుంచి ప్రొద్దుటూరు పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్ ఫోన్లు

# పరారీలో వున్న ఇద్దరు ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల అరెస్ట్

## రూ. 10.56 కోట్ల నగదు, 3సెల్ ఫోన్‌లు, బ్యాగ్ స్వాధీనం

## బెంగళూరులో శిబి హాస్టల్ నడుపుతూ బెట్టింగ్‌కు పాల్పడుతున్న వైనం

**కడప, నంబరు 21 ప్రభాతవార్త:** పొద్దుటూరు పట్టణం యందు క్రికెట్ బెట్టింగ్ ముఠా కార్యకలాపాల గురించి డిఎస్‌పి భావన ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమములో భాగంగా బెంగుళూరు కేంద్రముగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తు, ఆన్లైన్ ట్రేడింగ్ కొరకు తమకు కరెంట్ అకౌంట్లు కావాలని తెలిసిన వారిని నమ్మించి, వారి ద్వారా వివిధ బ్యాంక్ లలో కరెంట్ అకౌంట్లు ఓపెన్ చేయించి, వారి బ్యాంకు ఎకౌంటు బుక్స్ తీసుకొని తద్వారా బెట్టింగ్ నిర్వహిస్తూ వుండి 5112025 వ తేదీన అరెస్ట్ కాబడిన ముఠాలోని 6 మంది సభ్యులు ఇచ్చిన నేర ఒప్పుదల మేరకు ముఠాలో కీలక సభ్యులైన ప్రొద్దుటూర్ మండలం లింగాపురం గ్రామానికి చెందిన ధనికల వీర శంకరయ్య వీర శంకర్ మరియు కాసినాయన మండలానికి చెందిన ప్రస్తుతం బెంగలూరు నందు ఉన్న అర్ల చంద్ర యాదవ్ అను వారిపై నిఘా ఉంచడమైనది. సదరు నిఘాలో భాగంగా ఈ రోజు అనగా 21.05.2025 వ తేదీ ముఠాలో కీలక సభ్యులైన ధనికల వీర శంకరయ్య వీర శంకర్ మరియు అర్ల చంద్ర యాదవ్ లను గీ. సదాశివయ్య, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, ప్రొద్దుటూర్ II town U/G PS ప్రొద్దుటూరు టౌన్ నందు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఆర్జించిన రూ. 10,56,00000 నగదు, 3 సెల్ ఫోన్ లు, 1 Bag స్వాధీనం చేసుకోవడమైనది. విచారణలో బెంగుళూరునందు శిబి నడుపుతున్నధనికల వీర శంకరయ్య వీర శంకర్ మరియు అర్ల చంద్ర యాదవ్ లు అను వెబ్ సీట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ, సదరు వెబ్ సైట్ ద్వారా బెట్టింగ్ లావా దేవీలకొరకు బ్యాంక్ అకౌంట్లు అవసరం అయినందున తాము నిర్వహిస్తున్న అక్రమ బెట్టింగ్ వ్యవహారాన్ని ఈ కేసు నందు ఇంతకు ముందు అరెస్ట్ కాబడిన తమ అనుచరుల ద్వారా బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించుకొని వారికి కమిషన్లు ఇస్తూ వారి ద్వారా విస్తృతముగా ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తేలినది.ప్రస్తుతానికి బ్యాంకుల ద్వారా తెలిసిన సమాచారం మేరకు పై బెట్టింగ్ కు సంబంధించిన అనుమానాస్పద లావా దేవిలు జరిపిన అన్నీ అకౌంట్లను ఫ్రీజ్ చేయమని ఆయా బ్యాంకులను కోరడమైనది.పై క్రికెట్ బెట్టింగ్ ముఠాల కార్యకలాపాలను గుర్తించి వారిని పట్టుకొని చట్టం ముందు నిలబెట్టుటలో ప్రతిభ కనపర్చిన గీ. సదాశివయ్య, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, ప్రొద్దుటూర్ II టౌన్ గీ/బి శిలీ మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించి వారికి తగు రివార్డుల కొరకు సిఫార్సు చేయడం జరుగుతుంది.

**అరెస్టయిన వారి వివరాలు**

1. ధనికల వీర శంకరయ్య వీర శంకర్, లింగాపురం గ్రామం, ప్రొద్దుటూరు మండలం
2. అర్ల చంద్ర యాదవ్, నాయునిపల్లి గ్రామం, కాశీనాయన మండలం, శ్రీశ్రీ కడప జిల్లా, ప్రస్తుతం మున్నేకోలాల్, మార్తహళ్ళి, బెంగళూరు సిటీ, కర్ణాటక రాష్ట్రం.

## బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర నీటిలో

# ఒక్క టీఎంసీ కోల్పోయే పరిస్థితి తలెత్తకూడదు: మాజీ సీఎం జగన్

## అలా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి: సీఎం చంద్రబాబుకు జగన్ లేఖ

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** బచావత్ ట్రిబ్యునల్ ఏపీకి కేటాయించిన 512 టీఎంసీల నికర నీటిలో ఒక్క టీఎంసీ కోల్పోయే పరిస్థితి తలెత్తకూడదని మాజీ సీఎం.వైసీపీ నేత జగన్ వ్యాఖ్యానించారు. అలా జరిగితే టీడీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వైఎస్ జగన్ లేఖ రాశారు. కృష్ణా నదీజలాల పంపిణీపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. కృష్ణా నదీజలాల వివాదంపై ఏర్పాటైన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు ఏపీ ప్రజల హక్కులను కాపాడేలా ప్రభుత్వం వాదనలు వినిపించాలని కోరారు. కృష్ణా నదీజలాలకు సంబంధించి ఏపీ హక్కులను కాపాడటంలో టీడీపీ ఎప్పుడూ నిజాయతీగా వ్యవహరించలేదని వైఎస్ జగన్ విమర్శించారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు వచ్చే విచారణలలో రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడేలా వాదనలు వినిపించాలని ఏపీ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. కృష్ణా నదిలో 763 టీఎంసీల నీటిని తెలంగాణ రాష్ట్రం తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల తరుఫున బలమైన వాదనలు వినిపించాల్సిన అవసరం ఉందని వైఎస్ జగన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థనను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అంగీకరిస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు తన తుది వాదనలను సమర్పించి, ఈ అన్యాయాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. మరోవైపు రాయలసీమ ప్రాజెక్టుల పట్ల టీడీపీ నిరక్ష్య వైఖరి అనుసరిస్తోందని వైఎస్ జగన్ ఆరోపించారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు 1996లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మొదలయ్యాయని వైఎస్ జగన్ ఆరోపించారు. ఆ సమయంలో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి మాత్రమే కాకుండా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నారని వైఎస్ జగన్ గుర్తు చేశారు. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిపక్షపార్టీలు ఆందోళనలు చేసినా చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. అప్పటి టీడీపీ ప్రభుత్వం రాష్ట్రం పట్ల నిజాయితీ లేకుండా వ్యవహరించడంతో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును పెంచడానికి కర్ణాటకకు అనుమతి ఇచ్చిందని వైఎస్ జగన్ ఆరోపించారు. అలాగే 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదీ మరోవైపు బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ప్రస్తుతం ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల నీరు కేటాయిస్తున్నారు. అయితే కృష్ణా నదీ పరివాహక ప్రాంతం తెలంగాణలో 70 శాతం ఉంటే, ఏపీలో 30 శాతం మాత్రమే ఉందని.. దాని ఆధారంగా నదీజలాలు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది. అయితే ఇప్పుడు ఉన్న నిష్పత్తినే కొనసాగించాలని ఏపీ ప్రభుత్వం కోరుతోంది.

# నేడు పుట్టపర్తికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి

>> భగవాన్ సత్యసాయి బాబా యూనివర్శిటీ 44వ స్నాతకోత్సవంలో పాల్గొంటున్నట్లు తెలియజేశారు. అనంతరం రాత్రికి ప్రశాంతి నిలయంలో విశ్రాంతి తీసుకొని ఆదివారం ఉదయం 09:00గంటలకు శ్రీసత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించే భగవాన్ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవ వేడుకలలో పాల్గొంటారని, ఉత్సవాల అనంతరం ఉదయం 11:20 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకొని 11:30 గంటలకు తిరుగు ప్రయాణం కానున్నట్లు తెలియజేశారు. అంతకు మునుపు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల శాఖ మంత్రి నారాలోకేష్ శనివారం ఉదయం 08:15 గంటలకు ప్రత్యేక విమానంలో శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకోనున్నారు. ఆయన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ముఖ్యమంత్రులతో కలిసి పై కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. నారా లోకేష్ 22వ తేదీ సాయంత్రం 06:20 గంటలకు కప్పల బండ వద్ద ఉన్న ఎపిఐఐసి లేఔట్ నందు బస చేయనున్నట్లు తెలియజేశారు. అనంతరం 23వ తేదిన ఉదయం 9:00 గంటలకు హిల్‌వ్యూ స్టేడియంలో జరిగే భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకల్లో పాల్గొంటారన్నారు. అనంతరం 11:40 గంటలకు పాలసముద్రం వద్దగల నాసిన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరిగే కార్యక్రమంలో 12:30 గంటల వరకు పాల్గొంటారని, అటు పిమ్మట అక్కడి నుండి బయలుదేరి 1:10 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకొని 1:50 గంటలకు ప్రత్యేకవిమానంలో తిరుగు ప్రయాణం కానున్నట్లు అధికారులు తెలియజేశారు.

# 'పోలవరం'ను పరిశీలించిన కేంద్ర బృందం

>> అందించారు. పోలవరం ప్రాజెక్ట్‌వ్యూ పాయింట్ నుంచి మొత్తం పనుల వివరాలను కేంద్ర బృందానికి జలవనరుల శాఖ, కాంట్రాక్టు సంస్థ ఎంఈ ఐ ఎల్ ప్రతినిధులు వివరించారు. ఆ తరువాత వారు మోడల్ డ్యామ్ పరిశీలించారు. అక్కడ ప్రతి విభాగం గురించి అధికారులుతెలిపారు. స్పిల్‌వే చేరుకున్న కేంద్ర బృందం మొత్తం పరిశీలించింది. స్పిల్ వే, గేట్లు, గేట్లను ఆపరేట్ చేసే సిలిండర్లు, పవర్ పాక్స్ మొదలైన వాటి పనితీరు గురించి వారు తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అప్ స్ట్రీమ్ కాఫర్ డాం, గ్యాప్1, డయాఫ్రమ్‌వాల్, జల విద్యుత్ కేంద్రం పనులను పరిశీలించారు. ప్రతి ఒక్క దగ్గర అధికా రులను అడిగి పనులవివరాలు తెలుసుకున్నారు.

# మిస్ యూనివర్స్-2025 మెక్సికో సుందరి ఫాతిమా బోష్

**న్యూమెక్సికోసిటీ, నవంబరు 21:** మిస్ యూనివర్స్ 2025 పోటీల్లో మెక్సికోకు చెందిన ఫాతిమా బోష్ విశ్వసుందరి కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. థాయ్‌లాండ్‌లో అట్టహాసంగా జరిగిన 74వ మిస్ యూనివర్స్ ఫైనల్స్‌లో ఆమె విజేతగా నిలిచారు. గతేడాది విశ్వసుందరి, డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా క్జార్ థెల్విగ్.. ఫాతిమాకు కిరీటాన్ని అలంకరించారు. పోటీల ఆరంభం నుంచే ఫేవరెట్‌గా ఉన్న ఫాతిమా తన అందం, ప్రతిభతో న్యాయనిర్ణేతలను మెప్పించారు. 25 ఏళ్ల ఫాతిమా బోష్‌కు స్వదేశంలో, అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉంది. ఈ ఏడాది సెప్టెంబరులో ఆమె మిస్ యూనివర్స్ మెక్సికో 2025గా ఎంపికై, విశ్వవేదికపై తన దేశానికి ప్రాతినిధ్యం వహించారు. అయితే, ఈ పోటీలకు ముందు జరిగిన ఒక సంఘటన ఆమెను వార్తల్లో నిలిపింది.


శుక్రవారం రాష్ట్రపతి ముర్ముకు తిరుమల ప్రసాదాన్ని అందజేస్తున్న అర్చకులు

# ప్రోటోకాల్ పక్కనపెట్టి..కారుదిగి భక్తులకు చాక్లెట్లు పంపిణీ

## తిరుమలలో రాష్ట్రపతి ముర్ముకు ప్రశంసలు

**తిరుమల,నవంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆమె భారతదేశ ప్రథమపౌరురాలు. పూర్తిస్థాయి భద్రత నడుమ తిరుమల పర్యటన సాగినా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం కారులో ప్రోటోకాల్‌నడుమ ప్రయాణించింది. ఆలయం వెలుపల కొంత ముందుకు వచ్చిన రాష్ట్రపతి కాన్వాయ్‌లోని కారు రాంభగీచా బస్టాండ్ వైపు కదులుతున్న సమయంలో కారు ఆపించి వెంటనే ఆమె క్రిందకు దిగారు. వెనుక ఉన్న భద్రత సిబ్బంది పరుగులు తీసుకుంటూ ఏం జరిగిందో అర్థంకాక నడవడంతో భక్తులు నిలిచి ఉండటాన్ని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గమనించారు. వెంటనే కారు దిగి భక్తుల వద్దకు నడచుకుంటూ వెళ్ళారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరచాలనం చేశారు. ఆ తరువాత చాక్లెట్లు పంచారు. రాష్ట్రపతి స్వయంగా కారుదిగి భక్తులతో మాట్లాడటంపై ప్రశంసలు అందుకున్నారు.

# 1నుంచి శీతాకాల పార్లమెంటు

## 19 దాకా సమావేశాలు



**న్యూఢిల్లీ, నవంబరు 21:** డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలు సజావుగా జరిగేలా ఏకాభిప్రాయం సాధించడానికి, సజావుగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం నవంబరు 30న అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పార్లమెంట్ సెంట్రల్ హాలులో నవంబరు 30న ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల పార్లమెంటరీ పార్టీ నేతలను ఆహ్వానిస్తూ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు లేఖలు రాశారు. శీతాకాల సమావేశాలకు ముందు అన్ని వైపుల నుండి ఆందోళనలను పరిష్కరించడానికి, సహకారం కోరడానికి ఈ సమావేశాన్ని అవకాశంగా ఉపయోగించుకోవాలని మోడీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1 నుండి 19 వరకు జరగనున్నాయి. అంటే 15 రోజులపాటు సమావేశాలు కొనసాగనున్నాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గతంలో కంటే ఈసారి చాలా తక్కువ రోజులుంటాయి. 'నిర్మాణాత్మక, అర్థవంతమైన సమావేశాల కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోందని, అటువంటి సమావేశం మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబిస్తుంది' అని కేంద్ర మంత్రి రిజిజు అభిప్రాయపడ్డారు. అయితే, ప్రభుత్వ తీరును ముఖ్యంగా శీతాకాల సమావేశాల షెడ్యూల్, వ్యవధిని కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ తప్పుపట్టారు. 15రోజులు మాత్రమే సభ నిర్వహించడమేంటి? ప్రజా సమస్యలపై చర్చలకు అవకాశం ఉంటుందా? బిల్లులు ఆమోదించాల్సిన అవసరం లేదా? అంటూ జైరాం రమేష్ ట్వీట్ చేశారు.

# సిఎస్ విజయానంద్ సర్వీసు పొడిగింపు

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎస్ విజయానంద్ సర్వీసు 3 నెలల పాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరుతో ముగియనున్న సీఎస్ విజయానంద్ సర్వీసు. 2026 ఫిబ్రవరివరకు సీఎస్‌గా కొనసాగనున్న విజయానంద్. అనంతరం స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎస్‌గా అవకాశం కల్పించనున్న సీఎం చంద్రబాబు. 2026మే నెలతో ముగియనున్న సాయిప్రసాద్ పదవీకాలం. ఆ తర్వాత కూడా సీఎస్‌గా సాయిప్రసాద్‌ను కొనసాగించనున్న ప్రభుత్వం. ఇరువురు అధికారులకు ప్రభుత్వ పెద్దల నుంచి అందిన సమాచారం.

# కుప్పకూలిన తేజస్: దుబాయ్ ఎయిర్‌షోలో ప్రమాదం, పైలట్ మృతి

**దుబాయి, నవంబరు 21:** దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్ షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా విమానం ఒక్కసారిగా కూలి పోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తునమంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళన వాతావరణం నెలకొంది. ఈ ప్రమాదంలో పైలట్ మృతిచెందినట్లు అధికారులు ధృవీకరించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈయుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటికల్‌లిమిటెడ్ తయారు చేసింది. ఎయిర్ షోలో విన్యాసాలు చేస్తున్న సమయంలో తేజస్ ఫ్లైట్ ఒక్కసారిగా కుప్పకూలడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో విమానాశ్రయం అంతటా దట్టమైన పొగలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో పైలట్ మృతి చెందినట్టు భారత వాయుసేన ధృవీకరించింది.

## వారం - వర్జ్యం

22-11-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
విదియ సా.5.10
జ్యేష్ఠ సా.4.45, అనూరాధ కార్తె
వర్జ్యం : ఉ.6.22-8.08
దు.ఉ.6.16-7.49
శుభసమయం: ఉ.5.30-6.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలు ఆలస్యంగా పూర్తి చేస్తారు. నూతన పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. వాహన సౌఖ్యం కలదు.

**వృషభం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. సన్నిహితుల ప్రోత్సాహం ఆశించిన స్థాయిలో లభించదు.

**మిథునం:** ప్రత్యర్థుల విషయంలో జాగ్రత్తతో మెలగడం చెప్పదగిన విషయం. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కర్కాటకం:** ఎడ్డెమంటే తెడ్డమనే వారి వలన ఇబ్బందులేర్పడతాయి. పరిస్థితులను అనుకూలంగా ఉన్నట్లుగా మీరు భావిస్తారు.

**సింహం:** శత్రువర్గాన్ని ఓ కంట కనిపెట్టి ఉంటారు. వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే ఏ చిన్నపాటి అంశాన్ని కూడా నిర్లక్ష్యం చేయరు.

**కన్య :** చర్చలు, మంతనాలు, కుటుంబ వ్యవహారాలతో క్షణం తీరక లేకుండా కాలం సమానంగా పరుగులు పెడతారు.

**తుల :** మనస్సు విశ్రాంతి కోరుకున్నా... పరిస్థితులు సహకరించవు. కొత్త విషయాలు తెలుసుకుంటారు. వాహన సౌలభ్యం ఉంది.

**వృశ్చికం:** శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు. మీ ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. ధనలాభం వుంటుంది.

**ధనుస్సు:** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు. గృహ నిర్మాణాలు చేపడతారు. వృత్తి వ్యాపారాలలో అనుకూలంగా వుంటుంది.

**కుంభం:** నూతన విద్యావకాశాలు లాభిస్తాయి. ఖర్చులు అధికంగా ఉంటాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం. వస్త్రలాభం కలుగుతుంది.

**మీనం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలను అందుకుంటారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిఐ శంకరయ్య డిస్మిస్

>> శంకరయ్య అక్కడ ఇన్స్పెక్టర్ గా పని చేశారు. అప్పటి వివాదాల్లో ఆయన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అదే క్రమంగా ఇటీవల చంద్రబాబు నాయుడుకు సైతం శంకరయ్య లీగల్ నోటీసులు పంపించి సంచలనం సృష్టించారు. ఈ విషయాల నేపథ్యంలో ఆయనను కర్నూలు జిల్లా వేకెన్సీ రిజర్వులో ఉంచారు. తాజాగా కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ విచారించి తీసుకున్న నిర్ణయాల మేరకు ఆయనపై చర్యలు తీసుకున్నారు. క్రమశిక్షణ పరమైన కారణాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు.

# మూడేళ్లలో 17లక్షల ఇళ్లు

>> చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టిడ్కో, గృహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇక మిగిలిన 17 లక్షల ఇళ్ల వచ్చే మూడేళ్లల్లో పూర్తవ్వాలి. ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం చేపట్టాలి. వచ్చే ఉగాది నాటికి 5లక్షల ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. హౌసింగ్ ఫర్ ఆల్ అనే కార్యక్రమాన్ని ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి ఉద్యోగులు అందరూ బాధ్యతగా తీసుకోవాలి. త్వరలో టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఉద్యోగులందరితోనూ సమీక్ష చేస్తాను అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్రజల తృప్తి చెందితేనే నాకు సంతృప్తి:** ప్రభుత్వం నెరవేర్చాల్సిన హామీ హౌసింగ్ ఫర్ ఆల్. ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు. జాప్యం చేయకూడదు. ప్రస్తుతం గుర్తించిన లబ్ధిదారులే కాకుండా ఇంకా అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితాలో చేర్చేందుకు సర్వే చేస్తున్నాం. ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలి. అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలి. ఇలా రూపొందించిన జాబితాను గ్రామాల వారీగా ప్రదర్శించాలి. ప్రజలు తృప్తి చెందితేనే నాకు సంతృప్తి. గృహ నిర్మాణాల్లో భాగంగా ఎవరైనా స్థలం కావాలని అడిగితే స్థలంఇవ్వండి. అలాగే తమకు స్థలాలు ఉన్నాయని లబ్ధిదారులు చెబితే వాళ్లకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి అప్డేట్ ఆన్ లైన్లో ఉండేలా చూడాలి. ఇకఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించే విధంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టేలా చూడాలి. పీఎంఏవై 1.0హౌసింగ్ స్కీములోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీవీటీజీ వంటి సామాజిక వర్గాలకు అదనంగా చెల్లిపులు జరుపుతున్నాం. ఇప్పుడు ముస్లిం మైనార్టీలకూ అదనంగా రూ.50 వేలు చెల్లిస్తాం. దీని కోసం 18 వేల ముస్లిం మైనార్టీల లబ్ధిదారులకు రూ.90 కోట్లు అవసరమవుతాయి. మనం ఆయా వర్గాలకు చేకూరుస్తోన్న అదనపు సాయాన్ని వారికి వివరించాలి" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**నరేగా తరహాలో..** గత ప్రభుత్వ కక్ష సాధింపులో భాగంగా 2014- 2019 మధ్య చేపట్టిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించిన కొందరు లబ్దిదారులకు బిల్లులు రాకుండా చేసింది. దీనివల్ల రూ.920కోట్ల మేర బిల్లులు పెండింగులో పడ్డాయి. ఈ బిల్లులను మళ్లీ రప్పించేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపండి. ఆ బిల్లుల్ని గత ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకుందో వివరించండి. 2014-19 మధ్య కాలంలో జరిగిన నరేగా పనులకు సంబంధించిన బిల్లులను గత ప్రభుత్వం ఇదే తరహాలో ఆపేసింది. అయితే ఆ బిల్లులను మళ్లీ స్ట్రీమ్ లైనులో పెట్టి బిల్లుల వచ్చేలా చేశాం. అదే తరహాలో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించి పెండింగుబిల్లులను రప్పించేలాకృషిచేయండి అని ముఖ్యమంత్రి అధికా రులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో 2014-19 మధ్య 8 లక్షల గృహాలు, 2019-24 మధ్య 5.80లక్షల ఇళ్లను నాటి ప్రభుత్వం నిర్మించినట్టు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వచ్చే విద్యాసంవత్సరం నుంచి 'కలలకు రెక్కలు'

>> కలలకు రెక్కలు పథకం కింద సాయం అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం మన రాష్ట్రానికి చెందిన 27,112 మంది విద్యార్థినులు విదేశాల్లో విద్యనభసిస్తున్నారని, స్వదేశంలో 88,196మంది ఉన్నత చదువులు చదువుతున్నట్లు అధికారులు చెప్పారు. విదేశీ విద్య పథకం ఏవిధంగా అమలు చేయాలన్న విషయంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై మంత్రి లోకేష్ ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణ మార్గాలను సూచించేందుకు శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమిస్తున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు రెసిడెన్షియల్ కళాశాలల్లో సౌకర్యాల మెరుగు, విద్యార్థులపై వత్తిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనుమతులు లేకుండా నడిచే ప్రైవేటు కళాశాలలపై చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ చదివే విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదునిచ్చి ఐఐటి, ఎన్ ఐటి వంటి ప్రతిష్టాత్మక సంస్థల సీట్లు సాధించేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలో విదేశీ యూనివర్సిటీలు, ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకు అనుమతించే విషయమై మంత్రి అధికారులతో చర్చించారు. ఇటీవల మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా వివిధ యూనివర్సిటీల ప్రతినిధులతో జరిపిన చర్చల పురోగతిపై సమీక్షించారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలతో కొలాబరేషన్‌కు ఆస్ట్రేలియాకు చెందిన వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ, జేమ్స్ కుక్ యూనివర్సిటీ, న్యూ క్యాజిల్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్నేషనల్ డిగ్రీలపై దృష్టి సారించాలని మంత్రి లోకేష్ సూచించారు. విశాఖలో ఎడ్యుసిటీ ఏర్పాటు, వరల్డ్ క్లాస్ ఏవియేషన్ యూనివర్సిటీ, అమెరికన్ రైడర్‌తరహాలో అంతర్జాతీయస్థాయి ఫ్లయింగ్ స్కూలు, ఎంఆర్ఓ, పైలట్ గ్రౌండ్ హ్యాండిల్, కస్టమర్ సర్వీసులను ఏర్పాటుపై దృష్టిసారించాలని, 50శాతం గ్లోబల్ వర్క్ ఫోర్స్ విశాఖనుంచే సిద్ధం కావాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు మనోభీష్టమని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 26 డిప్లొమో కోర్సుల కరిక్యులమ్ లో మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. గుజరాత్‌కు చెందిన నామ్ టెక్ సంస్థ రాష్ట్రంలో 3 హబ్స్ (విశాఖపట్నం, అనంతపురం, చిత్తూరు) పరిధిలో 13 స్పోక్స్‌లను అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐలను భారీ పరిశ్రమలతో అనుసంధానిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే సమీప ఐటిఐలతో బ్లూస్టార్, అమర్ రాజా, లారస్ ల్యాబ్, డిక్సన్, హెచ్ పిసిఎల్ లతో టై అప్ చేశామని అన్నారు. పిఎం కౌశల్ వికాస్ యోజన కింద 21, 540మందికి షార్ట్ టెర్మ్ ట్రైనింగ్ అందించడానికి కేంద్రం నుంచి అనుమతి లభించిందని తెలిపారు. రాష్ట్రంలోని డిగ్రీ, పిజి, యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో 485 ఎంప్లాయబిలిటీ స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేశామని అన్నారు. పాఠశాల విద్యపై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ... విలువలతో కూడిన విద్యపై ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుగారి సమక్షంలో రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈనెల 26వతేదీన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ (మాక్ అసెంబ్లీ)ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అన్నారు. ఆ సందర్భంగానే బాలల భారత రాజ్యాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరిస్తారని తెలిపారు. ఇందులో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ స్కూల్ అసిస్టెంట్ టీచర్లను మార్చిలో సింగపూర్ పంపించి, అక్కడి బోధనా పద్ధతులపై అధ్యయనం చేయాలని కోరారు. ఆ తర్వాత వేసవిలో పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయులను ఫిన్‌ల్యాండ్ పంపించాలని అన్నారు. దేశంలోనే తొలిసారిగా యు డైస్ తో ఎస్ఎస్ సి నామినల్ రోల్స్ ను విజయవంతంగా అనుసంధానించినట్లు చెప్పారు. నామినల్ రోల్స్ వివరాలు సరిగా ఉన్నాయో, లేదో మరోసారి పరిశీలించాలని సూచించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ ఎన్ బేస్ లైన్ సర్వే ఈనెల 24నుంచి డిసెంబర్ 7వరకు ఉంటుందని చెప్పారు. డిసెంబర్ 5న మెగా పిటిఎంను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారు. టెట్ కు సంబంధించి ఈనెల 23తో గడువు ముగుస్తుందని, ఇప్పటివరకు 1,94,014 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్షకు సంబంధించి కేసు పురోగతిపై ఆరాతీశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో ప్రమాణాల మెరుగుదల, ఫలితాల సాధనే తమ ఏకైక లక్ష్యమని, ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్త, ఇంటర్మీడిట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్‌మెంట్ సిఇఓ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హీరాగోల్డ్ నౌహీరా షేక్‌కు ఇడి షాక్

## ఆస్తుల వేలం ద్వారా వచ్చిన రూ.19 కోట్ల నగదు బాధితులకు అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్21:** హీరా గోల్డ్ నౌహీరా షేక్‌కు ఈడీ అధికారులు షాక్ ఇచ్చారు. ఆమెకు సంబంధించిన ఆస్తులను వేలం వేశారు అధికారులు. ఆస్తుల వేలం ద్వారా వచ్చిన రూ.19 కోట్ల పై చిలుకు నగదుని బాధితులకు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలోనే హీరా గోల్డ్ ఆస్తుల వేలం ప్రక్రియ ప్రారంభించినట్లు ప్రకటించారు. అటాచ్ చేసిన ఆస్తులను అమ్మకానికి పెడుతున్నట్లు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా రూ.5,900 కోట్లు వసూలు చేసి నౌహీరా షేక్ బిచాన ఎత్తివేశారు. ఆమెపై దేశవ్యాప్తంగా 52కు పైగా కేసులు నమోదు చేశారు. ఈడీ వేలంలో నౌహీరా షేక్ ఆస్తి రూ.19.64 కోట్లను వేలంపాట ద్వారా వచ్చే మొత్తాన్ని మోసపోయిన బాధితులకు తిరిగి వినియోగించనున్నట్లు సమాచారం. ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హైదరాబాద్ జోనల్ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. కాగా, నౌహీరా షేక్ కేసులో కీలక పురోగతి నమోదైంది. ఆమెకు సంబంధించిన ఒక స్థిరాస్తిని రూ.19.64 కోట్లకు విజయవంతంగా వేలం వేశారు ఈడీ అధికారులు. నవంబరు 21, 2025న ఆ ఆస్తి రిజిస్ట్రేషన్‌ను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పూర్తి చేశారు. ఈ ఆస్తిని ఇడి 16-08-2019న తాత్కాలిక అటాచ్‌మెంట్ ఆర్డర్ ద్వారా స్వాధీనం చేసు కుంది. నౌహీరా షేక్ రూ.5,978 కోట్ల మోసం చేసినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. నౌహీరా షేక్, ఇతరులపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళతో సహా పలు రాష్ట్రాల్లోని పోలీసు అధికారులు కేసులు నమోదు చేసి.. అనేక ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (శిలీలితి - 2002) కింద దర్యాప్తు చేపట్టింది.

పోలీసుల దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం.. నౌహీరా షేక్, ఇతరులు ప్రజలను ఓ పథకం ప్రకారం నమ్మించి రూ.5,978 కోట్లకు పైగా పెట్టుబడులు సేకరించారు. సంవత్సరానికి 36శాతం కంటే ఎక్కువ లాభం ఇస్తామని బాధితులకు హామీఇచ్చారు. కానీ బాధితులకు మూలధనంకూడా తిరిగి ఇవ్వకుండా భారీ మోసంచేశారు. రూ.428 కోట్ల విలువైన ఆస్తులు ఇప్పటికే అటాచ్ చేసింది. నిందితురాలు నౌహీరా షేక్‌ను పోలీసులు విచారిస్తున్నారు.

## బాల్యవివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు

### పాఠశాల డైరెక్టరేట్ ఆదేశాలు

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** బాల్య వివాహాల నివారణకు క్షేత్రస్థాయి అధికారులకు పాఠశాల డైరెక్టరేట్ పలు సూచనలు జారీ చేసింది. బాల్య వివాహాలు నివారించడాన్ని చట్టబద్ధమైన,కీలక భాధ్యతగా భావించాలని ఆదేశించింది. జిల్లా విద్యాధికారులు వెంటనే బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రచారం నిర్వహించాలని పేర్కొంది.జిల్లా,మండల విద్యాధికారులు నిర్ధేశిత సమయంలో కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. డీఈఓలు ప్రతి రోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు,ఎంఈఓలు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని సూచించింది.

## రాష్ట్ర వైద్య సేవల నియామకం బోర్డుకు స్వయం ప్రతిపత్తి

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఏపీఎంఎస్ఆర్బ్)కు ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి హోదా కల్పించింది.

రాష్ట్ర ప్రభుత్వ బిజినెస్ రూల్స్ 2028 రెండో షెడ్యూలును సవరిస్తూ అటానమస్ ఆర్గనేజేషన్ జాబితాలో ఏపీ వైద్యసేవల నియామక బోర్డును చేర్చింది.

దీంతో వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో ఏపీపీఎస్సీ పరిధిలో లేని రాష్ట్ర, జోనల్,జిల్లా స్థాయి పోస్టుల భర్తీని వేగవంతం చేసే వీలుంటుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.



సత్యసాయి ప్రపంచ సదస్సులో మాట్లాడుతున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్



మహాసమాధి వద్దపుష్పాంజలి ఘటిస్తున్న ఒడిశా గవర్నర్ డా.కంభంపాటి హరిబాబు

## సత్యసాయి సందేశాన్ని నాతో తీసుకు వెళ్తున్నా : మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్

### నిస్వార్థసేవకు ప్రతి రూపం సత్యసాయి - ఒడిశా గవర్నర్ డా.కంభంపాటి హరిబాబు

### ముగిసిన సత్యసాయి ప్రపంచ సదస్సు - హాజరైన 45 దేశాల ప్రతినిధులు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్యసాయి బాబా ప్రపంచానికి అందించిన శాశ్విత సందేశం "అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు (లవ్ ఆల్- సర్వ్ఆల్)" ను తనతో తీసుకెళుతున్నానని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వ్యాఖ్యానించారు. "వ్యక్తిని లయపరచడం - ప్రపంచ శాంతి కోసం మార్గాలు" అనే అంశంపై సత్య సాయి బాబా శతజయంతి మహోత్సవాల సందర్భంగా ప్రశాంతినిలయంలో 11వ శ్రీసత్యసాయి ప్రపంచ సదస్సు రెండవ రోజైన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆధ్యాత్మిక స్ఫూర్తితో వైదిక మంత్రాలతో ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రెండు రోజుల ప్రపంచ సదస్సులో 45 దేశాల నుండి 2500 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ, తన కుటుంబం అనేక దశాబ్దాలుగా స్వామివారి భక్తులు అని, పుట్టపర్తిలో ప్రతి చోటా స్వామి ప్రేమ, దివ్యసాన్నిధ్యం వెలిసిపోతుందన్నారు. ఒడిశా గవర్నర్ డా. కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ, భగవాన్‌ను మానవతా దీప్తి, నిస్వార్థ సేవకు ప్రతిరూపం అని వర్ణించారు. బాబా త్రివిధ సేవా యజ్ఞాలు, శుద్ధజల ప్రాజెక్టులు,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, విలువల ఆధారిత విద్యా వ్యవస్థ,ఇవన్నీ ప్రపంచానికి ఆదర్శ నమూనాన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకలుగా ప్రకటించడాన్ని ఆయన అభినందించారు. స్వామి బోధించిన ఏకత్వం, ప్రేమ, సేవనే మనం ఆచరించడం ఆయనకు అత్యుత్తమ నైవేద్యమన్నారు. మిస్ సరీతా అయ్యర్ మాట్లాడుతూ, దైవ మహిమను, దైవ కరుణను నిజంగా గుర్తించిన క్షణమే భక్తి పుడుతుందని ఆమె పేర్కొన్నారు. గజేంద్ర మోక్షం ప్రసంగంలోని అంతర్లీనార్థాన్ని వివరిస్తూ పూర్ణ సమర్పణ, నిర్మలమైన శరణాగతి ఉన్నచోట భగవంతుడు ఎలా వెంటనే ప్రత్యక్షమై రక్షిస్తాడో అద్భుతంగా వివరించారు. శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీ డాక్టర్ వీ. మోహన్ సందేశాలలో పుట్టపర్తి మాత్రమే భగవాన్ వారి యొక్క జన్మభూమి అని, వారు ఇక్కడి నుంచే అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల పుట్టపర్తి కర్మభూమి గా కుడా ఎప్పటికీ విలసిల్లుతుందని చెప్పారు. భగవాన్ వారు సూచించిన సేవా మార్గం లో ప్రతిఒక్కరూ ఈ సందర్భంగా పునరంకితం కావాలని, అదే ప్రతి ఒక్కరూ స్వామి వారికి ఇవ్వగలిగిన పుట్టినరోజు గిఫ్ట్ గా అభివర్ణించారు. శ్రీసత్యసాయి సేవా సంస్థల అఖిలభారత అధ్యక్షులు నిమిష్ పాండ్యా మాట్లాడుతూ, ప్రశాంతినిలయం కు రావడం వల్ల, శ్రీ సత్య సాయి సేవా సంస్థలు ద్వారా సేవలో పాల్గొనడం వల్ల ప్రతిఒక్కరూ మార్పు చెంది తమ జీవితాల్ని ఉన్నతంగా తీర్చి దిద్దుకోవడానికి దోహద పడుతుందని తెలియచేశారు. మహారాష్ట్ర మాజీముఖ్యమంత్రి, రాజ్యసభసభ్యుడు అశోక్ చవాన్ మాట్లాడుతూ, తానూ ఎన్నో ఏళ్ళుగా తన పదవికి సంబంధం లేకుండా, కేవలం భక్తుడిగా మాత్రమే పుట్టపర్తిని సందర్శిస్తూ వచ్చానని తెలిపారు. ఒకసారి అకస్మాత్తుగా వచ్చిన సందర్శన తనలో మరింత వినమ్రతను, భక్తిని పెంచిందని భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆశీస్సులందుకున్న రాష్ట్రపతి ముర్ము

### - ఆలయం వెలుపల ఆత్మీయంగా భక్తుల్ని పలకరింపు



**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారంఉదయం దర్శించుకున్నారు. దేవదేవుని దివ్యాశీస్సులతో మనసు ఆనందదాయకమని అనుభూతి చెందారు. శుక్రవారం ఉదయం పద్మావతి విశ్రాంతి గృహం నుండి ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రపతి ముర్ము, కుటుంబ సభ్యులకు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అర్చకులు మహద్వారం వద్ద ఆలయ మర్యాదలతో ఇస్తికఫాలత్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన ఆమె ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్‌నాయుడు, ఇఒ సింఘాల్ శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు.2026 నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలండర్‌లు, డైరీలను బహుకరించారు. ఆలయంలోపల తదేకం ఆధ్యాత్మికతభావంతోనే గడిపారు. ఉదయం ఆలయంలోపలకు చేరుకునే ముందు గంటనుండి భక్తులను, ఆలయ పరిసరాల్లో ఎవరినీ అనుమతించలేదు,పూర్తిస్థాయి భద్రత నడుమ రాష్ట్రపతి పర్యటనసాగింది. అంతకుముందు తొలుత ఆలయసాంప్రధాయాన్ని పాటిస్తూ వరాహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమెవెంట టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, జానకిదేవి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెలసుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ ఉన్నారు.

## మత్స్యకారుల జీవనోపాధికి భద్రత, భరోసా ప్రభుత్వ లక్ష్యం



**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్త పతినిధి:** మత్స్యకారుల జీవనోపాధికి భద్రత, భరోసా కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదర, సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు ఆయన తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.డిసెంబర్ లో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మన మత్స్యకారుల సందర్శనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.తీరాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల జీవనోపాధికి భద్రత, భరోసా కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. కాకినాడ జిల్లా మత్స్యకార సోదరులకు ఇచ్చిన హామీ మేరకు 100 రోజుల ప్రణాళికను అమలు చేసేందుకు రోడ్ మ్యాప్ తుది దశకు చేరింది. తీర ప్రాంతంలో అంతరించిపోతున్న మత్స్య సంపదను పెంపొందించే చర్యలతోపాటు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాల కల్పనపైనా దృష్టి సారించాం. విశాఖ సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, మత్స్య శాఖ సూచనల మేరకు రూపొందించిన ప్రత్యేక ప్రణాళికలను అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ కోస్టల్ రీజైలెన్స్ పథకం ద్వారా ఉప్పాడ తీర ప్రాంత రక్షణకు రూ.2 కోట్లతో ప్రత్యేక చర్యలు చేపట్టబోతున్నాం. 100 రోజుల ప్రణాళిక అమలులో భాగంగా మత్స్య సంపద పెంపొందించడం, వేట నైపుణ్యాన్ని పెంచడం, ప్రత్యేక రీఫ్ ల ఏర్పాటు, ప్రత్యామ్నయ ఆదాయ వనరుల సృష్టి తదితర అంశాలపై మత్స్యకారులకు అవగాహన కల్పించనున్నాం. మన మత్స్యకారులను తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు తీసుకువెళ్లి అక్కడ విజయవంతమైన కృత్రిమ రీఫ్ కల్చర్, కోస్టల్ టూరిజం యూనిట్ల సందర్శనకు ఏర్పాట్లు చేస్తున్నాం.

## రాష్ట్రంలో టెన్త్ పరీక్షల టైం టేబుల్ విడుదల

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టెన్త్ పరీక్షలను మార్చి 16నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో 10వ తరగతి పరీక్షల టైమ్ టేబుల్‌ను ఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసింది. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరగనున్నాయి. 16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న గణితం, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘికశాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న ఓఎస్ఎస్‌సీ సెకెండ్ లాంగ్వేజ్ పేపర్2 పరీక్షలు నిర్వహించనున్నారు.టైంటేబుల్ విడుదలైన నేపథ్యంలో ఒక ప్రణాళికలో ఆయా పాఠ్యంశాలను అధ్యయనం చేస్తూ పరీక్షలుకు సిద్ధం కావాల్సి ఉంటుంది.


## రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు : సిఎం చంద్రబాబు

### ఫార్మర్‌యాప్‌తో రైతుకు చేరువగా సాంకేతికత

**విజయవాడ, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా రైతులకు అత్యధిక ప్రయోజనం కల్పించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఆన్ లైన్ లో పాల్గొన్నారు, వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ నెల 24 నుంచి 29 తేదీ వరకూ అలాగే డిసెంబరు 3 తేదీన నిర్వహించనున్న రైతన్నా మీ కోసం కార్యక్రమంలో తానూ పాల్గొంటానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్ ఎస్ కే పరిధిలోని ప్రతీ రైతు ఇంటికీ ముఖ్యమంత్రి లేఖను అందించటంతో పాటు నిర్దేశించిన పంచ సూత్రాలను కూడా వివరించి చెప్పాలని సీఎం పేర్కొన్నారు.

వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ లో అత్యుత్తమ సాగు విధానాలు పాటించేలా చైతన్యం కలిగించాలని నిర్దేశించారు. నీటి భద్రత లో భాగంగా భూగర్భజలాలు, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వల వివరాలతో పాటు సమర్థ నీటి నిర్వహణ వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. డిమాండ్ డ్రివెన్ అగ్రికల్చర్ లో భాగంగా వాణిజ్య, అంతర ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి సేద్యం గురించి చెప్పాలన్నారు.

అగ్రిటెక్ లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, శాటిలైట్ టెక్నాలజీ లాంటి అంశాలు ఉండాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో భాగంగా వాల్యూ అడిషన్, ఎఫ్ పీఓలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రొడెక్టు పర్ఫెక్షన్, ప్యాకింగ్ లాంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మద్దతు ధరలు, పీఎం కిసాన్, ఇన్ పుట్ సబ్సీడీ, రైతు బజార్లు మార్కెటింగ్ వివరాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ తయారు చేసిన ఫార్మర్ యాప్ ను ప్రతీ రైతుకూ చేరువ చేయాలని సీఎం సూచించారు. యాప్ ద్వారా వ్యవసాయ భూమి, పంట సాగు వివరాలు, వాతావరణ సలహాలు, తెగుళ్లకు సంబంధించిన హెచ్చరికలు, మార్కెట్ ధరలు, భూసార పరీక్షలు,



మార్కెట్ ఇంటెలిజెన్స్ లాంటి వివరాలను అందించాలన్నారు. రియల్ టైమ్ లో సమాచారం అందితేనే రైతులకు ప్రయోజనం ఉంటుందని సీఎం అన్నారు. క్షేత్రస్థాయిలో అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, అక్వా కల్చర్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో మంచి సేవలు అందిస్తున్నారని సీఎం కొనియాడారు. రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని రైతుల వద్దకు తీసుకెళ్లటంలో వారంతా ముఖ్యపాత్ర పోషించాలని అన్నారు.

అరటి ధర పడిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అనంతపురం,

కడప, నంద్యాల జిల్లాల్లో 40 వేల హెక్టార్లలో అరటి సాగు అయ్యిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో ఉత్పత్తి గణనీయంగా పెరగటం, వర్షాల కారణంగా ఎగుమతి వెరైటీ దెబ్బతినటంతో ధరలు పడిపోయాయని తెలిపారు.

## ఆయేషా మీరా హత్య కేసుపై సిబిఐ కోర్టులో విచారణ

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** అయేషా మీరా కేసుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని కోరుతూ ఆమె తల్లిదండ్రులు సీబీఐ కోర్టులో దాఖలు పిటిషన్ చేసిన పై విచారణ జరిగింది.ఆయేషా మీరా తల్లిదండ్రులకు సీబిఐ ఆమె హత్యకు సంబంధించి సమర్పించిన నివేదికపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.అయితే సీబీఐ విచారణ నివేదిక తమకు ఇవ్వకుండా ఎలా అభ్యంతరాలు తెలిపుతామని అయేషా మీరా తల్లిదండ్రులు ప్రశ్నిస్తూ కోర్టులో పిటిషన్ వేసారు.అయితే ఇప్పటికే కేసుకు సంబంధించి అందించాల్సిన వివరాలు అందించామని సీబీఐ తరఫు న్యాయవాదులు.కోర్టుకు తెలిపారు.అయితే తమ విచారణ సమగ్ర వివరణ కావాలని అయేషా మీరా తల్లిదండ్రులు కోర్టును అభ్యర్థించారు. తదుపరి విచారణ డిసెంబర్ 19కి వాయిదా వేసినట్లు సీబీఐ కోర్టు వెల్లడించింది.

దాదాపు 19 ఏళ్ళ ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్టణం దుర్గా హస్టల్ అయేషా మీరా హత్య,అత్యాచారం జరిగాయి.ఈ కేసులో నందిగామ అనాసాగరానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు,ప్రస్తుతం డ్రైవరుగాను, పాస్టరుగాను చేస్తున్న పిడదల సత్యంబాబును పోలీసులు నిందితునిగా గుర్తించారు. కోర్టు అతన్ని దోషిగా నిర్ధారించి యావజ్జీవ ఖైదును శిక్షగా విధించింది.



వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు

## ప్రజారోగ్యంలో సంజీవని ప్రాజెక్టు దేశానికే ఓ దిక్సూచి

### -2026 ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి వచ్చేలా కార్యాచరణ: సీఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబర్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిన చేపడుతున్నా... పర్యవేక్షణ, అజమాయిషీ మాత్రం ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షి ంచారు. ఈ సమీక్షలో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణం, కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీంపై అధికారులతో సమీక్షి ంచారు. పీపీపీ కింద తొలి విడతలో చేపట్టనున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రక్రియ ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో భాగంగా నాలుగు దశలు దాటామని..వచ్చే నెలాఖరు నాటికి టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పీపీపీ విధానంలో చేపడుతున్న వైద్య కళాశాలల ద్వారా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే అందే ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకూ అందుతాయని సీఎం అన్నారు. ప్రజలకు, విద్యార్థులకు అంతిమంగా మొత్తం సమాజానికి ఈ మెడికల్ కాలేజీలతో ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 50 ఎకరాలు కేటాయించాం. ఈ 50 ఎకరాల్లో 25 ఎకరాలు మెడికల్ కాలేజీ, ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలి. మిగిలిన 25 ఎకరాల్లో నర్సింగ్, పారామెడికల్, డెంటల్ లాంటి ఆయుర్వేద, వెల్ నెస్ సెంటర్, యోగా కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి ఇంటిగ్రేట్ చేయాలి. ఆస్పత్రుల్లో 70 శాతం మేర పడకలు పేదలకు ఉచితంగా కేటాయిస్తున్నాం. అలాగే వైద్య సేవలు కూడా ఉచితంగానే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ మోడళ్లల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులు ఉన్నాయి.

## దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక మత్స్యకారులే : సిఎం చంద్రబాబు

### - ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు అన్ని కలిపి బ్లూ ఎకానమీలో దేశంలోనే ఏపీని ముందు నిలిపాయని గుర్తు చేశారు. రాష్ట్ర జీఎస్‌డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటా అని, దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వెల్లడించారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారుల సేవల్లో పథకం కింద 1 లక్ష 29 వేల 178 మందికి 20 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయంగా రూ.259 కోట్లు అందించామన్నారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించామని తెలిపారు. గంగపుత్రుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మత్స్యకారులు-ఆక్వా ఫార్మర్లు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అన్నారు. మత్స్య ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతికత ప్రోత్సాహం కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత, నీలి విప్లవం సాధించే మార్గం అంతర్జాతీయ పోటీకి ఆక్వా రంగాన్ని సిద్ధం చేసే ప్రణాళికలు వేస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు, ఆక్వా ఫార్మర్లకు ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఆక్వారంగం బలోపేతానికి 1.50కే యూనిట్ విద్యుత్ అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఆక్వారంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తామని మాట ఇస్తున్నానని అన్నారు. మత్స్యకారులకు ప్రపంచ మత్స్య కార దినోత్సవం సందర్భంగా మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోం దన్నారు. వేట నిషేధ సమయంలో భృతిని రూ.20 వేలకు పెంచామన్నారు. మత్స్య సంపద అగ్రపథాన నిలుపుతామన్నారు.

**pnb Housing Finance Limited** Ghar Ki Baat | నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్.: www.pnbhousing.com, బ్రాంచి చిరునామా: 39-3-2, ఆర్‌కె ప్లాజా, 2వ అంతస్తు, లబ్బీపేట, విజయవాడ-520010. **డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 తేదీన సవరింపు ప్రకారం సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3(1)తో చదువబడే విధంగా దాని యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన. మేము, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL"గా ఇటుపై రిఫరు చేయబడును) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క ఛాప్టర్ III యొక్క 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహరుణగ్రహీతలు/హామీదారులందరికీ మీ అకౌంట్ ఇన్‌స్టాల్‌మెంట్లు/వడ్డీ తిరిగి చెల్లించకపోవడం కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం ఆస్తులను నిరర్థక ఆస్తులుగా (NPA) వర్గీకరించబడటం వలన మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండు నోటీసు జారీ చేయబడినది. ప్రిన్సిపల్స్, వడ్డీ వగైరాల యొక్క వాయిదాల చెల్లింపులో మీచే చేయబడిన డిఫాల్ట్ దాని సారాంశమై ఉన్నవి. తదుపరి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) సెక్షన్ క్రింద మీరు డిమాండు నోటీసు సర్వీస్‌ను తప్పించుకొంటున్నారని కారణాలతో మేము భావిస్తుండటం వలన మేము మీ డిమాండ్ నోటీసును సదరు చట్టం యొక్క 13(2) సెక్షన్ ప్రకారం ప్రకటన ప్రచురించవలసి వచ్చింది. మీరు ఇందుమూలముగా PNBHFL కు డిమాండు నోటీసు ప్రచురింపబడిన తేదీ యొక్క 60 రోజులలోగా అప్ టు డేట్ వడ్డీ మరియు ఛార్జీలతో పైన పేర్కొన్న సొమ్ము చెల్లించవలసి ఉంది. విఫలమైతే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ యొక్క అన్నీ లేదా ఏదైనా ఏర్పాట్ల ప్రకారం PNBHFL అవసరమైన చర్య సెక్యూరిటీ ఆస్తుల యొక్క అందరూ లేదా ఎవరైనా ఒకరు లేదా ఎక్కువమందిపై రుణగ్రహీత మరియు హామీదారులపై అవసరమైన చర్య తీసుకొనబడుతుంది. సెక్యూరిటీ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లు మీద దృష్టికి తమను PNBHFL ను ఈ ప్రచురణ యొక్క తేదీ వరకు మాత్రమే అయిన అన్ని ధరలు, ఛార్జీలు మరియు ఖర్చులు కలిపి బకాయి రుణాలు నిమిత్తం సొమ్ము మీరు చెల్లించవలసి ఉన్నదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

| క్ర సం | బ్రాంచి | రుణ ఖాతా నం(లు) | రుణగ్రహీత & సహరుణగ్రహీత పేరు/చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి(లు) వివరణ | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1 | గుంటూరు | HOU/ GNTR/ 0724/ 1279779 | "శ్రీ దేవలపల్లి నవీన్" S/o. వీరయ్య దేవలపల్లి, ఫ్లాట్ నం. E 2, శివా రెసిడెన్సీ, కన్నవారి తోట, 5వ లేన్, నగరం పాలెం, గుంటూరు కలెక్టరేట్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522004, వద్ద కూడా అందుబాటులో: 12 12 81, ఓల్డ్ క్లబ్ రోడ్, ఆర్యన్ బ్యాంక్ పక్కన, కొత్తపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522001, "శ్రీ దేవలపల్లి వీరయ్య" S/o. దేవలపల్లి గురుబసవ్వ, ఫ్లాట్ నం. E 2, శివా రెసిడెన్సీ, కన్నవారి తోట, 5వ లేన్, నగరం పాలెం, గుంటూరు కలెక్టరేట్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522004, ఇద్దరూ వద్ద అందుబాటులో: ఇ.నం.366 337/2, రెవెన్యూ వార్డ్ నం.62, రెడ్డిపాలెం, ప్యారడైజ్ కాలనీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522509. | గుంటూరు జిల్లా, గుంటూరు ఉప-జిల్లా, గుంటూరు కొత్త మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా (రెడ్డిపాలెం లొకాలిటీ) గుంటూరు గ్రామం వద్ద ఉన్న ఇ.నం.366, ఎక.0-22 సెంట్లు ఇ.నం.337/2, ఎక.0-88 సెంట్లు, ఆ విధంగా 150 చ.గ. కవర్ అయిన స్థల విస్తీర్ణంలో రెండు నంబర్లు ఒకే సింగిల్ ప్లాట్ కలిసి ఉన్నది. స్థలం యొక్క ఉత్తరంవైపు 93.33 చ.గ. యొక్క విస్తీర్ణంలో కవరింగ్, స్థలం యొక్క గుంటూరు గ్రామం, ఇ.నం.337/2, ఎక.4.92 సెంట్లు విస్తీర్ణం కవరింగ్ యొక్క ఎక.0.88 సెంట్లు కవరింగ్, మరియు 533.4/9 చ.గ. యొక్క విస్తీర్ణంలోని దాని కవరింగ్, దక్షిణంవైపు 177.7 చ.గ. యొక్క స్థలం యొక్క విస్తీర్ణంలో కవరింగ్, 42.73 చ.గ. యొక్క విస్తీర్ణంలో దక్షిణంవైపు స్థలం కవరింగ్, పై నంబర్లు అన్ని కలిపి 136.06 చ.గ. విస్తీర్ణంలో ఒక సింగిల్ ప్లాట్‌గా కవరింగ్ ఆస్తి యొక్క మొత్తం అదంతా. స్థలం మునిసిపల్ అసెస్‌మెంట్ నం.10212022 కలిగివున్న ఆస్తి సరిహద్దులచే: తూర్పు: 30 అ. వెడల్పు రోడ్, 20.5 అ. దక్షిణం: పార్వడైజ్ హోమ్స్ గుంటూరుకు చెందిన ఆస్తి 60-0 అ. పడమర: పొప్పుల అంజిరెడ్డి ఆర్. నారపరెడ్డి మరియు ఇతరులకు చెందిన భూమి, 20.5 అ. ఉత్తరం: పొన్నగంటి భారతీ దేవికి చెందిన స్థలం 60-0 అ. ఈ సరిహద్దులలో 136.06 చ.గ. లేదా 113.75 చ.మీ. ఇందులోని స్థలం, ఇందులోని RCC బిల్డింగ్ (ప్లింత్ ఏరియా 1080 చ.అ.) అన్ని సౌకర్యాలతోసహా మరియు S.C నం.112240305544 9తోసహా. | 12/11/2025 | రూ.59,99,764.00 (రూపాయలు యాభై-తొమ్మిది లక్షల తొంభై-తొమ్మిది వేల ఏడు వందల అరవై నాలుగు మాత్రమే) 11-11-2025 నాటికి |

తేది: 20.11.2025, ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**100% నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాలను నిల్వచేయడానికి మరియు విక్రయించడానికి నోటీసు**

వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తేదీ 24 అక్టోబరు 2015న జారీచేసిన ఉత్తర్వు నం. 2900 (ఇ) మరియు ఆ తరువాత చేసిన సవరణ ప్రకారం, పారాదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్ (పిపిఎల్) ఈ క్రింద పేర్కొనబడిన 100% నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాల నిల్వ మరియు విక్రయంని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించబోతోందనే విషయం ప్రజానీకానికి తెలియజేయడానికి మేము సంతోషిస్తున్నాము.

| | గ్రేడ్‌లు | 1 | 2 |
|---|---|---|---|
| | స్పెసిఫికేషన్/కంపోజిషన్ | ఎన్‌పికె 19:19:19 | ఎన్‌పికె 13:40:13 |
| 1 | బరువు పరంగా తేమ శాతం, గరిష్టంగా | 0.5 | 0.5 |
| 2 | బరువు పరంగా మొత్తం నత్రజని, కనీసం | 19.0 | 13.0 |
| 3 | బరువు పరంగా నీటిలో కరిగిపోయే భాస్వరం ($P_2O_5$గా), కనీసం | 19.0 | 40.0 |
| 4 | బరువు పరంగా నీటిలో కరిగిపోయే పొటాషియం ($K_2O$గా), కనీసం | 19.0 | 13.0 |
| 5 | పొడిదనం ఆధారంగా బరువు పరంగా సోడియం (Naclగా) శాతం, కనీసం | 0.5 | 0.5 |
| 6 | బరువు పరంగా నీటిలో కరిగిపోని పదార్థం, గరిష్టంగా | 0.5 | 0.5 |
| 7 | పొడిదనం ఆధారంగా బరువు పరంగా మొత్తం క్లోరైడ్ (Clగా), గరిష్టంగా | 1.5 | 1.5 |
| 8 | బరువు పరంగా లీడ్ (Pbగా) శాతం, గరిష్టంగా | 0.003 | 0.003 |
| 9 | బరువు పరంగా క్యాడ్మియం (Cdగా), గరిష్టంగా | 0.0025 | 0.0025 |
| 10 | బరువు పరంగా ఆర్సెనిక్ (Asగా) శాతం, గరిష్టంగా | 0.01 | 0.01 |

Paradeep Phosphates
**పారాదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్ (పిపిఎల్)**
రిజిస్టర్డు కార్యాలయం: 5వ అంతస్తు, బయన్ భవన్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మార్గ్, భువనేశ్వర్- 751 001, ఇండియా

వార్త

బుర్రలో ఎన్నో విషయాల్ని నింపి గందరగోళం చేసేది విద్య కాదు. వ్యక్తిలో శీలాన్ని పెంపొందించి,జీవితాన్ని తీర్చిదిద్దుకునే అవగాహన కలిగించేదే నిజమైన విద్య.

-ఆస్కార్‌వైల్డ్

# ఉభయ తారక తీర్పు

ఎందరో మేధావుల మధనంతో రూపకల్పన జరిగిన రాజ్యాంగ నిర్మాణంలో ఎన్నో ప్రాధాన్యతాంశాలు, ప్రాథమిక హక్కులు, ఉచితానుచిత నిర్ణయాలు, వాటి పరిష్కారం, సాధ్యాసాధ్యాల పరిశీలన, హేతుబద్ధత క్రోడీకరించిన అంశాలపై దేశ కాలమాన పరిస్థితుల రీత్యా మీమాంసలు తలెత్తడంసహజం. ప్రజాస్వామ్యానికి మూల స్థంబాలుగా చెప్పబడే నాలుగు వ్యవస్థకు ఎవరికి వారుగా వ్యవహరిస్తున్నా జీవన గమనంలో, విధి నిర్వహణలో కార్యాచరణలో తప్పటడుగులు పడకుండా తన వివేచనతో ధర్మాధర్మాల విచక్షణ మేరకు న్యాయ సూత్రాలకు లోబడి సుప్రీంకోర్టే సమవర్తిగా వ్యవహరిస్తోంది. సమయోచితం, సందర్భోచితంతో నిమిత్తం లేకుండా పాలకులు కానీ, ఆపై వ్యవస్థలు కానీ రాజకీయ ప్రేరేపణలతో సరైన నిర్ణయం తీసుకోలేదన్న అపప్రథలు మీద పడిన సంక్లిష్ట సమయాల్లో సుప్రీం ధర్మాసనాన్ని తగు మార్గదర్శకత్వాన్ని తీసుకోవడం ప్రతి వ్యవస్థకూ అనివార్యమైన విషయం. తాజాగా సుప్రీంకోర్టు పలు విచారణ అంశాలపై చేపట్టి జటిలమైన విషయాలను తేలిక చేయగలిగింది. విషయం సంక్లిష్టమైనదే. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలలో పాలకులు శాసనసభలో తీర్మానం చేసి ప్రజోపకర విధానాలను చేపట్టాలని గవర్నర్ ఆమోదముద్ర కోసం పంపితే అక్కడ గవర్నర్‌లు ఏ విషయమూ తేల్చకుండా తనకున్న అధికారాలను దుర్వినియోగం చేస్తూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పాలనాధికారాన్ని నిర్వీర్యం చేస్తున్నారనే ఆరోపణలు ఈనాటివి కాదు. గతంలోనూ గవర్నర్ల వ్యవస్థపై తెలుగు దేశాధినేత ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ఒంటికాలిపై ధ్వజమెత్తారు. రాష్ట్రాల పాలన సజావుగా జరిగే విధంగా సందర్భోచితంగా సలహాలు సూచనలు ఇవ్వొచ్చు. కానీ అందుకు భిన్నంగా ప్రభుత్వ బిల్లులకు 'క్లీన్ చిట్'లు ఇవ్వకుండా తొక్కిపట్టి ఉంచడంతోనే అసలు తంటా వచ్చిపడింది. దాంతో 'ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్'కు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఏకాభిప్రాయ తీర్పునిచ్చింది. రాష్ట్రపతి ఉదహరించిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చింది. స్థూలంగా తీర్పు ఎలా ఉన్నా ధర్మాసనం చాకచక్యంగా ఇచ్చిన తీర్పుతో ప్రస్తుత అంశాలపై ముడిపడి ఉన్న డిఎంకె ప్రభుత్వం కూడా సంతృప్తి వ్యక్తం చేసింది. శాసననిర్మాణంలో రాష్ట్రపతి, గవర్నర్లు నిర్వర్తించాల్సిన బాధ్యతల్ని మరే వ్యవస్థ భర్తీ చేయలేదని స్పష్టం చేస్తూనే మరికొన్ని నిర్దిష్ట సూచనలు చేసింది. రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని స్పష్టం చేసింది. దేశసమాఖ్య వ్యవస్థలో గవర్నర్ల పాత్రపై చెలరేగిన చర్చపై నిశితంగా ధర్మాసనం పరిశీలించింది. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో కోర్టులపరిధిలోకి న్యాయసమీక్ష అవకాశం ఉంటుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. గవర్నర్లు, రాష్ట్రపతి తమ విధుల నిర్వహణలో కోర్టులకు జవాబుదారీ కాదన్న ఆర్టికల్ 361 కోర్టులకు శిరోధార్యమే అయినా, గవర్నర్లు ఆర్టికల్ 200 కింద తన నిర్ణయాన్ని జాప్యం చేస్తూ సుదీర్ఘకాలం సాచివేత ధోరణిలో ఉంచేస్తే ఆ సమయంలో కోర్టులు తన పరిమిత న్యాయసమీక్ష అధికారాన్ని వినియోగించుకోకుండా ఆ ఆర్టికల్ అడ్డుకోలేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్ జస్టిస్ పి.ఎస్. నరసింహ,జస్టిస్ ఎఎస్ చంద్రశేఖర్ సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రపతి, గవర్నర్లకున్యాయస్థానం గడువు విధించిన సందర్భంలో రాష్ట్రపతి జస్టిస్ ముర్ము రాజ్యాంగంలోని 143వ నిబంధన కింది 14 ప్రశ్నలతో ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్ కోరిన నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం తగు వివరణలతో తీర్పునిచ్చింది. తమిళనాడుకు చెందిన పది బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టగా వాటిని ఆమోదిస్తున్నట్లు ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు ద్విసభ బెంచ్ తీర్పునిచ్చింది. కాగా ఈ తీర్పును కేంద్ర ప్రభుత్వం పై కోర్టులో సవాల్ చేయలేదు. కానీ గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాధికారానికి గడువు విధించే విషయంలో న్యాయస్థానాలకు అధికారులు ఏ మేరకు ఉన్నదీ విశ్లేషించమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ద్వారాధర్మాసనాన్ని కోరింది.రాజ్యాంగాధినేతలకు బిల్లుల విషయమై గడువులు విధించడం సహేతుకం కాదన్నది. ఒకపక్క ఈ తీర్పులో సూచించిన అంశాలు కానీ అభిప్రాయాలు కానీ కర్ర విరగకుండా పాము చావకుండా అన్న ధోరణిలో తమ నిశిత పరిశీలనలను అభిప్రాయాల ద్వారా వ్యక్తీకరించారు. రాజ్యాంగంలోని 200 నిబంధన కింద రాష్ట్ర ప్రభుత్వ బిల్లులకు సమ్మతి తెలియ చేయడం కానీ సహేతుకం కాదని అభిప్రాయపడినప్పుడు గవర్నర్ ఆ బిల్లును తిప్పి పంపించవచ్చు. లేదా నేరుగా రాష్ట్రపతికే పరిశీలనకు పంపడం వంటి ఒక ఆప్షన్‌నుఎంచుకోవచ్చు. ఈ మూడు ఆప్షన్‌లు తప్ప గవర్నర్లకు సుదీర్ఘకాల బిల్లులను పెండిగ్‌లో పెట్టే అధికారం లేదంది. తగు సవరణలు సూచిస్తూ, అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ శాసనసభకు పంపించవచ్చు. లేదా రాష్ట్రపతికి పంపవచ్చు. సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచేందుకు గవర్నర్‌కు ఎలాంటి విచక్షణాధికారం లేదని వివరించింది. విధుల నిర్వహణలో గవర్నర్‌కు వ్యక్తిగతంగా రక్షణ ఉన్నప్పటికీ ఆయన కార్యాలయం కోర్టు విచారణ పరిధిలోనే ఉంది. ఇన్ని విషయాలను పూర్తిగా విశ్లేషించి తీర్పు చెప్పిన ధర్మాసనం ఏప్రిల్ 8 నాటి తీర్పును తోసిపుచ్చలేదు. దీంతో తమిళనాడు ప్రభుత్వం ఆనాటి తీర్పు, పరిణామాల పర్యవసానంపై ఎలాంటి పునరాలోచన చేయనవసరం లేదని భావించినట్లే.

పుస్తకం విలువ దాని ఖరీదుతో వెలకట్టకండి. ఆ పుస్తకం ఇచ్చే అపార విజ్ఞానంతో వెలకట్టండి.

ఆస్కార్‌వైల్డ్

ఎవరైనా మనకు ఇచ్చేది తాత్కాలికమైనది. కృషితో మనం సాధించుకునేది శాశ్వతమైనది.

మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



## మావోయిస్టులకు జీవనోపాధి

**మావోయిస్టులు** తాము కోరుకున్న సమాజాన్ని తుపాకీ గొట్టంద్వారా సాధించలేరు. ఈమధ్య అనేక మంది ముఖ్య నాయకులు వారి అనుచర సభ్యులు ఎన్ కౌంటర్లో మరణించగామరెంతోమంది స్వచ్ఛందంగా పోలీసులకు లొంగిపోయారు. ఈమారణకాండలో గతంలోఎంతోమంది పోలీసులు కూడా మావోయిస్టులు పాతిన మందు పాతర్లలో, కాల్పులలో మరణించారు. కేంద్రప్రభుత్వం మావోయిస్టులను శాశ్వతంగా నిర్మూలించడానికి కంకణం కట్టుకుంది. అందుకోసం కాలపరిమితిని నియమించుకున్నది. అందుచేతఅందరూసాహసాలకు పోకలొంగిపోతే బాగుంటుంది. ప్రభుత్వం కూడా వారికి పునరావాసం కల్పిస్తామని అంటోంది. వీరంతా జనజీవన స్రవంతిలోకి త్వరలో వస్తారు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## కొండెక్కిన కోడి గుడ్ల ధరలు

**తెలుగు** రాష్ట్రాల్లో సాధారణ ప్రజలు రోజూ వినియోగించే కోడిగుడ్డు ధరలుసామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి.. ఉత్పత్తి తగ్గి, డిమాండ్ పెరగడం వల్ల ధరలు ఒక్కసారిగా రికార్డు స్థాయికి చేరాయి. రిటైల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ధర రూ.7 దాటి పోవడం, హోల్‌సేల్ మార్కెట్లలోనూ ధరలు ఆల్‌టైమ్‌గరిష్టానికి చేరుకున్నాయి. ఈధరలు రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశంఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. ఉత్తర భారతంలో చలి తీవ్రత పెరగడంతో అక్కడికి తెలుగు రాష్ట్రాల నుంచి గుడ్ల ఎగుమతులు భారీగా పెరిగాయి. పెంచిన ధరలు తగ్గించాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## నూతన విద్యావిధానం అవసరం

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీమెకాలే విద్యా విధానాన్ని 2035 నాటికి భారతదేశం నుండి పూర్తిగా తొలగించాలనే సంకల్పం వ్యక్తం చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని చెప్పవచ్చు. ఇది భారత ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించే సాహసోపేత ప్రయత్నం. ఇప్పటి ప్రపంచం టెక్నాలజీ ఆధారంగా వేగంగా మారిపోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంటేఅంతర్జాతీయ మేధస్సుముఖ్యంగా అమెరికన్ టెక్నాలజీ ప్రభావం ప్రపంచాన్ని ఒకే గ్లోబల్ విలేజ్‌గా మార్చేస్తోంది. అందువలన ప్రపంచధోరణికి అనుగుణంగా మన విద్యా విధానాన్ని మలచడం అవసరం.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## ఏకరీతి అవయవ దానం అవసరం

**దేశంలో** అవయవ దానం, మార్పిడి వ్యవస్థను మరింత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా మార్చేందుకు సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఏకరీతిగల జాతీయ అవయవ దాన విధానం రూపొందించాలని ఆదేశించడం ప్రశంసనీయం. ఇప్పటికీ రాష్ట్రాల వారీగా వేర్వేరు నియమాలు కొనసాగుతుండడం వలన అవయవాల కేటాయింపులోఅసమానతలు, పేదలపై అన్యాయం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఒకే విధమైన నిబంధనలు ఉండటం అత్యవసరం. ప్రత్యేకంగా, అవయవ దాతల భద్రతపై కోర్టు చూపించిన శ్రద్ధ ప్రస్తావనీయమైనది. దాతలు ధనదాహం, ఒత్తిడి వంటి మార్గాల్లో దోపిడీకి గురికాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించడం సమయావసరం. అంతేకాదు, రాష్ట్ర స్థాయి అవయవ మార్పిడి సంస్థలను ఏర్పాటుచేయాలని కోర్టు సూచించడం ద్వారా వ్యవస్థ మరింత బలపడే అవకాశం ఉంది.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ఆర్మీ పాలన

**పాకిస్తాన్‌లో** ఉపయోగిస్తున్న 27వ అధికరణ ఆర్మీ పాలనను మరింత కేంద్రీకృతంగా మరింత శక్తి వంతంగా మారుస్తున్నదా అంటే అవుననే సమాధానం వస్తుంది. ఇంతకు ముందు కూడా ఆర్మీ జనరల్ అధికారులు పాక్‌ను ఏలిన మునీర్ తన విశృంఖలతను చూపుతూ సర్వాధికారాలు చెలాయిస్తున్నారు. అది ఏమి చేస్తుంది? న్యాయ,కార్యనిర్వాహక వ్యవస్థలను ఆగం చేయడం, వాటికి వెన్నుముక లేకుండా చేయడం చేస్తుంది. ఆర్మీ దయాదాక్షి ణ్యాలపై ఆధార పడేట్టు చేస్తుంది.

- భారత అవినాష్, జనగామ

## రెవెన్యూ అధికారులు

**రాష్ట్రప్రభుత్వం** ఆర్థిక సహకారంతో రాష్ట్రంలోని నిరుపేదలకు పంచిన ఇండ్ల స్థలాలు కొన్నిచోట్ల భూకబ్జాలకు, భూ అక్రమాలు గురవుతున్నాయి. రెవిన్యూ కార్యాలయాలలో కాలనీలకు సంబంధించిన రికార్డులున్నాయి. ఇళ్ల స్థలాల కొలతలు, విస్తీర్ణం, కొనుగోలు అమ్మకాల వివరాలను సరిచేసి వివాదాలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆదేశించారు. ప్రభుత్వం పంచిన కాలనీలలో భూ కబ్జాల గురించి రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసిన వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు

*గ్రామీణు లను ముఖ్యంగా అన్నదాతలను దృష్టిలోఉంచుకొని పథకాలు రూపొందించాలి. వ్యవసాయంపైనే ఆధారపడి జీవించేవారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచే విధంగా విధానాలు రూపకల్పన చేయాలి. వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగా వారిలో ఆత్మవిశ్వా సం పెంచేందుకు రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి. ముందుగా నకిలీ, నాసిరకాలను పారద్రోలాలి. చేపట్టే కార్యక్రమాల్లో అవినీతికి ఆస్కారం లేకుండా చూడాలి. ప్రకృతి సహాయనిరాకరణకు మించి మానవ వంచనకు గురై కృంగికృశించిపోతున్న రైతాంగానికి అభయహస్తం అందించాలి. వారికున్న ఒకేఒక ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అప్పుడే ఆ సినీ కవి స్వప్నం నిజమౌతుంది.*

దామెర్ల సాయిబాబ

'కల్లాకపటం కాననివాడా లోకం పోకడ తెలియనివాడా.. అంటూ రైతులను ఉద్దేశించి పాట రాస్తూ 'పల్లెటూళ్లలో చెల్లనివాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు...ప్రజాసేవయని అరిచేవాళ్లు, ఓట్లు గుంజి నిను మరిచేవాళ్లు, పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లు, నీవేదిక్కని వస్తురుపదవోయ్.. రోజులు మారాయి అంటూ ఏడు దశాబ్దాల క్రితమే ఒక సినీకవి కోసరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ పరిస్థితి వచ్చే రోజు,ఈ రోజులు మారేరోజు, ఆ కవి కల నిజమయ్యే రోజు కనుచూపుమేరలో కన్పించడం లేదు. వ్యవసాయం పట్ల గౌరవం మరింత తగ్గిపోతున్నది. ప్రకృతి కూడా రైతుపై పగబట్టి, పిచ్చిపట్టినట్టు వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. ఆటుపోట్లతో అతలాకుతలం అవుతున్న అన్నదాతలకు నేతలు ఇచ్చే ఉపన్యాసాలు, చేసే వాగ్దానాలు ఆకలి మంటలపై మాటలు చిలకరించినట్లుగా ఉంటున్నది. మొన్న ఖరీఫ్ దారుణంగా దెబ్బతీసింది. విడవని వర్షాలు, వరదలతో రైతులుపడ్డ కష్టాలు అన్నీఇన్నీ కావు. తొలకరి వర్షాలు ఖరీఫ్‌కు కొంత ఊరట కలిగించినా ఆ తర్వాత వాయు గుండాలు, తుఫాన్‌లు, సృష్టించిన బీభత్సంతో లక్షలాది ఎకరాల్లోని వరిపంట ముంపునకు గురైంది. ఇక మెట్ట పంటల గురించి చెప్పాల్సిన పనిలేదు. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటల రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పటికీ వర్షాలు వదలలేదు. మళ్లీ ఇప్పుడు తాజాగా ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం తుఫాన్‌గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఖరీఫ్‌కు సంబంధించిన ధాన్యం ఇంకా కళ్లాల్లోనే ఉంది. కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. మొత్తం మీద రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ క్లిష్టపరి స్థితుల్లో ఎదురొడ్డిపోరాడి అంతో ఇంతో పండించు కొని తెచ్చిన సరుకులను అమ్ముకోవడంలో అన్నదాతలు పడుతున్న ఇబ్బందులు పరాకాష్ఠగా చెప్పొచ్చు. అసలు పత్తి పెట్టవద్దు, పాణం మీదకు తెచ్చుకోవద్దని పెద్దలనాటినానుడి మళ్లీ ఇప్పుడు పత్తి రైతులకు పదేపదే గుర్తుకువస్తున్నది. రైతుల వద్ద ప్రతి యేడాది పత్తి కొనుగోలు చేసే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈసారి ఎందుకో సజావుగా కొనుగోలు చేయడం లేదు. తడిచిన పత్తిని కొనుగోలుకు ససేమిరా అంటున్నారు. నిబంధనల మీద నిబంధనలు విధిస్తున్నారు. ఎల్1, ఎల్2 అంటూ రైతులను ఇబ్బంది పెట్టేందుకు అన్నిదారులను అన్వేషిస్తున్నారు. రెండు రోజుల పాటు ఏకంగా కొనుగోళ్లు ఆపేశారు. చివరకు తెలంగాణ వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జోక్యం చేసుకొని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో చర్చలు జరిపి కొనుగోలుకు తెరలేపించారు. ఇక మొక్క జొన్న రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. మొక్క జొన్నలు మార్కెట్‌కు తీసుకువచ్చిన తర్వాత తూకం వేసిన పిదప లారీలు వచ్చి లోడ్ చేసే వరకు రైతులదే బాధ్యత అని అధికారగణం ఆదేశాలు జారీచేసింది. తూకం ఎప్పుడు వేస్తారో తెలియదు. ఎప్పుడు లారీలు వస్తాయో అంత కంటే తెలియదు. వచ్చిన తర్వాత లోడ్ ఎప్పుడు చేస్తారో చెప్పేవారు ఉండరు.గతంలో ఎప్పుడూలేని నిబంధనలు ఇప్పుడు పెడుతున్నారు. దీంతో సరుకులు తూకం వేసిన తర్వాత లారీ వచ్చేవరకు మార్కెట్ యార్డులలోనే రైతులు కాపలా కాయాల్సివస్తున్నది. మరొకపక్క రాత్రిపూట దొంగలు క్వింటాళ్లకొద్దీ సరుకులను తరలించుకుపోతున్నారు. సిసికెమెరాల్లో రికార్డు అవుతున్నా చర్యలు అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. ఇక వరి రైతుల గురించి ఎంత తక్కువగా చర్చిస్తే అంతమంచిదేమో.

## ఒక్క మాట

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు ఐదువందలరూపాయల బోనస్ గత ఖరీఫ్ సీజన్‌లో ఇవ్వాల్సిన బోనస్ ఇప్పటికీ కొందరికి అందలేదు.తమ సమస్యల పరిష్కారం కొరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోఅఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం నలభైనాలుగు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. రాస్తారోకో చేయడంతో వందలాది వాహనాలు ఆగిపోయాయి. ప్రకృతి సహాయ నిరాకరణతోపాటు తోటి మానవుడు చేస్తున్న దోపిడీకి మరొకపక్క అన్నదాతలు విలవిల్లాడుతున్నారు. కళ్లముందు నకిలీ, నాసిరకం విత్తనాలు, పురుగుమందులతో రైతులు దోపిడీ చేస్తున్నా పట్టించుకోవడం లేదు.అందిన చోటల్లా అప్పులు చేసి పెట్టుబడిపెట్టి తీరాపంట వచ్చే సమయానికి విత్తనాలు నాసిరకమో, నకిలీవనో తేలడం, లేక వచ్చిన రోగానికి కొట్టిన పురుగు మందులు బోగస్ కావడమో జరిగి రైతులు కుప్పకూలిపోతున్నారు. మళ్లీ అప్పులు ఇచ్చేవారు లేక, పెట్టుబడి లేక మరోపక్క అన్నానికి జరక్క ఆత్మహత్యలవైపు అడుగులు వేస్తున్నారు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు దేశవ్యాప్తంగా వేలాదిమంది ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకున్నారు. నేటికీ రోజుకు ఎక్కడో ఒకదగ్గర రైతులు బలవన్మరణానికి పాల్పడుతున్నారు. మరొకపక్క కన్నవారిని, పుట్టిన ఊరును వదిలి లక్షలాది మంది రైతు కూలీలు వలసబాట పడుతున్నారు. రానురాను వ్యవసాయం ఒక శాపంగా పరిణ మించింది. ఏ దిక్కులేక మరో గత్యంతరం లేనివారే గ్రామాల్లో వ్యవ సాయంతో జీవనం సాగిస్తున్నారు. ఏచిన్న అవకాశం దొరికినా గ్రామాన్ని, వ్యవసాయాన్ని వదిలి పట్టణాలవైపు పరుగులు తీయడానికి వెనుకాడడం లేదు. అందుకే గ్రామాల్లో జనాభా తగ్గిపోతుంటే పట్టణాల్లో, నగరాల్లో ఊహకు అందకుండా పెరిగిపోతున్నది. ప్రభుత్వాల వైపునుంచి చేపడుతున్న చర్యలు ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడంలేదు. ఉపన్యాసాలు, వాగ్దానాలు, పత్రికాప్రకటనలకు మాత్రం కొదవ ఉండడంలేదు. తమ ప్రభుత్వం రైతు పక్షమని, తాము రైతుల శ్రేయోభిలాషులమంటూ వ్యవసాయానికి అగ్రస్థానం ఇచ్చి అభివృద్ధివైపు నడుపుతామని ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చాలా కాలంగా చెప్పుకుంటూనే ఉన్నారు. ఆత్మ హత్య సమస్యకు పరిష్కారం కాదని ధైర్యం కూడా చెబు తున్నారు. ఇలా అన్నదాతల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు మాటల్లో అన్నిప్రయత్నాలు చేస్తున్నారు. రైతులు ఆత్మహ త్యలు చేసుకోవడానికి దారి తీస్తున్న కారణాలను అన్వేషించి పరిష్కార మార్గాలు సూచించేందుకు జయతీ ఘోష్ నేతృ త్వంలో ఏర్పాటైన నిపుణుల కమిటీ ప్రతిపాదనల్లో 114 సూచనలను ఆనాటి ప్రభుత్వం ఆమోదించింది. ఆ తర్వాత ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. మరెన్నో పథకాలు ప్రవేశ పెట్టారు.కోట్లాది రూపాయలు వెచ్చిస్తూనే ఉన్నారు. ఇంత చేస్తున్నా వ్యవసాయరంగం ఏమాత్రం కోలుకోలేకపోతున్నది. విత్తేదగ్గర నుంచి విక్రయించేవరకు అన్నీ కష్టాలే. పాలకులు మూలాల్లోకి పోవాలి. ఉపన్యాసాలతో వారిలో ఆత్మస్థైర్యం పెరగదు.తమ అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్న విశ్వాసం, నమ్మకం వారిలో కలిగించాలి. ఉపన్యాసాలు, ప్రకటనలతోపాటు చేతల్లో ఫలితాలు అందినప్పుడే నమ్మకం, విశ్వాసం పెరుగుతుంది. అప్పుడే వారి ఉపన్యాసాలకు ఒక అర్థంపర్థం ఉంటుంది. ప్రభుత్వ విధానాల్లో మార్పురావాలి. ప్రపంచ బ్యాంకు పంథాలో కూడా మార్పు కన్పిస్తున్నది. పేదరికం అంతం కావాలంటే భారత్ లాంటి దేశాలు వ్యూహాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందని గతంలో ప్రపంచ బ్యాంకు అభివృద్ధి నివేదికలో స్పష్టం చేసింది. మార్కెట్ ఆధారిత సంస్కరణల పేరుతో అనుసరిం చిన వ్యూహం పనిచేయ లేదని వాటి స్థితిగతుల ఫలితాలు ఇవ్వలేదని ప్రపంచబ్యాంకు ఏనాడో అంగీకరించింది. పేదరిక నిర్మూలన కార్యక్రమాలకు కొత్త ఊపిరి ఇవ్వాలంటే వ్యూహాన్ని పునర్ నిర్వచించుకోవాలని కోరింది. పేదలు తమ జీవనాన్ని మెరుగుపరుచుకోవడానికి ఇప్పుడు పరిస్థితులు సరిపోవడం లేదని భారత్ అభివృద్ధికి వ్యవసాయరంగమే ప్రధాన వనరు అని స్పష్టం చేసింది. గ్రామీణ భారతంలో పేదల ఆర్థిక పరిస్థితికి వ్యవసాయోత్పత్తుల పెరుగుదలే కీలకమని స్పష్టంచేసింది. ఇప్పటికైనా పాలకులు వాస్తవపరిస్థితులు గ్రహించాలి. గ్రామీణులను ముఖ్యంగా అన్నదాతలను దృష్టిలో ఉంచుకొని పథకాలు రూపొందించాలి. వ్యవసాయం పైనే ఆధారపడి జీవించే వారి ఆర్థికపరిస్థితి మెరుగుపరిచే విధంగా విధానాలు రూపకల్పన చేయాలి. వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగా వారిలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి. ముందుగా నకిలీ, నాసిరకాలను పారద్రోలాలి. చేపట్టే కార్యక్రమాల్లో అవినీతికి ఆస్కారం లేకుండా చూడాలి. ప్రకృతి సహాయ నిరాకరణకు మించి మానవ వంచనకు గురై కృంగికృశించి పోతున్న రైతాంగానికి అభయహస్తం అందించాలి. వారికి ఉన్న ఒకే ఒక ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అప్పుడే ఆ సినీ కవి స్వప్నం నిజమౌతుంది. ●

# నిశ్శబ్దంగా రాలిపోతున్న యువత


సయ్యద్ నిసార్ అహ్మద్

రోజురోజుకు యువత ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు మేలుకోకపోతే పెనుప్రమాదం. మన భారతదేశానికి ఊహించని ప్రమాద ఘటికలు మున్ముందు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏ దేశానికైనా ప్రధాన ఆర్థిక వనరు మానవ వనరు. అందులోనూయువతే దేశానికి ప్రధాన ఆర్థిక వనరు. దేశంలో యువత ఎక్కువగా ఉంటే ఆ దేశం అంతవేగంగా అభివృద్ధి చెందుతుంది. ఈ కారణం చేతనే తన దేశంలో యువత సంఖ్యను గణనీయంగా పెంచేందుకు చైనా అధిక సంతానం కోసం అక్కడి ప్రజలను ప్రోత్సహిస్తోంది. ఇలా ప్రతిదేశం యువత సంఖ్య పెంచేందుకు నానాపాట్లు పడుతున్నాయి. కానీ అందుకు భిన్నంగా మన దేశంలోని వాతావరణం కనిపిస్తోంది. మన దేశానికి నేడు యువత సంఖ్య బలంగా ఉంది. ఇది సంతోషించదగ్గ పరిణామమైతే ఈ వనరు ఆకారణంగా చేజారుతోందన్న ఆందోళనకరమైన పరిస్థితి మరోవైపు కనిపిస్తోంది. దీనికి కారణం లేకపోలేదు. భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతున్న ఈ తరుణంలో, ఆ విజయాల వెనుక దాగి ఉన్న ఒక చీకటి సత్యాన్ని మనం తప్పక గుర్తించాలి. అదే భారత యువతలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆత్మహత్యల సంఖ్య,సాంకేతిక ప్రగతి, ఆర్థికాభివృద్ధి గురించిమనం ప్రతిరోజూ మాట్లాడుతున్నా, మన యువతరం ఎదుర్కొంటున్న భావోద్వేగ పోరాటాల గురించి మాట్లాడటానికి మాత్రం చాలా అరుదుగా సిద్ధమవుతున్నాం. ఈ నిశ్శబ్దం ఇప్పుడు ప్రాణాలను బలిగొంటోంది. భారత ప్రజా ఆరోగ్యఫౌండేషన్ (పీహెచ్ఎఫ్ఐ) తాజా నివేదిక అందించిన గణాంకాలు మనల్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. 15 నుండి 39 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న భారతీయుల్లో ఆత్మహత్యలు ఇప్పుడు ప్రధాన సమస్యగా మారుతోంది. ఇది కేవలం ఒక గణాంకం కాదు. ఇది మన సామాజిక వ్యవస్థలోని లోపాలను,కౌన్సిలింగ్ సేవల్లోని అంతరాలను, మానసిక ఆరోగ్యానికి మనం ఇస్తున్న ప్రాధాన్యత లేమిని ఎత్తి చూపుతోంది. మన యువతరం అనేక వైపుల నుండి తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలు, కొద్దిపాటి ఉద్యోగాల కోసం తీవ్రమైన పోటీ. ఇవన్నీ యువతపై అపారమైన మానసిక భారాన్ని మోపుతున్నాయి. వైఫల్యంపై ఉన్న సామాజిక తీర్పు భయం వారిని మరింత కృంగదీస్తోంది. తమ పిల్లలుడాక్టర్లు లేదా ఇంజనీర్లు కావాలన్న తల్లిదండ్రుల అంచనాలు,వాటిని చేరుకోలేకపోతున్నామన్న భావన యువతలో ఆందోళనను పెంచుతోంది. సోషల్ మీడియాలో ఇతరుల 'పరిపూర్ణమైన' జీవితాలు, విజయాలు చూసి, తమ జీవితాలు అంత గొప్పగా లేవని భావించడం, నిరంతరం ఇతరులతో పోల్చుకోవడం వంటివి యువతలో తీవ్రనిరాశ, ఒంటరితనాన్ని పెంచి పోషిస్తున్నాయి. దురదృష్టవశాత్తు, మన సమాజంలో మానసిక సమస్యలు అంటే 'బలహీనత' అనే అపోహ ఉంది. 'మనసు బాగోలేదని చెబితే, సమాజం చిన్నచూపు చూస్తుందనే భయంతో చాలామంది యువకులు సహాయం అడగడానికి సంకోచిస్తున్నారు. ఈ ఆలస్యమే ప్రాణాలనుతీస్తోంది. కేవలం అవగాహన ప్రచారాలు సరిపోవు. మనకు ఇప్పుడు అత్యవసరం వ్యవస్థాత్మక మార్పులు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అకడమిక్ విజయాలకే కాకుండా, భావోద్వేగ ఎదుగుదలకు, ఒత్తిడిని ఎదుర్కొనే నైపుణ్యాలను నేర్పడానికి ప్రత్యేకమైన తరగతులు,సెమినార్లు నిర్వహించాలి. ప్రతి విద్యా సంస్థలో అనుభవజ్ఞులైన, సులభంగా అందుబాటులో ఉండే కౌన్సిలర్లు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సివుంది. ఉద్యోగ స్థలాల్లో మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెరుగైన పని వాతావరణాన్ని సృష్టించాలి. ఉద్యోగులకు గోప్యతతో కూడిన కౌన్సిలింగ్ సేవలుఅందించాలి. ఉద్యోగులు విరామం తీసుకోవడానికి, వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించడానికి ప్రోత్సహించాలి. కౌన్సిలింగ్, థెరపీవంటి సేవలు శారీరక చికిత్సల మాదిరిగానే సాధారణంగా, ఆర్థికంగా అందుబాటులో ఉండాలి. గ్రామీణ ప్రాంతాలకుకూడా మానసిక ఆరోగ్య నిపుణుల సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ ఒకరినొకరు అర్థం చేసుకోవాలి. విమర్శించడం కంటే, సహానుభూతితో వారి మాట వినాలి. ●

# పంచాయతీ పోరుకు రంగం సిద్ధం!

ఫిరోజ్‌ఖాన్

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ డెడ్‌లైన్ రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన సుమారు రూ.3,000 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులను కాపాడుకునే ఏకైక లక్ష్యంతో, మార్చి 31వ తేదీలోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం వ్యూహాత్మకంగా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 25 లేదా 26 తేదీల్లో షెడ్యూల్ విడుదల చేసేందుకు ముమ్మర కసరత్తు చేస్తోంది. డెడికేటెడ్ కమిషన్ రిజర్వేషన్ల నివేదిక ప్రభుత్వానికి చేరినప్పటికీ, 50 శాతం పరిమితి, బీసీ కోటాపై హైకోర్టు విచారణ వంటి చట్టపరమైన సవాళ్లు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. ప్రజాపాలన వారోత్సవాలు పూర్తవడానికి ముందే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించడం వెనుక, అధికార పార్టీ తమ పథకాల ప్రచారాన్ని ఎన్నికల ప్రయోజనాలకు వాడుకోవాలనే రహస్య వ్యూహం దాగి ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో పాత జీవోలను రద్దు చేయకుండా హడావుడిగా కొత్త నివేదికకు ఆమోదం తెలపడంచట్టపరమైన సవాల్‌కు తెరతీసింది. ఏదేమైనా, డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు దశల్లో పోలింగ్ నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధమవుతుండగా, ఆశావహులు తమ నామినేషన్లకు ముందే బినామీ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి తప్పులు లేకుండా ఓటర్ల జాబితా రూపొందించడం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై ఎస్ఈసీ దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ 2025 తేదీలలోపు ఎన్నికల ప్రక్రియను ముగించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందనే సమాచారం వెలువడింది. భద్రతా కారణాల దృష్ట్యామూడు దఫాల్లో పోలింగ్ నిర్వహించడానికి ఎస్ఈసీ మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అతి పెద్ద సవాలుగా ఉన్న రిజర్వేషన్ల అంశంపైనే ప్రస్తుతం ఉత్కంఠ కొనసాగుతోంది. 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. సామాజిక, ఆర్థిక, విద్య,



ఉపాధి, రాజకీయ, కుల సర్వే2024 నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంది. అయితే, గతంలో 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నించగా కొన్ని కారణాల వల్ల కోర్టు అడ్డుకుంది. ఈ నేపథ్యంలో, ఇప్పుడు బీసీల రిజర్వేషన్ కోటా పెంచుతారా లేదా పాత పద్ధతి (సుమారు 22.3 శాతం)నే కొనసాగిస్తారా అనేది తేలాల్సిఉంది. ఈ అంశంపై హైకోర్టు తీర్పు, ప్రభుత్వ తుది నిర్ణయానికి కీలకం కానుంది. డెడికేటెడ్ కమిషన్ నివేదికకు సర్క్యులేషన్ విధానంలో కేబినెట్ మంత్రుల ఆమో దం తీసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే, పంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్ల శాతాన్ని ఖరారు చేస్తూ జీవో జారీ చేయనుంది. జీవో రాగానే, జిల్లా అధికారులు రెండు రోజుల్లో స్థానిక జనాభా ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీవోలు, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేసి, జాబితాను గెజిట్ రూపంలో ఈ నెల 23న ప్రచురించాలని పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. రిజర్వేషన్లు ఖరారు అయిన తర్వాత మార్పులు చేయరాదనే ఎస్ఈసీ ఆదేశంతో, అధికారులు తప్పులు లేకుండా జాబితా సిద్ధం చేసేందుకు అత్యంత అప్రమత్తంగా ఉన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎస్ఈసీ పూర్తి చేస్తోంది. 23వ తేదీన తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలవారీగా ప్రచురించనున్నారు. ఓటర్ల అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం ప్రక్రియ కొనసాగుతోంది. ముఖ్యంగా, ఒకే ఇంట్లోని ఓటర్లు వేర్వేరు వార్డుల్లో ఉండకుండా, ఒకే వార్డు పరిధిలోకి వచ్చే విధంగా మ్యాపింగ్‌లో తప్పులను సవరించాలని ఎస్ఈసీ అధికారులను ఆదేశించింది. పాత జాబితాలో కొత్తగా ఓటర్లను చేర్చడం, తీసివేయడం చేయవద్దని స్పష్టం చేయడం ద్వారా, వివాదాలకు తావు లేకుండా ఎన్నికలకు వెళ్లాలని యంత్రాంగం భావిస్తోంది. ఎస్ఈసీకి పెద్దసవాలు మొత్తంగా, డిసెంబర్ డెడ్‌లైన్‌ను చేరుకునేందుకు యంత్రాంగం వేగంగా కదులుతోంది. ఈ హడావుడి వెనుక ఉన్న ఆర్థిక ఒత్తిడిని పక్కన పెడితే, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగడం అత్యవసరం. అయితే, క్షేత్రస్థాయిలో అధికార పార్టీ మద్దతుదారులు తమకు ఎన్నికల యంత్రాంగం నుంచి సహకారం ఉంటుందనే ధీమాతో ఉండగా, ప్రతిపక్ష శిబిరంలో మాత్రం రిజర్వేషన్ల ప్రక్రియలో లోపాలు జరుగుతాయేమోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అభ్యర్థుల ఎంపికలో పార్టీల బినామీవ్యూహాలు, ఆర్థిక బలం ప్రధాన పాత్ర పోషించనున్నాయి. ముఖ్యంగా, డబ్బు, మద్యం పంపిణీ సంస్కృతికి అడ్డుకట్ట వేయడం ఎస్ఈసీకి అతిపెద్ద సవాలు కానుంది. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు. ఈ ఎన్నికల ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ఓటర్లపైనా, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎస్ఈసీపైనా ఉంది. ●

# సాయి అన్నపూర్ణాలయానికి రూ 2.01, 116 విరాళం అందజేత



పెదనందిపాడు నవంబర్ 21 (ప్రభాతవార్త) పెదనందిపాడు సాయి మందిర్ ఆధ్వర్యంలో నిర్మించిన సాయి అన్న పూర్ణాలయంలో. ప్రతి గురువారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న అన్నదానానికి పెదనందిపాడు నివాసి చీమకుర్తి నాగేశ్వరరావు గుర్తింపుగా భార్య పోలేరు లక్ష్మీ ౣ కళావతి. కొడుకులు వెంకట సురేష్ బాబు. ప్రసాద్ బాబు లు 2. లక్షల వెయ్యి 116 రూపాయలు. అన్నదాన కార్యక్రమాలకు సాయి మందిర్ కోశాధికారి తడవర్తి సురేష్ బాబు. సభ్యులు. కొత్త శేషగిరిరావు. సకల వీరేంద్ర గుప్తా. సాయి మందిర్ అర్చకులు గౌతం పాండేలకు అందజేశారు. ఈ సందర్భంగా దాత పోలేరు లక్ష్మీ ౣ కళావతి ని కమిటీ సభ్యులు నిర్వాహకులు పట్టు శాలువా మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.

## గ్రంథాలయాల పఠన ద్వారా ప్రపంచ జ్ఞానం

పెదనందిపాడు నవంబర్ 21(ప్రభాతవార్త) గ్రంథాలయ పఠనం వలన మానసిక ఉల్లాసం కలిగి, మేధాశక్తి పెరుగుతుందని, ప్రపంచ జ్ఞానం పొందవచ్చు అని పెదనందిపాడు శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ . పారిశ్రామికవేత్త ముద్దన రాఘవయ్య అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా పెదనందిపాడు శాఖ గ్రంథాలయం లో. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసేందుకు ఏర్పాటు చేసిన సభకు ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ గేరా



మోహనరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దాత విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ రావి శివరామ కృష్ణయ్య మాట్లాడుతూ . విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, పుస్తకాలు విజ్ఞానాన్ని పెంచి, మంచి ఆలోచనలను పంచుతాయని, పుస్తకాలు తండ్రివలె ఆదేశిస్తాయని, తల్లి వలే లాలిస్తాయని, గురువు వలే బోధిస్తాయని, మిత్రుని వలె ఆదుకుంటాయని తెలిపారు. గ్రంథాలయాలు గురువులకు బోధనలో, విద్యార్థులకు మెరుగైన అభ్యసనలో తోడ్పడతాయని, పుస్తకాలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, మంచి అలవాట్లను పెంచుతాయని అన్నారు. అశోక హై స్కూల్ డైరెక్టర్ పోపూరి లక్ష్మీ ౣనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాలు మానవ జీవిత రూపు రేఖల్ని మార్చే అద్భుత శక్తి కలవని పేర్కొన్నారు. ప్రజలందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకొని జీవితంలో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతు లను ప్రముఖులు అందజేశారు. గ్రంథాలయ నిర్వహకులు డి శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ. ప్రజలు గ్రంథాలయానికి వస్తూ ఇక్కడికి గ్రంథాలను సద్వినియోగపరచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బీడీఎస్ఎల్ వెంకటేశ్వర్లు. పుష్పావతి. మంజుల పలు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

కాకుమాను నవంబర్ 21 ప్రభాతవార్త: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని మండల తహసీల్దార్ బి. వెంకటస్వామి, మండల వ్యవసాయఅధికారి వి. సుధాకర్ లు శుక్రవారం తెలియజేసినారు. కాకుమాను మండలం లో ధాన్యం



కొనుగోలు కు 5 క్లస్టర్స్ గా ఏర్పాటు చేయటం జరిగినది. రైతుల కోసం ప్రతి గింజను ప్రభుత్వం వారు కనీస మద్దతు ధర గ్రేడ్ఏ రకము కింటాకు ధర 2389 / రూపాయలు అదే 75 కేజీలు అయితే 1792/ సాధ రకము కింటాకు 2369/ (75 కేజీలు అయితే 1777/) ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటించడం జరిగింది అన్నారు. ప్రతి రైతు సేవ కేంద్రాల్లో ధాన్యము కొనే సిబ్బంది రైతులుకి అందుబాటులో గ్రామ వ్యవసాయ సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. రైతులు ధాన్యం ను ఎవరైతే అమ్మదలచినచో టెక్నికల్ సిబ్బందికి తెలియజేసినట్లు అయితే తేమ శాతాన్ని గుర్తించటానికి ప్రతి రైతు దగ్గరకు వచ్చి ఆ టెక్నికల్ సిబ్బంది ధాన్యాన్ని తేమ శాతం చూసి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా (17 ) ఉంటే రైతు సేవ కేంద్రానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పమిడివారి పాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెదనందిపాడు ,నవంబర్ 21, (ప్రభాతవార్త) పెదనందిపాడు మండలం పమిడివారిపాలెం లో శుక్రవారం తహసిల్దార్ హెనప్రియ మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దారి హేనప్రియ మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటించి దాన్యం కొనుగోలు



కేంద్రాలు ద్వారా ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన గ్రేడ్ ఏ రకం కింటా 2389 రూపాయలు ధర ఉంది కనుక రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని మండల అధికారులు సూచించారు. వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలానికి 79.2 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. శనివారం పాలపర్రు. నాగులపాడు . గోగులమూడి రైతు సేవా కేంద్రాలకు యూరియా వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిడిసిఎంఎస్ సిబ్బంది వీఆర్వో ఆర్ఎస్కె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపికైన పెదనందిపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని సౌమ్య

పెదనందిపాడు. నవంబర్ 21. (ప్రభాతవార్త) రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పెదనందిపాడు జడ్పీ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని కే సౌమ్య ఎంపికైనది. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల లో సౌమ్యను పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు టిడిపి నాయకులు రావి శివరామకృష్ణయ్య. దివి నాగరాజు. విశ్రాంత ఉపాధ్యాయిని జవహర్ రాణి. గుంటుపల్లి అప్పారావు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మోహన్ రావు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులు పుష్పగుచ్ఛంతో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# గుంటూరు వార్త

## తక్కెలపాడు వద్ద పూర్తయిన పైప్ లైన్ లీకేజీ పనులు

### నగరంలో యధావిధిగా తాగునీటి సరఫరా అందించిన అధికారులు

### పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తుల పనులు నిర్దేశించిన గడువు కంటే ముందే పూర్తి

**గుంటూరు కార్పొరేషన్, నవంబర్ 21 ప్రభాతవార్త :** గుంటూరు నగరానికి తాగునీటి సరఫరా అందించే తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ పైప్ లైన్ లీకేజీ పనులు నిర్దేశించిన గడువు కంటే ముందే కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు పూర్తి చేశారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల



మేరకు పైప్లైన్ లీకేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్లు వెల్లడించారు. గుంటూరు నగరానికి 90 శాతం పైగా తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ రిజర్వాయర్ నుంచి తాగునీరు సరఫరా అవుతుంది. అక్కడ పైప్ లైన్లకు నీకు ఏర్పడటంతో మరమత్తు పనులు చేపట్టాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కారణంగా ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకు తాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నట్టు కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రకటించిన విషయం విదితమే. ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ కోటేశ్వరరావు పర్యవేక్షణలో అధికారులు సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన నిర్దేశించిన గడువు కంటే ముందే శుక్రవారం సాయంత్రానికల్లా లీకేజీ మరమ్మత్తు పనులు పూర్తిచేసి నగరానికి తాగునీటి సరఫరా అందించారు.

## శిల్పారామం వద్ద ఉన్న చెరువు చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించండి .. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కార్పొరేషన్, నవంబర్ 21 , ప్రభాతవార్త :** గుంటూరు నగరంలోని శిల్పారామం పక్కనే ఉన్న చెరువు చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా శుక్రవారం శిల్పారామం, పట్టాభిపురం తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులతో పాటు, పారిశుధ్య పనులు తనిఖీ చేశారు. శిల్పారామం



వద్ద ఉన్న చెరువు చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించడానికి చేపట్టే పనులు చాలా కాలం పెండింగ్లో ఉన్నాయని తక్షణమే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా స్వర్ణ భారతి నగర్ నుంచి అవుట్ఫాల్ డ్రైవ్ నిర్మాణ పనులు చేపట్టేందుకు అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు శరవేగంగా చేపట్టాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టాభిపురంలో ఆక్యుపెన్సి కోసం చేసుకున్న దరఖాస్తులు పరిశీలించి, భవన నిర్మాణాన్ని తనిఖీ చేశారు. నిర్దేశిత ప్లాన్ ప్రకారమే భవన నిర్మాణం జరగాలని, నిర్మాణ సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలి పాడ్యమి కావడంతో కిటకిటలాడిన అమరేశ్వరాలయం

అమరావతి , నవంబర్ 21, ప్రభాతవార్త. పంచారామ క్షేత్రాలలో ప్రధమమైన శ్రీ బాల చాముండిక సమేత శ్రీఆమరేశ్వర స్వామి దేవాలయం లో కార్తీకపాడ్యమి చివరి రోజు కావడంతో శ్రీ



అమరేశ్వరాలయం శుక్రవారం శివనామ స్వరముతో మారు మోగింది. నది తీరాన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జల్లు స్నానాలు ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు అమరేశ్వర స్వామివారికి పంచామృతాభిషేకం జరిపిన అనంతరం స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక అలంకరణలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూ లైన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సహాయ కమిషనర్ రేఖ పర్యవేక్షి ంచారు.


**పోలి పాడ్యమి విశిష్టత....** వ్యాస మహర్షి రచించిన స్కంద పురాణం ప్రకారం కార్తీక మాసం చివరి రోజైన కార్తీక అమావాస్య మరుసటి రోజున పోలి పాడ్యమిగా జరుపుకుంటారు. ఈ ఏడాది పోలి పాడ్యమి 2025 తిథి నవంబర్ 20వ తేదీ



ఉదయం 10:30 గంటల నుంచి ప్రారంభమవుతుంది. మరుసటి రోజు అంటే నవంబర్ 21వ తేదీ మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించారు.

## జియోనిక్స్ ప్రాంగణ ఎంపికలో ఆర్వీఆర్.జె.సి కళాశాల

గుంటూరు విద్య, ప్రభాతవార్త: ఇటీవల తమ కళాశాలలో ప్రతిష్టాత్మక సంస్థ జియోనిక్స్ నిర్వహించిన ప్రాంగణ నియామకంలో 13 మంది ఎమ్.బి.ఏ విద్యార్థులు ఎంపిక కావడం ఆనందదాయకమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు కార్పొరేట్ గ్రోత్ అనలిస్ట్ హోదాలో వార్షికంగా 3 నుండి 4 లక్షల రూపాయల ప్యాకేజీతో నియమించబడి, ఇంటర్న్షిప్ సమయంలో నెలకు రూ. 15,000 స్టైపెండ్ అందుకోనున్నారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం నాడు కళాశాల




సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ మరియు కళాశాల సిబ్బంది అభినందించారు. బిజినెస్ మేనేజ్మెంట్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే మేనేజ్మెంట్, ఫైనాన్స్, మార్కెటింగ్, హ్యూమన్ రీసోర్సెస్ వంటి విభాగాల్లో ప్రపంచవ్యాప్తంగా అపారమైన అవకాశాలు లభిస్తాయని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారులు శ్రీ సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, ఎమ్.బి.ఏ విభాగాధిపతి డా.టి.శ్రీకృష్ణ, కళాశాల మేనేజ్మెంట్ సైన్సెస్ విభాగ డీన్ డా.సి.హెచ్. బాల నాగేశ్వరరావు, ఎమ్.బి.ఏ విభాగ ప్లేస్మెంట్ ఇంచార్జి ఎన్.వినోద్ కుమార్ తదితరులు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## పరీక్షల నిర్వహణలో విద్యార్థికి పూర్తి న్యాయం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు21, ప్రభాతవార్త: ఏఎన్యులో జరుగుతున్న పీజీ పరీక్షలలో ఏఒక్క విద్యార్థికి కూడా నష్టం ఉండదని ఏఎన్యు పీజీ అండ్ ప్రొఫెషనల్ కోర్సుల పరీక్షల ఇన్చార్జ్ కోఆర్డినేటర్ ఆచార్య యం.సుబ్బారావు ప్రభాతవార్తతో తెలిపారు. హిస్టరీ విభాగంలో శుక్రవారం పరీక్షలు రాస్తున్న ఎంకాం విద్యార్థులకు ఇచ్చిన ప్రశ్నాపత్రంలో ఒకే ప్రశ్న రెండు సార్లు రిపీట్ కావడంతో పరీక్షల విధుల్లో ఉన్న ఇన్విజిలేటర్ సమయస్ఫూర్తితో స్పందించి విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా చేసి విషయాన్ని తమ దృష్టికి తెచ్చారని పేర్కొన్నారు. ఆ వెంటనే మరొక సెట్ ప్రశ్నాపత్రాలను ఆ విభాగానికి నిముషాల వ్యవధిలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఒక ప్రశ్న రెండు సార్లు ముద్రితం కావడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలుగవన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంపై రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ కోఆర్డినేటర్ సుబ్బారావు, విభాగాధిపతి ఆచార్య ఎస్.మురళీమోహన్తో కలిసి విభాగాన్ని సందర్శించి విద్యార్థులకు ముందుగా అందజేసిన ప్రశ్నాపత్రాన్ని పరిశీలించారు. ఈ విషయం వర్సిటీలో వైరల్ కావడంతో ఆచార్య సుబ్బారావు స్పందించారు. కొందరు తనపై అసత్య ప్రచారాలు చేస్తూ తన పరువు, యూనివర్సిటీ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. తాను కోఆర్డినేటర్గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఉన్నతాధికారుల సహకారంతో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. తాద్వారా పరీక్షల నిర్వహణకు అయ్యే ఖర్చు సుమారు రూ.50లక్షలు తగ్గించినట్లు వివరించారు. కొందరు అధ్యాపకులు తనపై తప్పుడు ప్రచారం చేస్తూ బురదజల్లేలా వ్యవహరిస్తున్నారని వాపోయారు. దీంతో తాను మానసిక క్షోభకు గురౌతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని సుబ్బారావు పేర్కొన్నారు.

## జువాలజీ విభాగంలో ప్రపంచ మత్స్య దినోత్సవం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు21, ప్రభాతవార్త: ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్సిటీలోని జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగాలు ప్రత్యేక కార్యక్రమాన్ని




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విభాగాధిపతి ఆచార్య వి.వెంకటరత్నమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధులుగా తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్యలు పాల్గొని విభాగం అభివృద్ధికి పలు సూచనలు చేశారు. ప్రతీ ఒక్కరు విభాగం అభివృద్ధిలో భాగస్వాములుగా నిలువాలని పేర్కొన్నారు. అనంతరం పోస్టర్ ప్రదర్శన ద్వారా మత్స్య దినోత్సవంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యుడు ఆచార్య కె.సుమంత్కుమార్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## లా విభాగంలో సర్టిఫికెట్ కోర్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు21, ప్రభాతవార్త: వర్సిటీలోని లా విభాగంలో డ్రాఫ్టింగ్ అండ్ ప్లీడింగ్స్ అనే సర్టిఫికెట్ కోర్సును ప్రారంభిస్తున్నట్లు విభాగాధిపతి ఆచార్య ఎస్.విజయలక్ష్మి తెలిపారు. ఈమేరకు కోర్సుకు సంబంధించిన బ్రోచర్ను ఇన్చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు, ఇన్చార్జ్ రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్లు విడుదల చేశారు. వీసి మాట్లాడుతూ న్యాయ విద్యకు ఇటువంటి కోర్సులు దోహదపడతాయన్నారు. రెక్టార్ మాట్లాడుతూ లా విభాగంకు పూర్వ వైభవం తెచ్చేందుకు ఇటువంటి కోర్సులు అవసరం అన్నారు. ఈ సందర్భంలో విజయలక్ష్మి మాట్లాడుతూ



ఈ కోర్సు నాన్ జ్యూడీషియల్, న్యాయవాద గుమస్తాలకు, టైపిస్టులకు, న్యాయ విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. కోర్సు ఫీజు రూ.10వేలు కాగా, వర్సిటీ ఉద్యోగులకు, విద్యార్థులకు 50శాతం రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిఉన్న వారు డిసెంబరు 15లోగా దరఖాస్తులు చేసుకోవాలని, వివరాలకు విభాగాన్ని సందర్శించాలని సూచించారు. ఈ సందర్భంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్.చంద్రశేఖర్, డాక్టర్ చెన్నం సురేష్, డాక్టర్ కె.శివరాం, అభిలాష్, గోపీనాథన్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన...లో సీనియర్ సిటిజన్స్ లైబ్రరీ ప్రారంభం

గుంటూరు కల్చరల్, నవంబర్ 21,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో గ్రంధాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా సీనియర్ సిటిజన్స్ లైబ్రరీని సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేశారు. ఈ లై బ్రరీని శుక్రవారం ఉదయం విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య ప్రారంభిస్తూ మనుషుల మధ్య బంధాలు దూరమవుతున్న నేపధ్యంలో పుస్తకం మాత్రమే నిజమైన స్నేహితుడన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్స్ కోసం ఈ లైబ్రరీ ఏర్పాటు చేశామని ఇప్పటివరకు 1200కు పైగా మంచి సాహిత్య పుస_కాలు, ఆధ్యాత్మిక, జీవిత చరిత్రల పుస్తకాలు లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయన్నారు. తెలుగు దినపత్రికలు అన్నీ, కొన్ని మాస, వార పత్రికలను కూడా అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రతిరోజూ ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, సాయంత్రం 4నుంచి 8గంటల వరకు లైబ్రరీ కొనసాగుతుందన్నారు. పుస్తకాభిమానులు, సీనియర్ సిటిజన్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది అవధానుల హరి, పి.ఎస్.మూర్తి తదితరులు ప్రసంగించారు.

## ఆకట్టుకున్న సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన



గుంటూరు కల్చరల్, నవంబర్ 21, ప్రభాత వార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీసర్వేశ్వర నాట్యమండలి విజయవాడ ఆధ్వర్యంలో పద్య నాటకోత్సవాల సందర్భంగా శుక్రవారం ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర పౌరాణిక



పద్య నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ అధ్యక్షుడు టి.రాజాబాబు(ఈ టివి పాడుతా తీయగా)అధ్యక్షత వహించారు. అతిధులుగా మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు కార్యదర్శి ఊటుకూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొని జి.మల్లికార్జునరావును రంగస్థల పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభానంతరం ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర పద్యనాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో హరిశ్చంద్రుడిగా చిట్యాల సతీష్పాల్, చంద్రమతిగా బి.అమృతవర్షిణి చక్కని హావాభావాలతో రాగయుక్తంగా పద్యాలను ఆలాపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

## గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షునిగా పారేపల్లి మహేష్

మంగళగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త: గుంటూరు జిల్లా నూతన స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా పారేపల్లి మహేష్ను రాష్ట్ర స్వర్ణకార సంఘం నియమించింది. ప్రధాన కార్యదర్శిగా షేక్ హిదాయితుల, కోశాధికారిగా వేములూరి వెంకట సాయి కృష్ణలకు బాధ్యతలు అప్పగించారు. నూతన కమిటీ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ శుక్రవారం



ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ గతంలో కూడా జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన మహేష్కు మరోసారి అవకాశం ఇవ్వడం రాష్ట్ర సంఘం తీసుకున్న సానుకూల నిర్ణయమన్నారు. స్వర్ణకారుల అభ్యున్నతికి కొత్త కమిటీ అండదండలుగా పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చొరవతో స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర సంఘం తరఫున ఆయన అభినందనలు తెలిపారు. కార్పొరేషన్కు పాలకవర్గం ఏర్పాటు చేసి, నిధులు కేటాయింపుపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణకార సంఘాల పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## జగన్ నియంత్రత్వపోకడలు.. రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్ 21, ప్రభాతవార్త: గత పాలకుల భూ దోపిడీ, ప్రభుత్వ స్థలాలు, ప్రజల భూముల అన్యాక్రాంతం ఇప్పట్లో కొలిక్కి వచ్చేట్టు కనిపించడం లేదని, ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే



భూ ఆక్రమణల సమస్యల్ని ప్రభుత్వం, అధికార యంత్రాంగం పరిష్కరిస్తున్నా, మరలా రోజురోజుకీ కొత్తవి పుట్టుకొస్తున్నాయని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించి ప్రజల నుంచి సమస్యల తాలూకా అర్జీలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. జగన్ నియంత్రత్వ పోకడలు..రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలి అడ్డగోలుగా ఆర్థిక నేరాలకు పాల్పడి, ఇప్పటికే 16 నెలలు జైలు జీవితం గడిపిన జగన్, తాజాగా సీబీఐ కోర్టుకు హాజరయ్యే క్రమంలో హంగామా సృష్టించడం ప్రజాస్వామ్య నిబంధనలకు పూర్తి విరుద్ధమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గౌరవించాల్సిన న్యాయస్థానాలు, న్యాయమూర్తుల ఎదుట బలప్రదర్శనలు చేయడం కోర్టుకు గైర్హాజరు అవ్వాలన్న జగన్ ముందస్తు ప్రణాళికలో భాగమేనన్నారు. న్యాయస్థానాలు అందరి విషయంలో ఒకే విధంగా ఉంటాయనే భావనను ప్రజలకు కలిగించడంలో న్యాయవ్యవస్థ పక్షపాతంగా వ్యవహరించాలని, జగన్ నియంత్రత్వపోకడలు, రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయస్థానాలు ప్రత్యేక దృష్టి సారించి, భవిష్యత్ లో నిన్నటి తరహా ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారంపై ముఖ్యమంత్రి కార్యాలయం, టీడీపీ కేంద్ర కార్యాలయం ప్రత్యేక శ్రద్ధ పెట్టాయి ప్రజలందించే అర్జీల పరిష్కారంపై అధికారుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నామన్న ప్రత్తిపాటి.. ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు, టీడీపీ కేంద్ర కార్యాలయం ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. తమ దృష్టికి వచ్చే సమస్యల్లో ఎన్ని పరిష్కరించాము..ఎన్ని అపరిష్కృతంగా ఉన్నాయి... ఎందుకు పరిష్కారం కాలేదనే వివరాల్ని కూడా కేంద్ర కార్యాలయంలోని గ్రీవెన్స్ విభాగానికి తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే సర్వస్వంగా ప్రసాద్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్ 21, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలం గొట్టిపాడులో సర్వేయర్ యద్దనపూడి ప్రసాద్ తన సొంతనిధులతో నిర్మించి ప్రభుత్వానికి అప్పగించిన పోస్ట్ ఆఫీస్ భవనాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే పరమావధిగా ప్రసాద్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రభుత్వం కేటాయించిన



స్థలంలో గ్రామస్తులకు మేలు చేయాలనే సదుద్దేశంతో ప్రసాద్ భవనాన్ని నిర్మించడాన్ని ప్రత్తిపాటి అభినందించారు. భవన నిర్మాణానికి అవసరమైన రూ.9 లక్షల్ని ప్రసాద్ ఒక్కడే వెచ్చించడం నిజంగా గ్రామస్తులు గర్వించాల్సిన విషయమన్నారు. అదేవిధంగా గ్రామంలోని హిందూ మరియు క్రైస్తవ శ్మశానవాటికల్లో రూ.1.20 లక్షల వ్యయంతో యద్దనపూడి ప్రసాద్, మరియు లావు ప్రసాద్ సంయుక్తంగా బోర్, స్నానపు షవర్లు ఏర్పాటు చేయడంపై ప్రత్తిపాటి హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, తాళ్లూరి సాంబశివరావు, నాగభైరు ఆంజనేయులు, ఈవూరి బ్రహ్మానందం, నాగభైరు శివరాం , కొత్త మోహనరావు, దండా శ్రీనివాసరావు, ధూళిపాళ్ల శ్రీనివాసరావు , శివప్రసాద్, గ్రామ నాయకులు తదితరులున్నారు.

## సర్దార్ కాంస్య విగ్రహ ఏర్పాటు శుభపరిణామం

చిలకలూరిపేట, నవంబర్ 21, ప్రభాతవార్త: ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా పట్టణంలో కాంస్య విగ్రహం ఏర్పాటుకు పూనుకోవడం శుభపరిణామమని, 560



సంస్థానాల విలీనంతో భారత్ ను ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా మార్చిన ఘనత పటేల్ కే దక్కుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలో నియోజకవర్గ బీజేపీ శ్రేణులు సహకారంతో ఏర్పాటు చేయనున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అక్కడే ఉన్న మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రను కూటమిశ్రేణులతో కలిసి ప్రారంభించిన ప్రత్తిపాటి అనంతరం విలేకరులతో మాట్లాడారు. వల్లభాయ్ పటేల్ భిన్నత్వంలో ఏకత్వానికి విశేష కృషి చేశారని, దేశం కోసం, భావితరాల భవిత కోసం కృషి చేసిన మహనీయుల్లో ఆయనది అగ్రస్థానమన్నారు. భారతావని నిర్మాణంలో ఆయనపాత్ర ఎంతో ఉందన్నారు. అటువంటి వారికి నివాళిగా వారి సేవల్ని స్మరించుకుంటూ నేటి తరాలకు వారి గొప్పతనం తెలియచేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో భాగంగా కూటమినాయకులతో కలిసి ప్రత్తిపాటి తిరంగా యాత్రలో కిలోమీటర్ పైగా నడిచారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు , జిల్లా అధ్యక్షులు టీడీపీ ఏలూరి శశి కుమార్ , జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు పోట్రూ పూర్ణచంద్రరావు, శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల తక్షణ రక్షణ, న్యాయ, వైద్య సేవల కోసమే.. జెండర్ రీసోర్స్ సెంటర్ : ప్రత్తిపాటి

నాదెండ్ల, నవంబర్ 21, ప్రభాతవార్త: ఆడబిడ్డలకు తక్షణ రక్షణతో పాటు వైద్య, న్యాయసేలందించడంతో పాటు.. సంరక్షణా చర్యలతో కూడిన జెండర్ రీసోర్స్ కేంద్రాన్ని(ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రం) ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని, మానసిక ఆందోళనతో కుంగుబాటుకు గురయ్యే వారికి కౌన్సిలింగ్ అందించడం మంచి ఆలోచనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన నాదెండ్ల మండల కేంద్రంలో మెప్మా, డీ.ఆర్.డీ.ఏ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండర్ రిసోర్స్ సెంటర్ని ప్రారంభించి, బ్యాంక్ ఆఫ్ బరోడా నాదెండ్ల శాఖ నుంచి డ్వాక్రా మహిళలకు మంజూరైన రూ.89 లక్షల స్వయం సహాయక రుణాల చెక్కుల్ని పంపిణీ




చేశారు. అనంతరం గ్రామస్తులు..డ్వాక్రా మహిళల్ని ఉద్దేశించి మాట్లాడారు..డ్వాక్రా మహిళలతో పాటు, బయటి వారికి కూడా జెండర్ రీసోర్స్ సెంటర్ ఉచిత సేవలు అందిస్తుందని, నియోజకవర్గ మహిళలు ఈ సేవల్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యల్ని అధిగమించాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు మానసపుత్రికలైన డ్వాక్రా సంఘాలు ప్రపంచస్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందాయని, వాటి బలోపేతానికి ఆయన మరిన్ని చర్యలు తీసుకుంటున్నారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గంలో 1530 డ్వాక్రా సంఘాలున్నాయని, బ్యాంకు రుణాల చెల్లింపులో అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. డ్వాక్రా సంఘాలు, సభ్యులు తమపై బ్యాంకులకు ఉన్న నమ్మకాన్ని ఎల్లప్పుడూ కాపాడుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఏర్పాటయ్యేలా కృషిచేసిన వెలుగు ప్రాజెక్ట్ పీడీ శ్రీమతి ఝాన్సీరాణి కృషిని అందరూ అభినందించాలన్నారు. కార్యక్రమం చివర్లో అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ప్రభుత్వం అందించే ప్రీ స్కూల్ కిట్లను సీడీపీవో శాంతకుమారితో కలిసి ప్రత్తిపాటి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, టీడీపీ నాయకులు, పీడీ ఝాన్సీ రాణి, సామాక్య అధ్యక్షురాలు రజనీ కుమారి, ఎంపీడీవో స్వరూపరాణి, ఎమ్మార్వో కుటుంబరావు, గ్రామ నాయకులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి ఘననివాళి

నాదెండ్ల, నవంబర్ 21, ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం, నాదెండ్ల గ్రామానికి చెందిన గంగవరపు రాంబాబు తల్లి గంగవరపు ఉదయమ్మ ఇటీవల మరణించగా, ఈరోజు వారింటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .

## భాజపా నేతకు ఘనసత్కారం



చిలకలూరిపేట, నవంబర్ 21, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా చిలకలూరిపేట లో బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మరియు కోస్తా జిల్లాల జోనల్ ఇంచార్జి నాగోతు రమేష్ నాయుడును శాలువాతో సత్కరించి, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి అసెంబ్లీ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి గారు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి గారు, పట్టణ మాజీ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం గారు, నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు ఆల శివకోటి రెడ్డి గారు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగండ్ల వీరయ్య గారు, నాదెండ్ల మండల మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి గారు, మహిళా మోర్చా నాయకురాలు చేకూరి అన్నపూర్ణమ్మ గారు, నల్లమోతు రంగారావు , చల్లపల్లి శ్రీహరి రావు గారు, జరుగుమల్లి జయరావు గారు, షేక్ బాజీ గారు. తదితరులు పాల్గొన్నారు

# పల్నాడు జిల్లా వార్త



## త్రికోటేశ్వరుని హుండీ ఆదాయం రూ.2,18,76,388 కోట్లు

నరసరావుపేట , నవంబర్ 21 ప్రభాతవార్త: మండలంలోని ప్రముఖశైవక్షేత్రమైన త్రికోటేశ్వర స్వామి వారి దేవాలయ హుండీ లెక్కింపును శుక్రవారం సహాయ కమీషనరు మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ పర్యవేక్షణలో నిర్వహించారు. కార్తీక మాసంలో ఆలయానికి వచ్చిన



ఆదాయం మొత్తం రూ. 2,18,76,388 కోట్లని ఆయన చెప్పారు. ఆదాయ వివరములు, శ్రీ స్వామి వారి అభిషేకములపై రూ. 17,55,500, స్వామి వారి శీఘ్ర దర్శనములపై రూ. 19,46,200, ప్రత్యేక దర్శనములపై రూ. 10,73,600, వి.ఐ.పి. దర్శనములపై రూ. 10,800 00, కార్తీక మాస పరోక్ష పద్ధకములపై రూ. 44,78,000, ప్రసాదములపై రూ. 43,30,005, స్వామి వారి హుండీలపై రూ. 57,34,92600, ఇతర ఆదాయములపై రూ. 5,92,756, అన్నదానానికి విరాళాలు రూ. 19,34,369, ఇతర విరాళాలపై రూ. 20,232 వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, 10 ఆస్ట్రేలియా డాలర్స్, 10 సింగపూర్ డాలర్స్, 1 అమెరికా డాలర్, 28 గ్రాముల బంగారం, 115 గ్రాముల వెండి ఉన్నట్లు ఆయన తెలియజేశారు.

## దొంగల ముఠా అరెస్ట్: రూ.80 లక్షలు విలువ చేసే నగలు స్వాధీనం

నరసరావుపేట క్రైమ్, నవంబర్ 21 ప్రభాతవార్త :పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తుల దొంగల ముఠాను నరసరావుపేట పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఎస్పి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ, తాళాలు వేసిన ఇల్లు లక్ష్యంగా చేసుకుని రాత్రి వేళల్లో నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నిందితుల వద్ద నుండి 80 లక్షల రూపాయల విలువగల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నరసరావుపేట పట్టణంలో వాహనాలు తనిఖీలో భాగంగా అనుమానస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులో తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. అరెస్టు చేసిన నిందితులు నుండి మొత్తం 610 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ పి కృష్ణారావు తెలిపారు.

## ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే



రొంపిచర్ల, నవంబర్ 21 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుండి అర్జీలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు స్వీకరించారు. నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే అరవిందబాబుకు అర్జీలను అందించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రతి ఫిర్యాదుదారుని సమస్యను ఓపికగా విని, సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి తక్షణమే సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

నరసరావుపేట క్రైమ్,నవంబర్ 21 ప్రభాతవార్త : స్థానిక శ్రీ వీరాంజనేయ సహిత శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయ రాతి నిర్మాణానికి, పట్టణానికి చెందిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన కమిటీ సెక్రటరీ కొత్తమాసు వెంకటప్పయ్య ధర్మపత్ని ప్రేమలతలు శుక్రవారం రూ. 2,01,116 ల విరాళాలను దేవస్థాన కమిటీ సభ్యులకు



అందజేశారు. అదేవిధంగా, మోదుగుల చంద్రం రూ. 11,116 లను విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ తరఫున వనమా సాంబశివరావు, వనమా కృష్ణ, కోవూరు శివ శ్రీనుబాబు, గజవల్లి మురళి, రాచూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు .

## రాష్ట్రమంతటా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పంపిణీ చేయాలి : డాక్టర్ గోపిరెడ్డి


నరసరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త:జర్నలిస్టు హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో జరిగితే బాగుంటుందని, ఈ విధానం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని పల్నాడు జిల్లా వైసీపీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. నరసరావుపేటలోని ఐఎంఏ బిల్డింగులో శుక్రవారం



నిర్వహించిన జర్నలిస్టుల హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నరస రావుపేట నియోజకవర్గంలో ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా జర్నలిస్టులకు ఐఎంఏ ఏపీయూడబ్ల్యూజే సంయుక్త ఆధ్వర్యంలో హెల్త్ కార్డులు పంపిణీ చేయడం చాలా సంతోషకరమన్నారు. విలేకరులు పేరుకు గొప్ప హోదా కలిగి ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనకబడిఉన్నారని, 24 గంటలు ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా సమాచార సేకరణలో బిజీగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కూడా సక్రమంగా పట్టించుకునే పరిస్థితి ఉండదన్నారు. వారికున్న అతి తక్కువ జీతభత్యాలు ఉండటం వల్ల వారి ఆర్థిక పరిస్థితి కూడా ఆశాజనకంగా ఉండదన్నారు. ప్రస్తుతం జర్నలిస్టుల వ్యవస్థలో పాత తరం, కొత్త తరం జర్నలిస్టులు ఉన్నారని, సీనియర్ జర్నలిస్టులకు చాలా వరకు డాక్టర్లతో పరిచయాలు ఉన్నాయని కొత్తగా వచ్చిన జర్నలిస్టులకు డాక్టర్లతో కొంత పరిచయాలు తక్కువ ఉండటం వల్ల ఈ హెల్త్ కార్డు వల్ల ప్రతి ఒక్క జర్నలిస్టు కూడా నేరుగా డాక్టర్ తో సంప్రదించి చికిత్స పొందే అవకాశం ఉంటుందని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు దాసరి భువన్, కార్యదర్శి నాగరాజు, గౌరవాధ్యక్షులు నంద్యాల జగన్మోహన్ రెడ్డి నరసరావుపేట ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు సంబంధించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ప్రకాష్,డాక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, పలువురు సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.

## వివేకానందుని విగ్రహం వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

క్రోసూరు, నవంబర్ 21 ప్రభాతవార్త: క్రోసూరు, మండలంలోని బయ్యవరం గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద ప్రత్యేకంగా శానిటేషన్ డ్రైవ్ చేపట్టిన గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మరియు గ్రామ రెవిన్యూ అధికారి షేక్.సైదులు ఉన్నారు. బయ్యవరం గ్రామంలో



ప్రభుత్వ స్థలంలో యువకులు నిర్మాణం చేసుకున్న స్వామి వివేకానంద విగ్రహం ముందు ఒక కుటుంబం గేదెలను కట్టేసి వివేకానంద విగ్రహాన్ని అగౌరవపరుస్తున్నారని,స్థానిక ప్రజలు, విద్యావంతులు ,విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఘటనపై క్రోసూరు సబ్ఇన్స్పెక్టర్ పి.రవిబాబు సిబ్బంది తో బయ్యవరం గ్రామంలోని సంఘటన స్థలానికి చేరుకొని పూర్వ పరాలు నిర్ధారించి వివేకానంద విగ్రహాన్ని అగౌరవపరుస్తున్న వ్యక్తులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి మందలించటం జరిగిందని ఎస్ ఐ రవిబాబు తెలిపారు. క్రోసూరు సబ్ఇన్స్పెక్టర్ రవిబాబు తీసుకున్న చర్యలతో గ్రామ ప్రజలు, విద్యావంతులు, విద్యార్థులు ఆనందం వ్యక్త పరిచారు

## ప్రసాదరావు మృతికి ప్రత్తిపాటి సంతాపం

యడ్లపాడు, నవంబర్ 21, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామంలోని మండల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల పరిషత్ ప్రెసిడెంట్ పిల్లి స్టీఫెన్ కరుణాకర్ తండ్రి పిల్లి దైవ ప్రసాదరావు మృతి చెందగా శుక్రవారం వారి నివాసం వద్ద ఉంచిన పిల్లి దైవ ప్రసాదరావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని, సాను భూతిని తెలియజేసారు. అయన వెంట స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సినీ దర్శకుడు సముద్ర తండ్రి రామలింగం మృతి

యడ్లపాడు, నవంబర్ 21, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామానికి చెందిన సినీ దర్శకుడు వంకదారి సముద్ర మరియు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు తాత వంకదారి రామలింగం మృతి చెందగా విషయం తెల్సుకొని శుక్రవారం వారి గృహం వద్ద



నున్న రామలింగం పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అయనతోపాటు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

యడ్లపాడు, నవంబర్ 21, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలోని ఎస్టీ కాలనీలో బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారంతో ఐసిడిఎస్, అంగన్‌వాడీ, గ్రామ సెక్రటరీ, అధికారులు అమె తల్లి, దండ్రులకు పెద్దల సంక్షలంలో బాల్య వివాహాలపట్ల జరిగే అనర్ధాలను వివరించి వారికి అవగాహన కలుగజేసి బాల్యవివాహన్ని నిలిపివేయటం జరిగిందన్నారు.

## రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు పటిష్ట చర్యలు



చిలకలూరిపేట, నవంబర్ 21, ప్రభాతవార్త: చిలకలూరిపేట ఓడరేవు జాతీయ రహదారిని సందర్శించిన చిలకలూరిపేట రూరల్ ది। సుబ్బా నాయుడు బృందంపసుమర్రు గ్రామం వద్ద రోడ్డు ప్రమాదాలు జరుగకుండా హెచ్చరిక బోర్డులు, సిగ్నల్స్ ఏర్పాటుఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విబీ అధికారులు ను విజ్ఞప్తి చేసిన పోలీసులుచిలకలూరిపేట రూరల్ పరిధి లో జాతీయ రహదారిపై పలు ప్రాంతాల్లో జంక్షలను పరిశీలించి న ది।, శీ।, విబీ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు వేద పాఠశాల విద్యార్థి ఎంపిక

చిలకలూరిపేట, నవంబర్ 21, ప్రభాతవార్త: చిలకలూరిపేట స్థానిక వేద పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. గత నెల అనగా అక్టోబర్21 2025 న జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ పోటీలు అండర్ 14 ,17 విభాగాలలో పోటీలు నిర్వహించగా గుంటూరు జిల్లా జట్టులో వేద విద్యార్థి కె ప్రభాకర్ అండర్ 17 క్యాటగిరిలో ఎంపికై ,తదుపరి జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొనడానికి సిద్ధమవుతున్నారు. ఈ పోటీలు ఈనెల అనగా నవంబర్ 21 ,22, 23 తేదీలలో నూజివీడులోని బి ఐ ఎస్ సి బి ఎస్ ఈ పాఠశాలలో జరిగే పోటీలకు సిద్ధమవుతున్న ప్రభాకర్ ను పాఠశాల డైరెక్టర్ పెర్సీ స్వరూప ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఒకవైపు విద్యలో రాణిస్తూ క్రీడల పట్ల ఆసక్తితో రాష్ట్ర స్థాయి వరకు వెళ్లినటువంటి ప్రభాకర్ ను వారి తల్లిదండ్రులను అభినందించారు .అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సత్య దీప్తి క్రీడలు అనేవి మానసిక ఆరోగ్యాన్ని శారీరిక ఆరోగ్యాన్ని కలుగచేస్తాయి . నేడు క్రీడల పట్ల ఆసక్తితో సాధన చేసి రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రభాకర్ ను అభినందిస్తూ ఇటువంటి ఎన్నో విజయాలను ముందు




ముందు సాధించాలని కొనియాడారు. అలాగే పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ ప్రభాకర్ ను అభినందించారు .పాఠశాల ప్రిన్సిపాల్ పి డేనియల్ రాష్ట్రస్థాయికి ఎందుకైనా ప్రభాకర్ ను మరియు ఈ విజయానికి కారకులైన వ్యాయామ ఉపాధ్యాయులు పి మనోహర్ ను మరియు విద్యార్థి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందిస్తూ క్రీడా స్ఫూర్తి అందరిలో కలగదు .ఈనాడు ర్యాంకుల కోసం ప్రాకులాడే పరిస్థితుల్లో క్రీడల్లో కూడా విద్యార్థుల్ని ప్రోత్సహిస్తున్న పాఠశాలలు చాలా అరుదుగా కనిపిస్తుంటాయి .విద్యార్థుల అభిరుచిని దృష్టిలో పెట్టుకొని వారిని ప్రోత్సహించి క్రీడా స్ఫూర్తిని కలిగించటము పాఠశాల యొక్క కర్తవ్యం. క్రీడలు విద్యార్థి యొక్క భవిష్యత్తునూ తీర్చి దిద్దుతుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి కాదు అని తెలిపారు. కే ప్రభాకర్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

## జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది: కలెక్టర్, ఎమ్మెల్యే

నరసరావుపేట,నవంబర్ 21 ప్రభాతవార్త ::నరసరావుపేట పట్టణంలోని ఐఎంఏ బిల్డింగ్ లో ఐఎంఏ ఏపీయూడబ్ల్యూజే సంయుక్త ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. సోమవారం నిర్వహించిన సభకు యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు నంద్యాల జగన్మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల , ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు పాల్గొని మాట్లాడారు. ఆర్థిక వెసులుబాటు లేనటువంటి జర్నలిస్టులకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.




రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇటువంటి హెల్త్ కార్డులను వైద్య సంఘాలతో చర్చించి అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ స్థల కేటాయింపు పై హామీ ఇచ్చారు. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు అందజేస్తామని తెలిపారు. పరిపాలనలో జర్నలిస్టులు పాత్ర చాలా కీలకమని కలెక్టర్ కృత్తిక శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు వివరించారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ వి సుబ్బారావు , మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఐ ఎమ్ ఏ అధ్యక్షుడు డా. నాగోతు ప్రకాష్ ,సెక్రటరీ డా.పాలూరి శ్రీనివాసరెడ్డి,డా.గజ్జల బ్రహ్మ రెడ్డి, డా.కృష్ణ కాంత్, డా.కారసాని శ్రీనివాస్ రెడ్డి,డా. కట్టా రమేష్ , డా. మోహన్ శేషు,మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ,పట్టణ టీడీపీ అధ్యక్షుడు గట్టుపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. తిశిగేజూరి నేతలు పుల్లంసెట్టి నాగ రాజు, జగన్ మోహన్ రెడ్డి ,ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థ ముందు బల ప్రదర్శన సరికాదు: కొమ్మాలపాటి శ్రీధర్

నకరికల్లు, నవంబర్ 21 ప్రభాతవార్త :న్యాయస్థానాల ఎదుట బలప్రదర్శనలతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ శుక్రవారం తెలిపారు. వైయస్. జగన్ నియంత్రత్వ పోకడలు రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలని కోరారు. జగన్ తాజాగా సీబీఐ కోర్టుకు హాజరయ్యే క్రమంలో హంగామా సృష్టించడం ప్రజాస్వామ్య నిబంధనలకు పూర్తి విరుద్ధమన్నారు. గౌరవించాల్సిన న్యాయస్థానాలు, న్యాయమూర్తుల ఎదుట బలప్రదర్శనలు చేయడం కోర్టుకు గైర్హాజరు అవ్వాలన్న జగన్ ముందస్తు ప్రణాళికలో భాగమేనని తెలిపారు. న్యాయస్థానాలు అందరి విషయంలో ఒకే విధంగా ఉంటాయనే భావనను ప్రజలకు కలిగించడంలో న్యాయవ్యవస్థ కఠినంగా వ్యవహరించాలని కోరారు. జగన్ నియంత్రత్వ పోకడలు, రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయస్థానాలు ప్రత్యేక దృష్టి సారించి, భవిష్యత్ లో ఇలాంటి తరహా ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇస్రోను సందర్శించిన కేరిడ్జ్ విద్యార్థులు

రొంపిచర్ల, నవంబర్ 21 ప్రభాతవార్త :కే రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థులు గురువారం శ్రీహరికోటలోని భారత అంతరక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) నిర్వహిస్తున్న ఎస్డిఎస్సి ఎస్హెచ్ఎఆర్ ప్రయోగ కేంద్రాన్ని సందర్శించారు. వివరాలను పాఠశాల చైర్మన్ నాతని వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్డిఎస్సి ఎస్హెచ్ఎఆర్ ను ప్రత్యక్షంగా సందర్శించడం విద్యార్థులకు శాస్త్రీయ అనుభవాన్ని అందించిందని స్కూల్ చైర్మన్ వెంకటేశ్వర్లు అన్నారు. అన్నారు.విద్యార్థులు ఎస్డిఎస్సి ఎస్హెచ్ఎఆర్ లోని స్పేస్ మ్యూజియం సందర్శించి, భారత అంతరిక్ష చరిత్ర, లౌలి రాకెట్ ప్రయోగాలు, ముఖ్యమైన ఉపగ్రహ ప్రయోగాలు, పిఎస్ఎల్వి జిఎస్ఎల్వి రాకెట్ నమూనాలను పరిశీలించారు. అనంతరం శాస్త్రవేత్తలు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఇంటరాక్టివ్ సిషన్ లాంచ్ వాహనాల నిర్మాణం, ఉపగ్రహాల తయారీ విధానం, కౌంట్ డౌన్ ప్రక్రియ, అంతరిక్ష మిషన్లలో ఎదురయ్యే సవాళ్లు వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. లాంచ్ ప్యాడ్ ప్రాంతం, మిషన్ కంట్రోల్ సెంటర్, ప్రయోగ వాహనాల తయారీ విభాగంను సందర్శించారు. రాకెట్ ప్రయోగ వీడియోలను ప్రత్యక్షంగా వీక్షించడం వారికి మరపురాని అనుభూతి ఇచ్చిందన్నారు. ప్రయోగాలను ప్రపంచానికి ఎలా ప్రత్యక్ష ప్రసారం చేస్తారో మీడియా బ్రీఫింగ్లు ఎలా నిర్వహిస్తారు, శాస్త్ర సమాచారం ప్రజలకు ఎలా చేరుస్తారనే అంశాలను ప్రత్యక్షంగా చూసి అవగాహన పొందారు. శాటిలైట్ ప్రయోగ ప్రక్రియను ప్రత్యక్షంగా చూడడం విద్యార్థులకు జీవితాంతం గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. సందర్శనలో స్కూల్ ప్రిన్సిపాల్ బర్నబాస్, అకడెమిక్ ఆఫీసర్ విజయరాజు, కంప్యూటర్ సైన్స్ హెచ్డీ విక్టర్, తెలుగు హెచ్ఓడీ అన్నపూర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాస్టర్లు ఐక్యత,నిబద్ధతతో దేవుని సేవ చేయాలి: బిషప్ పాముల పరంజ్యోతి

తెనాలి టౌన్, నవంబర్21,(ప్రభాతవార్త): పాస్టర్లు ఐక్యత నిబద్ధతతో దేవుని సేవ చేయాలని,తెనాలి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాముల పరంజ్యోతి తెలిపారు. పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెనాలి మాస సమావేశాన్ని అసోసియేషన్ సహాయ కార్యదర్శి మల్లవరపు విజయ్ కుమార్ నివాసం వద్ద నిర్వహించారు. శుక్రవారం స్థానిక చినరావూరు డొంక రోడ్డులోని మల్లవరపు విజయ్ కుమార్ ఇంటి వద్ద నిర్వహించిన సమావేశానికి అసోసియేషన్ సహాయ కార్యదర్శి పాస్టర్ రావూరి విక్టర్ పాల్ అధ్యక్షత వహించారు. ఆ సభకు అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ పాముల పరంజ్యోతి, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పినపాటి జాన్ పాల్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు బిషప్ గడ్డం సాధు తామస్ జూనియర్ లు అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో బిషప్ గడ్డం సాధు తామస్ జూనియర్ వాక్యోపదేశం చేశారు. సభలో అసోసియేషన్ అధ్యక్షులు పాముల పరంజ్యోతి మాట్లాడుతూ పాస్టర్లు ఐక్యతతో నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. అసోసియేషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకునే పాస్టర్లకు అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సువర్ణ రాజు గత సమావేశపు జమ ఖర్చుల వివరాలను తెలియజేశారు అనంతరం పలువురు దైవ సేవకులు ప్రార్ధనలు చేశారు సబికులకు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమాన్ని పాస్టర్ మల్లవరపు విజయ్ కుమార్ నిర్వహించగా, ప్రార్థన ఆశీర్వాదాలు అందించే కార్యక్రమాన్ని రెవ విలియం కేరి, బిషప్ డాక్టర్ పినపాటి జాన్ పాల్ నిర్వహించారు. తెలుగు యువత తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు కోగంటి రోహిత్ హాజరై పాస్టర్లకు, సహాయ సహకారాలు అందిస్తానంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు విలియం కేరి, గడ్డం జాన్ బాబు, షద్రక్, సాల్మన్, జె ప్రభుదాసు, చిలక జాన్ వరప్రసాదరావు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## కళాకారులైన ఉపాధ్యాయులను అభినందించిన మంత్రి నాదెండ్ల

తెనాలి టౌన్, నవంబర్21, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ సాంస్కృతిక పోటీల్లోని విజేతలను,రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ అభినందించారు.ఇటీవల పల్నాడు జిల్లాలో జరిగిన నాటిక పోటీల్లో రేపేంది నాటికకు రాష్ట్ర ప్రథమ బహుమతి తెనాలి ఉపాధ్యాయులు సాధించారు. ఈరోజుఏపిటిఎఫ్ తెనాలి శాఖ ఆధ్వర్యంలో, మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా తెనాలి మున్సిపల్ ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్,సోమరౌతు శ్రీనివాసరావు, పాలవర్తి శ్రీనివాసరావు,వెలగా సుభాష్ చంద్రబోస్ లను దుశ్యాలువా, మొమెంటులతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ,కళాకారులైన ఉపాధ్యాయులను ప్రశంసిస్తూ మన తెనాలి పేరునుప్రశంసిస్తూ కళలకు కాణాచి అయిన మన తెనాలి పేరును ఇనుమడింప చేశారని శుభాకాంక్షలు తెలిపి అభినందించారు .ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చాంద్ బాషా, ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్ట జనార్దన్ రావు లు పాల్గొన్నారు.



## స్వచ్ఛ సంపదపై ప్రజలకు అవగాహన కలిగించాలి: ఈవోపిఆర్‌డి భార్గవ్

కొల్లిపర,నవంబరు 21 ప్రభాతవార్త: స్వచ్ఛ సంపద ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కలిగించాలని డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని శివలూరులో స్వచ్ఛ సంపద తయారీ కేంద్రాన్ని ఆయన తనిఖీ నిర్వహించి సిబ్బందికి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే అంటువ్యాధులు రాకుండా ఉంటాయన్నారు.స్వచ్ఛ సంపద తయారీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## గిట్టుబాటు ధర కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

కొల్లిపర,నవంబరు 21 ప్రభాతవార్త: ప్రభుత్వం ధాన్యానికి తగిన గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని తూములూరు,దావులూరు,మున్నంగి,కొల్లివర తదితర గ్రామాలలో పర్యటించి రైతులు యంత్రాల ద్వారా నూర్పిడి చేస్తున్న ధాన్యాన్ని పరిశీలించి ధాన్యం నూర్పిళ్ళపై రైతులకు తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.రైతులు దళారులను నమ్మవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్మాలన్నారు.రైతులు తమ పోన్ నెంబరు నుండి 7337359375 కు హాయ్ అని పంపి షెడ్యూల్ చేయాలని తెలిపారు.ధాన్యం విక్రయించిన రైతులకు వారి ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలో నగదును జమ చేయటం జరుగుతుందని శ్రీనివాసరెడ్డి తెలిపారు.



### విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు-ఎఆర్ఆర్ కళాశాల కార్యనిర్వాహకుడు ప్రభాకరరెడ్డి

కొల్లిపర,నవంబరు 21 ప్రభాతవార్త: విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడిఉందని ఎఆర్ఆర్ కళాశాల కార్యనిర్వాహకులు ప్రభాకరరెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర జీవిఆర్ కళ్యాణ మండపంలో జరిగిన వివేకా మోడల్ స్కూల్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.వివేకా విద్యాసంస్థల చైర్మన్ వీరనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా పాఠ్యాంశాలపై ఇష్టపడి చదువుకుంటే మంచిమార్కులు సాధించవచ్చన్నారు.అనంతరం విద్యార్థినీ,విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు వివేకా విద్యాసంస్థల చైర్మన్ వీరనారాయణ బహుమతులు అందజేసారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాఘవరెడ్డి,కళాశాల ప్రతినిధి అక్షయ,ఉపాధ్యాయులు,గ్రామపెద్దలు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




### 4 ఇసుక టాక్టర్లు సీజ్

కొల్లిపర,నవంబరు 21 ప్రభాతవార్త: మండల పరిధిలోని కుంచవరం అడ్డరోడ్డు వద్ద ఎటువంటి బిల్స్ లేకుండా వెళుతున్న 4 ఇసుక ట్రాక్టర్లును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.

### భీమశంకరరావు సేవలు చిరస్మరణీయం

రేపల్లె,నవంబరు 21,ప్రభాతవార్త:ఉపాధ్యాయ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన ఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఉపాధ్యక్షుడు,దివంగత అడుసుమల్లి భీమశంకరరావు సేవలు చిరస్మరణీయమని రేపల్లె రసాలయ సంస్థ కార్యదర్శి కోడె గౌరీశంకర్ అన్నారు. శుక్రవారం జరిగిన భీమశంకరరావు సంతాప సభలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా ఎందరో విద్యార్థులను డాక్టర్లు,ఇంజనీర్లు,ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దారన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షునిగా, అనేక సేవా సంస్థలలో సభ్యునిగా చేరి ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని భీమశంకరరావు నిరూపించారని గౌరీశంకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ సిహెచ్.బాబావలి రావు,మల్లెల రామచంద్రరావు,జగన్మోహన్‌రావు, s.నటరాజ్,చందు వెంకటేశ్వరరావు,కృష్ణారావు,ఆవుల సాంబశివరావు,మేకా రామకృష్ణ, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

### భక్తులకు అండగా భట్లమగుటూరు పోలేరమ్మ: అమ్మవారి జాతర మహోత్సవానికి 112 ఏళ్ళు



రేపల్లె,-ప్రభాతవార్త: అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే భట్లమగుటూరు అమ్మవారి జాతర మహోత్సవానికి ముహూర్తం ఖరారు చేశారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్నాటక,మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలలోని భక్తులే కాకుండా విదేశాలలో స్థిరపడిన భక్తులు సైతం భక్తిశ్రద్ధలతో ఆరాధించే పోలేరమ్మ జాతర 112వ సంవత్సరంలోకి ప్రవేశించింది.పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలంలోని భట్లమగుటూరులో డిసెంబరు 21వ తేదీ రాత్రి 6.39 గంటలకు బాజా భజం త్రీలు,బాణాసంచా మోతలు, వెలుగులలో పోలేరు అమ్మవారిని దేవాలయం నుంచి పుట్టింటికి తీసుకురావాలని నిర్ణయించారు. 2026 సంవత్సరం జనవరి 17వ తేదీ ఉదయం 9.45 గంటలకు జాతర ప్రారంభ ముహూర్తాన్ని ప్రముఖ సిద్ధాంతి కొత్తలంక శ్రీనివాస శర్మ ఖరారు చేశారు.గ్రామ దేవతలను నిత్యం ఆరాధించే భక్తులు సంవత్సరానికోసారి నిర్వహించే జాతర మహోత్సవాలతో దేవతల అనుగ్రహాన్ని పొందుతున్నారు. భట్లమగుటూరు దేవాలయం అభివృద్ధి చెందుతోంది.శ్రీ పోలేరమ్మతల్లి విశ్రాంతి భవన నిర్మాణానికి రూ.10 లక్షల 84వేల 599 ఖర్చుచేశారు. విశ్రాంతి భవన నిర్మాణానికి ఉడిమూడి పెద సత్యనారాయణ రాజు,భల్లం రామకృష్ణం రాజు,లోలభట్టు పేర్రాజు కృషి చేశారు.భట్లమగుటూరు ఆత్మీయుల పేరుతో జాతరకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కొన్ని సంవత్సరాలుగా లోలభట్టు కృష్ణంరాజు నిర్వహిస్తున్నారు.అమ్మవారి జాతర నిర్వహణ కమిటి పోలేరమ్మ మహోత్సవాన్ని జనవరి 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తుంది.

# బాపట్ల జిల్లా వార్త



## టిడిపిలో పలువురికి పదవులు



కర్లపాలెం,నవంబర్21,ప్రభాతవార్త: టీడీపీ కర్లపాలెం పంచాయతీ అధ్యక్షుడుగా పిట్ల వసంత రెడ్డిని బాపట్ల శాసనసభ్యులు వేగేశ్న నరేంద్ర వర్మ శుక్రవారం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బాపట్ల పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్లపాలెం పంచాయతీ టిడిపి అధ్యక్షుడిగా వసంత రెడ్డి ప్రధాన కార్యదర్శి గా పఠాన్ కాజాను, బుద్దాం టిడిపి అధ్యక్షుడిగా నర్రా వెంకటస్వామి అలియాస్ ముసలయ్యా ను ఎంపిక చేస్తున్నట్లు వివరించారు. పార్టీ బలోపేతానికి ఇరువురు కష్టపడాలని రానున్న పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ, పార్లమెంటరీ నాయకులు నక్కల వెంకటస్వామి, మండల టిడిపి యువజన అధ్యక్షుడు బాల శంకర్ రెడ్డి ఇరువురిని ప్రత్యేకంగా అభినందించారు.

## బేస్ బాల్ పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాజట్టుకు హైవెండ్ విద్యార్థుల ఎంపిక




కర్లపాలెం,నవంబర్21,ప్రభాతవార్త: హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు చదువుతోపాటు పలుక్రీడలలో రాణిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీ య స్థాయిలలో ఎంపికై పాఠశాలకు, తల్లిదండ్రులకు, కర్లపాలెంకు మంచిపేరు ప్రతిష్ఠలు తీ సుకొస్తున్నారని ఎండి బొడ్డు సాయిమహేంద్రబాబు అన్నారు. హైవెండ్ హైస్కూల్ కు చెంది న ఆట్ల ధనుష్ రెడ్డి అండర్14, అండర్17లో పుట్టా సాయి హర్షవర్ధన్ రెడ్డి పల్నాడు జిల్లా లోని కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 19వ తేదిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బేస్ బాల్ పోటీలు నిర్వహించగా ఉమ్మడి గుంటూరు జిల్లాజట్టుకు ఎంపికయ్యార న్నారు. నవంబరు 29 నుంచి డిసెంబరు 1వ తేది వరకు చిత్తూరు జిల్లా పలమనేరు లో జరి గే రాష్ట్ర స్థాయి పోటీలలో ఆట్ల ధనుష్ రెడ్డి, పుట్టా సాయిహర్షవర్ధన్రెడ్డిలు పాల్గొంటారని సాయి మహేంద్రబాబు వివరించారు. హైవెండ్ హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం ఆట్లధనుష్ రెడ్డి పుట్టా సాయిహర్షవర్ధన్ రెడ్డి,పిఇటి వీరశేఖర్ ను పాఠశాల యాజమాన్యం, ఉ పాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉదయ చంద్రరావు, డైరెక్టర్ చాందిని, అంజనేయప్రసాద్, వెంకటజ్యోతి,ఉపాధ్యాయులు రఫీ, షర్మిలబేగం, పరీదా జెరీనా తదితరులు అభినందించారు.

## సినీఫక్కీలో దోపిడీ

కర్లపాలెం,నవంబర్21,ప్రభాతవార్త: స్పెషల్ పోలీసులు అని చెప్పి దోపిడీసినీ ఫక్కీలో దోపిడీ జరిగిన సంఘటన కర్లపాలెం జాతీయ రహదారి యాక్షన్ టవర్స్ సమీపంలో చోటుచేసుకుంది. ఛందోలు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కర్లపాలెం ఎంవిరాజుపాలెంలోని తన కూతురు ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణం వేళలో చీటి డబ్బులు ఛందోలులో ఇవ్వమని 8000 తన కూతురు ఇచ్చింది.ఆ డబ్బులు తీసుకొని జేబులో పెట్టుకొని టీవీస్ మోపెడ్ పై వెల్లుచుండగా యాక్షన్ టవర్స్ వద్దకు వెళ్ళగానే మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని ఇరువురు వ్యక్తులు మేము గంజాయి సప్లై చేసే వారిని పట్టుకునే పోలీసులమని బండి ఆపారు.బండి కాగితాలు ఎవని తనిఖీలు నిర్వహించారు. జేబులో ఉన్న 8 వేలలో కొంత సొమ్ము తీసుకొని కొంత జేబులో పెట్టి మీ దగ్గర గంజాయి లేదని పంపించి వేశారు.ఆయన ఇంటికి వెళ్లి జేబులోని డబ్బులు చూసుకోగా 4 వేల పైబడి తీసుకున్నట్లు గ్రహించి కర్లపాలెం పోలీసులను బాధితులు ఆశ్రయించారు.



### ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

రేపల్లె,నవంబరు 21,ప్రభాతవార్త:ప్రజా సమస్యలను పారదర్శకంగా పరిష్కరించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వేమూరు నియోజకవర్గం శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ల ఆదేశాల ప్రకారం ప్రతి మండలంలో పిజిఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం చూపుతున్నామన్నారు.సమస్యలపై అర్జీలను స్వీకరించి ప్రభుత్వ అధికారులతో సమీక్షించి పరిష్కరిస్తున్నట్లు ఆనందబాబు చెప్పారు.అర్జీలకు పరిష్కార మార్గం చూపాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి చైర్మన్ జి.జయవెంకట పూర్ణకుమారి,తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు,ఎంపిడిఓ ఎస్.వెంకటరమణ, భట్టి ప్రోలు,సూరేపల్లి పిఎసిఎస్ చైర్మన్లు పి.రమేష్,జి.సుధాకర్,వై.కరుణ శ్రీనివాసరావు, ఎం.వుణ్యశ్రీనివాసరావు,వై.జయశీలరావు,ఎన్.దినకర్‌బాబు,వి.శేషుబాబు,కూటమి నాయకులు,అధికారులు పాల్గొన్నారు.




### రూ.50 లక్షలు విలువైన సిగరెట్లు పట్టివేత

రేపల్లె,నవంబరు 21,ప్రభాతవార్త:కలకత్తా నుండి కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న గోల్డ్ విమల్ సిగరెట్స్ లోడ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు రేపల్లె సిఐ మల్లిఖార్జునరావు,విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ కె.చంద్రశేఖరరావులు తెలిపారు. శుక్రవారం రేపల్లె-పెనుమూడి వారధి సమీపంలోని చెక్ పోస్ట్ వద్ద వాహనాన్ని తనిఖీ చేయగా రూ.50 లక్షల విలువైన సిగరెట్లు బయటపడ్డాయన్నారు. అక్రమ రవాణాగా గుర్తించామన్నారు.లారీ నిండా టొబాకో విమల్ సిగరెట్స్‌కు ఎటువంటి అనుమతులు లేవని జిఎస్‌టి చెల్లించలేదని తనిఖీలలో బయటపడిందని వారు తెలిపారు.రేపల్లె పోలీస్ స్టేషన్‌కు లారీని తరలించి డ్రైవర్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ మల్లికార్జునరావు పేర్కొన్నారు.



### మత్స్య సహకార సంఘాలకు రూ.20 లక్షల 32 వేలు పంపిణీ

నిజాంపట్నం,నవంబరు 21,ప్రభాతవార్త:రాష్ట్రంలోని మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నదని బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ చెప్పారు.శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు నిజాంపట్నం 3వ సచివాలయం ప్రాంగణంలో జరిగాయి.ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా 11 మంది మత్స్య సహకార సంఘాలకు యాజమాన్య ఖర్చుల నిమిత్తం రూ.20 లక్షల 32 వేలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ నిజాంపట్నంలో ఆక్వా పార్కుకు రూ.28.08 కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు.నిజాంపట్నం రెండో దశ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు, టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ మత్స్యకారుల బోట్లుకు అవసరమైన డీజిల్ ఆయిల్ సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు,టిడిపి నాయకుడు మోపిదేవి హరనాథ్,జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు భూశంకర్,కృష్ణా పశ్చిమ డెల్టా సాగునీటి సంఘాల అధ్యక్షుడు పంతాని మురళీధరరావు,మోపిదేవి శ్రీనివాసరావు, తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపిడిఓ నాగలక్ష్మి,మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీనివాస నాయక్,డి.డి గాలిదేవుడు, ఎ.డి సైదా,ఎఫ్‌డిఓ కిషోర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, మత్స్యకారులు పాల్గొన్నారు.



### పురుగు మందుల పిచికారీపై అవగాహన

రేపల్లె,నవంబరు 21,ప్రభాతవార్త:మండలంలోని అరవపల్లి,చాట్రగడ్డ గ్రామాల్లో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పురుగు మందులను డ్రోన్ ద్వారా వరిపంటపై పిచికారీ చేయడంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ సహాయకులు లక్ష్మణ్ సాయి,బిందు వ్యవసాయ శాఖ విస్తరణాధికారి సుమంత్,రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

### కనువిందు చేసిన అలంకరణ



పొన్నూరు, నవంబరు 21,ప్రభాతవార్త: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గత నెల రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. ప్రతి రోజు ముందుగా పేర్లు నమోదు చేసుకొన్న భక్తుల గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో కార్తీక దీపాలను వెలిగించి స్వామివారికి భక్తిప్రపత్తులు చాటకున్నారు. కర్పూర జ్యోతిని వెలిగించారు. కార్తీక మాసం ముగింపు అయిన సందర్భంగా చివరి రోజు శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీ వేణుగోపాల స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపైకి వేంచేపు చేసి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. దేవాలయం అర్చకస్వామి విజితేంద్ర పర్యవేక్షణలు వివిధ రకాల పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించుకోవాలి



పొన్నూరు, నవంబరు 21,ప్రభాతవార్త: ప్రతి రైతు తాము పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరలకు విక్రయించుకోవాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. మండల, పట్టణ పరిధిలోని పలు రైతు సేవా కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. మండల, పట్టణ పరిధిలో 23రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధం చేశామన్నారు. ఇవి కాకుండా 13రైస్ మిల్లుల ద్వారా కూడా ధాన్యం కొనుగోలుకు సిద్ధం చేశామన్నారు. గోతాలు, రవాణా తదితర ఏర్పాట్లనీ పూర్తి చేసినట్లు చెప్పారు. రైతులు అధైర్యపడకుండా గిట్టుబాటు ధరకు విక్రయించుకోవాలన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో రైతులు హార్వెస్టర్ల సహాయంతో వరికోతలు కోపించుకోవాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. తహశీల్దార్ వెంట మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

### బ్రాహ్మణ నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే నరేంద్ర

పొన్నూరు, నవంబరు 21,ప్రభాతవార్త: బ్రాహ్మణ నిరుద్యోగు యువత డిసెంబరు 13వ తేదీన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సూచించారు. మండల పరిధిలోని చింతలపూడి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ స్వగృహం వద్ద శుక్రవారం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. గుంటూరులోని హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో డిసెంబర్ 13న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు జరిగే జాబ్ మేళాను అర్హులైనవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో అనేక కంపెనీలు పాల్గొననున్నట్లు చెప్పారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ, కోశాధికారి పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్, జిల్లా అధ్యక్షుడు లలితశాస్త్రి, మాచిరాజు మురళీకృష్ణ, సుబ్రహ్మణ్య శర్మ, ఆముదాలపల్లి రామకృష్ణ శేషతల్పసాయి, దేశిరాజు బాలగంగాధర తిలక్, మాజేటి నాగరాజు, తాడేపల్లి వెంకటరత్నం, రేటూరి చక్రధరరావు, పులిజాల సాంబశివరావు, మునిపల్లె మురళీ పాల్గొన్నారు.



### విజ్ఞాన్స్‌ను సందర్శించిన అమెరికా గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ బృందం

పొన్నూరు, నవంబరు 21,ప్రభాతవార్త: యూఎస్ఏ-ఓహియోలోని బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ(బీజీఎస్‌యూ) ప్రతినిధుల బృందం శుక్రవారం చేబ్రోలు మండలం, వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీని సందర్శించినట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. బీజీఎస్‌యూ ప్రెసిడెంట డాక్టర్ రోడ్నే కె.రోజర్స్, అడ్వకేట్ డాక్టర్ సాండ్రా బీ.ఎర్లే, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి క్రోవి, అకడమిక్ అఫైర్స్ వైస్ ప్రొవోస్ట్ డాక్టర్ రోడ్నే కె.రోజర్స్, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ వేల్ మోక్తర్ తదితరులకు వర్సిటీ తరపున ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ బీజీఎస్‌యూ మధ్య ఉన్న అవగాహన ఒప్పందం కేవలం విద్యార్థి మార్పిడికి మాత్రమే కాకుండా అంతర్జాతీయ విద్యా-పరిశోధనా సహకారం అని తెలిపారు. రెండు యూనివర్సిటీల అధ్యాపకులు ఒకరికొకరు వర్సిటీల్లో తాత్కాలికంగా బోధించే అవకాశం ఉంటుందన్నారు. బోధనా నాణ్యత పెరగడం, గ్లోబల్ టీచింగ్ ఎక్స్‌పోషర్, నూతన సిలబస్ రూపకల్పనకు సహకారం లభిస్తాయన్నారు. రెండు వర్సిటీల మధ్య సంయుక్త ఇన్నోవేషన్ సెంటర్లు, ల్యాబ్‌లు, శిక్షణా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. విమానయాన రంగానికి గ్లోబల్ ప్రమాణాలతో కూడిన మేనేజ్మెంట్ కోర్సులను సంయుక్తంగా రూపొందిస్తున్నామన్నారు. డ్రోన్ మాన్యుఫాక్చరింగ్, వ్యవసాయం-సర్వేయింగ్,డిఫెన్స్ అప్లికేషన్లపై రీసెర్చ్ ల్యాబ్‌లను కలిసి అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. బీజీఎస్‌యూ ప్రెసిడెంట్ డాక్టర్ రోడ్నే కె.రొజర్స్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో మా భాగస్వామ్యం కేవలం విద్యామార్పిడికే పరిమితం కాదన్నారు రాబోయే టెక్నాలజీ ప్రపంచానికి భారత-అమెరికా విద్యార్థులను సిద్ధం చేసే సమగ్ర అకడమిక్ మిషన్ ఇది. అని చెప్పారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘనకూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, డీన్లు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.



### 'ప్రజాస్వామ్య వ్యవస్థల్ని కూల్చుతున్న బిజెపి'

పొన్నూరు, నవంబరు 21,ప్రభాతవార్త: 2002సంవత్సరం నుంచి మోదీ-షాల నాయకత్వంలో భారతదేశం జంగిల్‌రాజ్ పాలనలోకి వెళ్లిందని, నాటి గోద్రా నుండి నేటి ఆపరేషన్ కగార్ వరకు వారిరువురి హత్యోన్మాదం కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్ అన్నారు. మావోయిస్టు కమాండర్ మాడ్విహిడ్మా ఎన్‌కౌంటర్ తీరు మానవ హక్కుల ఉల్లంఘనేనంటూ దిలీప్ ఖండించారు. జంగిల్ రాజ్‌కు అసలైన పర్యాయపదం బిజెపి సర్కార్ అని దుయ్యబట్టారు. మోదీ-షా అధికార వ్యామోహం వల్ల ఈ దేశం ఎన్నడూ చూడని రీతిన ఆటవిక పాలన కొనసాగుతుందని దిలీప్ అన్నారు. అద్వానీ చేపట్టిన రథయాత్రలో జరిగిన ఘోర హింసాకాండరకు కొనసాగింపుగా గోద్రా అల్లర్లు చేపట్టిన మోదీ-షా ద్వయం, ఆనాటి నుండి నేటి ఆపరేషన్ కగార్ పేరిట గిరిజనుల హక్కులను కాలరాయడం వరకు వారి ప్రతి అడుగులో భయంకరమైన హింసావాదం ఉందని విమర్శించారు. ఇక మావోయిస్టు అగ్రనేత మాడ్విహిడ్మా ఎన్‌కౌంటర్‌ను కేంద్ర ప్రభుత్వం చేసిన హత్యగానే చూడాలని, లొంగుబాటు బాటలో ఉన్న మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో పాశవికంగా హత్యచేసి ఎన్‌కౌంటర్‌లా చిత్రీకరించడం హక్కులను కాలరాయడమేనన్నారు.హిడ్మా ఎన్‌కౌంటర్‌పై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సజ్జా కృష్ణబాబు తదితరులున్నారు.




## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను పక్కాగా పూర్తి చేయాలి

చేబ్రోలు(పొన్నూరు), నవంబరు 21,ప్రభాతవార్త: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను పక్కాగా పూర్తి చేయాల్సిన బాధ్యత బిఎల్వోలపై ఉందని తహశీల్దార్ శ్రీనివాసశర్మ అన్నారు. చేబ్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో శుక్రవారం జరిగిన బిఎల్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి బిఎల్వో ఇంటింటికి తిరిగి ఓటర్లను నమోదు చేయాలన్నారు. 2002సంవత్సరంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పుడు ఉన్నటువంటి ఓటరు ప్రస్తుతం 2025ఓటర్ల జాబితాలో ఉన్నారా..?లేరా...? లేకపోతే ఎక్కడికి వెళ్ళారు. అప్పుడు లేకుండా ఇప్పుడు ఉంటే ఎక్కడి నుంచి వచ్చారన్న విషయాలను పూర్తిస్థాయిలో సేకరించి నమోదు చేయాలన్నారు. ప్రతి ఓరుకు సంబంధించిన మ్యాపింగ్‌ను పూర్తి చేయాలన్నారు. ఇంటి యజమానికి సంబంధించిన మ్యాపింగ్ చేశాక వారికి సంబంధించిన భార్య, పిల్లలు తదితర వివరాలను జాబితాలో ప్రొగిణి ఆప్షన్ ద్వారా చేయాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీనివాస్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పెరుగు శ్రీనివాసరావు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ కోటయ్య, కంప్యూటర్ ఆపరేటర్ సయ్యద్ లాల్ తదితరులున్నారు.



### పలువురిని పరామర్శించిన సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, నవంబరు 21,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ శుక్రవారం పట్టణ, మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి పలువురు పార్టీ నాయకులను, కార్యకర్తలను పరామర్శించారు.పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ముక్కాల విజయబాబు తండ్రి ఇటీవల మృతి చెందారు. అప్పట్లో అందుబాటులో లేని అంబటి ఇప్పుడు ముక్కాల విజయబాబు ఇంటికి వెళ్ళి పరామర్శిం చారు. నండూరు గ్రామానికి చెందిన హరిదాసు శివయ్య ఇటీవల ప్రమాదంలో గాయపడ్డారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్నారు. అంబటి హరిదాసు శివయ్యను పరామర్శించారు. మోపర్తి ప్రసాద్, మెరికిపల్లి మంగారావు ఇటీవల మృతి చెందారు. వారి ఇండ్లకు వెళ్ళి కటుంబ సభ్యులను పరామర్శించారు. ఏడవ వార్డుకు చెందిన పెయింటర్ షేక్ ఇంతియాజ్ అహమ్మద్ పరమపదించారు. విషయం తెలుసుకున్న మురళీకృష్ణ ఇంతియాజ్ మృతదేహానికి నివాళులర్పించారు. మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, ఎంపిటీసి నాగరాజు, మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు, వైకాపా ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర కార్యదర్శి దక్కుమళ్ళరవి, మండల పార్టీ అధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ, సుశోభిత, షేక్ నాజర్ తదితరులున్నారు.



## మాదకద్రవ్యాల సరఫరా చేస్తూ ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

గుంటూరు క్రైమ్, నవంబర్21, ప్రభాతవార్త : మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి నల్లపాడు పోలీసు స్టేషన్ కు తరలించినట్లు సౌత్ డి.ఎస్పీ బానోదయ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాలు వినియోగించడం విక్రయించడం సరఫరా చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై




కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెంగళూరు నివాసి విశాల్ సింగ్ చౌహాన్, సంజయ్ వీరు ఇద్దరు గుంటూరు కు చెందిన ఖాజా కు డ్రగ్స్ పంపించారు. అంకిరెడ్డిపాలెం వై జంక్షన్ వద్ద ఆగి డ్రగ్స్ కోసం ఎదురు చూస్తున్న సమయంలో నల్లపాడు సి.ఐ కి సమాచారం రావడం తో సౌత్ డి.ఎస్పీ బానోదయ పర్యావరణ లో బెంగుళూరుకు చెందిన విశాల్ సింగ్ చౌహాన్, గుంటూరు కు చెందిన బత్తుల శ్రీనివాస్ వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. బెంగుళూరుకు నివాసి సంజయ్, గుంటూరు నివాసి ఖాజా పరారీలో ఉన్నట్లు త్వరలోనే పట్టుకుంటామని డి.ఎస్పీ తెలియజేశారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## 23న అవగాహన..లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, నవంబర్ 21, ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 18సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ ఆదివారం మెదడు, నరాల సంబంధిత వ్యాధులపై సభ నిర్వహించనుంది. నవంబర్ 23 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్య సభకు ప్రధానవక్తగా ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సిహెచ్ పవన్‌కుమార్ పాల్గొంటారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఆరోగ్యాభిలాషులందరూ మన డాక్టర్ మనవద్దకే అంటూ నిర్వహిస్తున్న ఈ ఆరోగ్య సభలకు హాజరై ఆరోగ్యంగా ఉండాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## ఆర్థిక సంక్షోభాలను అధిగమించలేని పెట్టుబడీదారీ వ్యవస్థ

గుంటూరు కల్చరల్, నవంబర్ 21, ప్రభాతవార్త : పెట్టుబడీదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయమే లేదని ఆ వర్గానికి చెందిన ఆర్థికవేత్తలు, మేధావులు ఢంకా బజాయిస్తున్న తరుణంలో సోషలిజం అనే ఒకబలమైన




ప్రత్యామ్నాయం ఉందని న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ ఎన్నిక నిరూపించిందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చర్చాకార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులు అభిప్రాయపడ్డారు. చర్చా కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ పెట్టుబడీదారీ ఆర్థికవ్యవస్థ అనుసరిస్తున్న ఉదారవాద విధానాలు తమను ఆర్థిక సంక్షోభాల నుండి ఏవిధంగా గట్టెక్కించే స్థితిలో లేవని అమెరికాలోని కొత్తతరం గ్రహించిందన్నారు. చర్చలో విశ్లేషకులు భావన్నారాయణ, ప్రసాద్, జీవన సంధ్య అధ్యక్షులు సి.కృష్ణారావు, తదితరులు ప్రసంగించారు.

## ఖాతాదారులకు బ్యాంకు అధికారుల అవగాహన సదస్సు

గుంటూరు విద్య , ప్రభాతవార్త: అంతర్జాతీయ మోసాల అవగాహనా వారోత్సవం సందర్భంగా, భారతదేశంలో అతిపెద్ద క్రెడిట్ కార్డ్ సంస్థ అయిన ఎస్‌బీఐ తమ కార్డ్, వినియోగదారులు అన్ని రకాల ఆర్థిక లావాదేవీల పై అవగాహన సదస్సు నిర్వహించింది. ఈ సందర్భంగా అధికారులు పలు సూచనలు సలహాలను అందిస్తూ అప్రమత్తంగా ఉండాలని, అలాగే ధైర్యంగా, భద్రంగా కొన్ని ముఖ్యమైన భద్రతా సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. బలమైన పాస్‌వర్డ్‌ను ఎంచుకోండి. గోప్యమైన సమాచారాన్ని ఎప్పుడూ ఇతరులతో పంచుకోవద్దు. పేమెంట్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి" అంటూ సూచించారు.

## మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

తాడేపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త : మంగళగిరి పట్టణం 13వ వార్డు జమీయ మజీద్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం మైనార్టీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు పఠాన్ సైదాఖాన్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీబాషా, మంగళగిరి పట్టణ మైనార్టీ విభాగ అధ్యక్షులు షేక్ మాలిక్ బాబ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ లు పాల్గొన్నారు. కోటి సంతకాల సేకరణకు ముస్లీం, మైనార్టీలు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాలుచేసి వారి మద్దతును తెలిపారు. ప్రజా



ఉద్యమానికి జిల్లా ప్రజలు నుండి అనూహ్య స్పందన వచ్చింది. ఇన్‌చార్జ్ వేమారెడ్డి, మనటి జిల్లా అధ్యక్షులు పఠాన్ సైదా ఖాన్ శిబిరంలో కూర్చొని ప్రజల నుంచి సంతకాలు సేకరిస్తూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగ కార్యదర్శి ఎండి ఫిరోజ్, గుంటూరు జిల్లా మైనార్టీ విభాగ ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్(బిజిలి), జిల్లా మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు షేక్ మహబూ, మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణయాదవ్, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షురాలు పచ్చల రత్నకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మ పద్మ, పట్టణ ఎస్సీ విభాగ అధ్యక్షులు మాతంగి బాబు, రాష్ట్ర పంచాయితీ రాజ్ విభాగ సంయుక్త కార్యదర్శి ఈపూరి ఆదాం, రాష్ట్ర ఎస్టీ విభాగ కార్యదర్శి చిన్నపోతుల దుర్గారావు, మంగళగిరి నియోజకవర్గ మున్సిపల్ విభాగ అధ్యక్షులు చిట్టిమల్ల సుబ్బు, మంగళగిరి మండల ఉపాధ్యక్షులు మండేపూడి రాజారత్నం, రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి నూతక్కి జోష్, మంగళగిరి నియోజకవర్గ బూత్ కమిటీ విభాగ అధ్యక్షులు దర్శి రమేష్‌బాబు, మంగళగిరి నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ గౌస్‌మొహిద్దీన్, జిల్లా దివ్యాంగ విభాగ అధ్యక్షులు బొక్క ఆగస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తితో సాగిన ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల ప్రత్యేక శిబిరం

తాడేపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త : మంగళగిరిలోని వి.జె.డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో ఆత్మకూరు గ్రామంలో నిర్వహించిన 7రోజుల ప్రత్యేక శిబిరం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. శిబిరం చివరిరోజు విద్యార్థులు గ్రామంలోని ఇంటింటికీ చేరుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు స్థితిని సర్వే ద్వారా పరిశీలించారు. ప్రజలకు చేరాల్సిన సేవలు, పథకాలు సమర్థవంతంగా లబ్ధిదారులకు అందుతున్నాయా అనే అంశాలపై అవగాహన




కార్యక్రమాలు కూడా చేపట్టారు. ముగింపు సభకు ముఖ్యఅతిథిగా ఎఎన్‌యు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య వి.దివ్యతేజోమూర్తి మాట్లాడుతూ నిజమైన విద్య సేవలోనే ఉంది. గ్రామాల్లో పనిచేసే అనుభవం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, మానవ విలువల పెంపుకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ మాట్లాడుతూ "7రోజుల శిబిరం విద్యార్థుల్లో సమాజం పట్ల జాగ్రత్త, బాధ్యతను పెంపొందించింది. గ్రామంతో విద్యార్థులను అనుసంధానించే ప్రయత్నంలో ఈ శిబిరం విజయవంతమైందన్నారు". కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాదేళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ గంజి లక్ష్మి, ప్రోగ్రామ్ అధికారులు శిఖ శంకర్, గోచిపాత సురేష్‌బాబు, గ్రామపెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# మందాడిపై నాగమ్మ కన్నుతోనే మందపోరు

## సమసమాజ స్థాపన బ్రహ్మనాయుడు చాపకూడు

## పల్నాటి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు

కారంపూడి, నవంబరు 21 ప్రభాతవార్త: కోడి పందెంలో ఓడిపోయిన మలిదేవాదులు బ్రహ్మనాయుని నేతృత్వంలో మందాడికి చేరుకొని అక్కడ నివసిస్తుంటారు. మూడేండ్ల తరువాత నాయకులు నాగమ్మ మలిదేవాదులు ఎలా ఉన్నారనే విషయంపై వేగుల ద్వారా వాకబు చేస్తుంది. అక్కడ వారు గోసంపదతో సుఖశాంతులతో జీవిస్తున్నారని తెలుసుకుని ఆమెకు కన్ను కుట్టింది. ఏవిధంగానైనా మలిదేవాదులను చికాకు పరచాలని నలగామరాజుకు దుర్నీతిని కలిగించేలా చేస్తుంది. తొలుత





నలగామరాజు అంగీకరించకపోయినా నాయకురాలు నాగమ్మ మాటలకు ప్రలోభపడి బ్రహ్మనాయుడితో శత్రుత్వం పెంచుకుంటారు. మందాడిలో ఆవుల మందతో ఉంటున్న బ్రహ్మన్నపై యుద్ధం చేయించాలని సమరుడైన అర్ధవీటిలోని వీధుల పల్నీడు అనే చెంచు నాయకుడికి నాగమ్మ కబురు పంపుతుంది. గతంలో పల్నీడు తండ్రి దాబుచేనిని బ్రహ్మనాయుడు ఓ యుద్ధంలో ఓడిస్తారు. పగతీర్చుకోవాలని రగిలిపోతున్న అతనికి నాగమ్మ పిలుపుతో తన అనుచరులతో పాటు పరివారాన్ని వెంట తీసుకుని గురజాల వెళ్లారు. ఈ కార్యాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని వస్తే నీకు మాచర్ల రాజ్యాన్ని కానుకగా ఇస్తానని చెబుతుంది. దామినీడు, పల్లన్న, మల్లన్న అనే వేగుల ద్వారా మందాడి పట్టణంలోకి హరిదారుల వేషంలో వెళ్లి మలిదేవాదుల ఆవుల మందలపై దాడి చేసేందుకు వ్యూహం పన్నుతారు. ఆవుల మందకు కాపలాగా లంకన్నను నాయకుడిగా బ్రహ్మనాయుడు నియమించాడు. పల్నీడు తన సైనికబలంతోపాటు నలగామరాజు అందించిన సైన్యాన్ని తీసుకుని మూకుమ్మడిగా గోవుల మందలపై దాడి చేస్తారు. ఈ దాడిలో లంకన్న వీరావేశంతో నలగాముని సైన్యాన్ని హతమారుస్తాడు. వీధుల పల్నీడు పన్నిన పద్మవ్యూహంలో చిక్కుకున్న లంకన్న అభిమన్యునిలా వీరోచితంగా ఒంటరి పోరాటం చేస్తూ పల్నీడు తలను తెగనరికిన ఆనందంలో ఉండగా నలుమూలల నుంచి చాటుమాటు నుంచి బాణాలను ఒకేసారి వేయడంతో లంకన్న నేలకొరుగుతాడు. ఈ విషయాన్ని లంకన్న అనుయాయుల్లో మిగిలి ఉన్న పెయ్యల పేర్నీడు బ్రహ్మనాయుడికి తెలియజేస్తారు. బ్రహ్మనాయుడు తన మానస పుత్రుడైన మాల కన్నమ దాసును వెళ్లి మందాడిని రక్షించాల్సిందిగా ఆజ్ఞాపిస్తారు. దీంతో కన్నమదాసు నలగామరాజు సైన్యాన్ని చెంచుల సేనలను ఓడించి ఆలమందలను రక్షిస్తారు.

**పల్నాటి ఉత్సవాల్లో మందపోరు:**
పల్నాటి ఉత్సవాల్లో మూడోరోజు మందపోరు జరిగింది. అలనాడు బ్రహ్మనాయుడు స్థాపించిన సమసమాజ స్థాపన కోసం అలనాడు ఏర్పాటు చేసిన చాపకూడు కార్యక్రమం నేటికీ దేవాలయం ఆవరణలో ప్రతి యేటా జరుగుతుంది. చాపకూడు కార్యక్రమంలో పల్నాటు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ప్రభుత్వ విప్ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, వీరితోపాటు జిల్లా అధికారులు, పల్నాడు పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యవారు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధీరుల పౌరుషాలతో నిండిన పుడమి పల్నాడు!

## నవ్యసమాజ స్థాపనే చాపకూడు సిద్ధాంతం: పాఠ్యాంశాల్లో పల్నాడు చరిత్ర ప్రస్ఫుటించాలి

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ, ఎమ్మెల్యేలు చదలవాడ, జూలకంటి

కారంపూడి, నవంబరు 21 ప్రభాతవార్త: ధీరుల పౌరుషాలతో నిండిన పుడమి పల్నాడు అని ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం వీరుల మహోత్సవాలను పురస్కరించుకుని మూడోరోజు వీర్ల దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన చాపకూడు కార్యక్రమానికి జీవీ, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వీరిని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి







సాదరంగా ఆహ్వానించారు. వీరుల ఆలయంలో ఆనాటి పల్నాటి యుద్ధం వైభవాన్ని ప్రతిబింబించే ఆయుధ సంపదను చూపించి, దగ్గరుండి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ ప్రాంగణంలో కులాలకు, మతాలకు, వర్గ వైషమ్యాలకు అతీతంగా పల్నాటి బ్రహ్మనాయుడు ప్రవేశపెట్టిన శతాబ్దాల నాటి సంప్రదాయ సిద్ధాంతమైన చాపకూడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథులు అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ ఆధునిక సామాజిక దృక్పథం ఉన్న మహోన్నతమైన వ్యక్తి అలనాటి పలనాటి మంత్రి బ్రహ్మనాయుడు అని కొనియాడారు. చాపకూడు సిద్ధాంతంలో సమానత్వాన్ని చాటి, భావి సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అదే సంప్రదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆచరిస్తున్నారు కాబట్టే.. మాచరన్ల నియోజకవర్గం ఒక ప్రశాంతమైన వాతావరణంలో పయనిస్తుందని చెప్పాడు. అమరావతి, పోలవరం అభివృద్ధికి సీఎం చంద్రబాబు అహర్నిశలు పాటుపడుతున్నారని, నదుల అనుసంధానంతో రాష్ట్రం ప్రగతి పథంలో పరుగులు పెడుతుందని జోస్యం చెప్పారు.

**నవసమాజ స్థాపన చాపకూడు సిద్ధాంతం: ఎమ్మెల్యే చదలవాడ**
నవసమాజ స్థాపన కోసం ఆనాడు పల్నాటి మంత్రి బ్రహ్మనాయుడు చాపకూడు సిద్ధాంతాన్ని సమాజానికి పరిచయం చేశారని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. కుల, మతాల మధ్య ఏర్పాటు చేసుకున్న గోడలను సమానత్వమనే ఆయుధంతో బద్ధలుకొట్టి నవసమాజ స్థాపనకు చాపకూడు సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టారన్నారు. పలనాడుకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు.

**పాఠ్యపుస్తకాల్లో పల్నాటి చరిత్ర ప్రస్ఫుటించాలి: ఎమ్మెల్యే జూలకంటి**
11వ శతాబ్ధం నాటి పల్నాటి చరిత్ర భావితరాలకు గుర్తుండేలా విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో పల్నాడు చరిత్ర ప్రస్ఫుటించేలా కూటమి ప్రభుత్వం కృషి చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభ్యర్థించారు. మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి సీఎం చంద్రబాబు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నారని చెప్పుకొచ్చారు. తాగు, సాగునీటి ప్రాజెక్టులకు వేలకోట్లు వెచ్చించి, పల్నాడు ప్రాంతాన్ని ఆర్థిక ప్రగతివైపు నడిపించేందుకు కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఏడు దశాబ్దాల కల వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తిచేసి, లక్ష ఎకరాలకుపైగా సాగునీరు అందించే దిశగా సీఎం చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ఈ బృహత్తర ప్రాజెక్టుకు త్వరలోనే శంకుస్తాపన జరుగుతుందని ఆయన చెప్పారు. అలాగే జల్‌జీవన్ మిషన్, మాచర్ల పట్టణంలో అమలవుతున్న అమృత్ స్కీంకు త్వరలోనే శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వీరాచారవంతులు, ప్రజలు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో పల్నాటి పౌరుషాన్ని చూపాలి: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



కారంపూడి, నవంబరు 21 ప్రభాతవార్త: అన్ని రంగాల్లో పల్నాటి పౌరుషాన్ని చూపాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కారంపూడి వీరుల మహోత్సవాలను పురస్కరించుకుని శుక్రవార ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వీరుల ఆలయ ప్రాంగణంలో రైతు సంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందేలను ఆయన ప్రారంభించారు. అనంతరం అదే ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్‌బాబు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మండల కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం: జూలకంటి గౌతమ్‌రెడ్డి

కారంపూడి, నవంబరు 21 ప్రభాతవార్త: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు, టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్‌రెడ్డి అన్నారు. వీరుల మహోత్సవాలను పురస్కరించుకుని మూడోరోజు శుక్రవారం స్థానిక గురుకువల పాఠశాలలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసి క్రికెట్ టోర్నమెంటును ఆయన



ప్రారంభించార. కమిటీ సభ్యులను అభినందించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం శ్రీవీర్లంకమ్మ తల్లి, చెన్నకేశవస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కాపు జేఏసీ, ఆధ్వర్యంలో 23న వన సమారాధన

## కాపు జేఏసీ నేతల పిలుపు: ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

మంగళగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త: కాపు జేఏసీ, కాపు జాగృతి ఆధ్వర్యంలో వడ్డేశ్వరం పరిధి గుంటూరు కాలువ గట్టు రోడ్డు నందు గల బాంబుల నాయుడు తోట నందు ఈ నెల 23 వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు జరిగే కాపు వారి కార్తీక మాస వన భోజన మహోత్సవానికి నియోజకవర్గ, రాష్ట్ర వ్యాప్తంగా కాపులంతా తరలి రావాలని కాపు జేఏసీ నేతలు పిలుపు నిచ్చారు. మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ నందు కాపు జేఏసీ, కాపు జాగృతి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్న రాజేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా



విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా కాపులంతా ఐక్యంగా ఈ నెల 23 న వడ్డేశ్వరంలో జరిగే వన భోజన మహోత్సవానికి తరలి రావాలని పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తను అయిన తన శ్రమను గుర్తించి ఐటి, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని కేటాయించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ శంకరశెట్టి పిచ్చయ్య మాట్లాడుతూ, తాను టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నానని తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేస్తే పదవులు వాటంతటవే వరిస్తాయని స్పష్టం చేశారు. కాపు జేఏసీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్న రాజేష్ మాట్లాడుతూ, కాపు జేఏసీ కాపు జాగృతి అధ్యక్షులు చందు జనార్ధన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 వ తేదీన వడ్డేశ్వరంలో జరిగే కాపుల వన సమారాధన కార్యక్రమానికి నియోజకవర్గ, రాష్ట్రం నలు మూలల నుంచి కాపు సోదరులందరూ, తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా మంగళగిరి నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవుల కేటాయింపులో ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా విన్నకోట శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్గా శంకరశెట్టి పిచ్చయ్య, మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా తిరుమల శెట్టి మురళి లకు అవకాశం కల్పించడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. జనసేన పార్టీ మంగళగిరి యువజన విభాగం నాయకులు చిట్టెం అవినాష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కాపుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని కొనియాడారు. కాపు జేఏసీ నాయకులు తోట సాంబశివరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కాపుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. కాపుల్లో మరింత ఐక్యతను పెంపొందించేందుకు వన సమారాధన వంటి కార్యక్రమాలను దోహద పడతాయని తెలిపారు.

**పలువురికి సత్కారం..** ఇటీవల నూతనంగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన విన్నకోట శ్రీనివాసరావును సమావేశంలో కాపు జేఏసీ నాయకులు శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సమావేశానికి హాజరైన నాయకులందరినీ ఘనంగా సన్మానించారు.

**ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ:** 23న వడ్డేశ్వరంలో జరిగే కాపు వనభోజనం మహోత్సవ ఆహ్వాన పత్రికను ఈ సమావేశంలో కాపు జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. కాపు జేఏసీ నాయకులు ఎర్రంశెట్టి రాము, చందు భావన్నారావణ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ కుడి కాలువకు గండి

## పట్టించుకోని జలవనరుల శాఖ అధికారులు

## చొరవ చూపిన శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం

కారంపూడి, నవంబరు 21 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ కుడి కాలువకు గండి పడింది. పల్నాటి వీరారాధనోత్సవాల సందర్భంగా గత కొద్దిరోజుల నుంచి కుడి కాలువ నీటిని నాగులేరుకు మళ్లించేందుకు గాలిపైపులు ఏర్పాటు చేశారు. నీరు ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కారంపూడిలోని వినుకొండ రోడ్డులో ఉన్న ఎస్కేప్ ఛానల్ ద్గర ఉన్న మట్టి కొట్టుకుపోవడంతో గండి







ఏర్పడింది. దీంతో నాగులేరు నిండుకుండలా మారింది. సమీప పంట పొలాలు కొట్టుకుపోయాయి. నాగులేరు సమీప గ్రామాలు ప్రమాదంలో పడ్డాయి. దీంతో కొంత వరిపంటక నష్టం జరిగింది.

**జలవనరుల శాఖ అధికారుల నిర్లక్ష్యం:**
సాగర్ కుడి కాలువకు గండిపడిన ఘటనలో జలవనరుల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. స్థానికంగా అధికారులు ఉన్నా తమకేమీ పట్టనట్లు ఉన్నారు. ఎస్కేప్ ఛానల్ చాలా అధ్వానంగా ఉంది. నీటి ఉద్ధృతికి కొట్టుకుపోతే పెనుప్రమాదం జరిగేదని కారంపూడి వాసులు అంటున్నారు. 15 సంవత్సరాల నుంచి ఎస్కేప్ ఛానల్ పనిచేయడం లేదు. జలవనరుల శాఖ అధికారులు కూడా ఈ విషయంలో నిర్లక్ష్యంగానే వ్యవహరించారు. ఇటీవల కాలంలో కొందరు రైతులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎస్కేప్ ఛానల్ మరమ్మతులు చేపట్టి సాగర్ కుడి కాలువ నీటిని నాగులేరుకు మళ్లించాలని దీంతో నాగులేరు పరివాహక గ్రామాల్లో సుమారు 1200 ఎకరాల భూమి సాగులోకి వస్తుందని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రతిపాదనలు తయారు చేయాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. అయినా ఇప్పటి వరకు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగానే వ్యవహరించారు. మరమ్మతులు చేస్తే నేడు గండికి అవకాశం లేకుండా పోయేదని పలువురు అంటున్నారు.

మానవతా దృక్పథంలో గురువారం రాత్రి ఏర్పడిన సాగర్ కుడి కాలువ గండిని పూడ్చేందుకు శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం పూనుకుంది. ఫ్యాక్టరీ నుంచి సుమారు 10 టిప్పర్లు, 5 జేసీబీలతో రాత్రి నుంచి గండికి పూడ్చడానికి మట్టిని తరలించి పూడ్చారు. ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి కసిన్యానాయక్ విధుల్లో నిమగ్నమయ్యారు. కార్మికులతో కలిసి సాగర్ కుడి కాలువ గండి పూడ్చడంతో పెనుప్రమాదం తప్పిందని ప్లాంట్ ఇన్‌ఛార్జి రాజేంద్రప్రసాద్, ఏఎస్ఓ సత్యలింగమూర్తి కార్మికులు తెలిపారు.

**మమ అనిపించిన జలవనరుల శాఖ అధికారులు:** సాగర్ కుడి కాలువకు గండి పడి నీరు నాగులేరు ద్వారా వెళ్తుంటే కనీసం జలవనరుల శాఖ అధికారులకు స్పందన కూడా కనుమరుగైంది. విషయం తెలుసుకొని వచ్చిన అధికారులు ఓ పక్క శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం చొరవతో గండి పూడుస్తున్నా తాము ఏదో చేస్తున్నట్లు మొహర్బానీ పొందారు. జలవనరుల శాఖ ఎస్ఈ కృష్ణమోహన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు గండి పెట్టారని నీటి ప్రవాహం 10 వేల క్యూసెక్కులు పారుతుందని తెలిపారు. వరిపంట పొట్టదశలో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గండిని పూర్తిస్థాయిలో పూడ్చినట్లు తెలిపారు. గండి పూడ్చే విషయంలో జలవనరుల శాఖ తీరు సొమ్ము ఒకరిది... సోకు మరొకరిది అన్న చందాన మారింది.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మాచర్ల, నవంబరు 21 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లో రాణించి, తాము చదివిన విద్యాలయాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని పల్నాడు





బి-జోన్ సెక్రటరీ, జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు అనిల్ అన్నారు. శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఇంటర్‌స్థాయి వాలీబాల్ పోటీలు సత్యసాయి విద్యావిహార్‌లో గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు జరిగాయి. పట్టణంలోని ఆరు పాఠశాలల మధ్య పోటీలు జరిగాయి. బాలుర హైస్కూల్ మొదటిస్థానం, సత్యసాయి విద్యావిహార్ రెండోస్థానం, కిడ్స్ పాఠశాల మూడోస్థానంలో నిలిచాయి. ఈ కార్యక్రమంలో సత్యసాయి ఎడ్యుకేషనల్ సెక్రటరీ అక్కినేని అనిల్, సత్యసాయి సేవా సమితి కన్వీనరు జక్కా శ్రీనివాసరావు, సత్యసాయి విద్యావిహార్ ప్రిన్సిపల్ వై.రమాదేవి, వైస్ ప్రిన్సిపల్ మధురవాణి, పాఠశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

22-11Pg5 9_22-11Pg5.qxd 21/Nov/25 10:06 PM Page 1






## బ్రిటన్ వలస విధానాల్లో భారీ మార్పులు!

### పర్మనెంట్ రెసిడెన్సీకి 20యేళ్లకు పైగానే వెయిటింగ్

**లండన్, నవంబరు 21:** బ్రిటన్ ప్రభుత్వం గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా తమ వలస విధానంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. కీర్ స్టార్మర్ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నిబంధనల ప్రకారం, చట్టబద్ధమైన వలసదారులు సైతం దేశంలో శాశ్వతంగా స్థిరపడటానికి (సెటిల్‌మెంట్) దరఖాస్తు చేసుకోవాలంటే 20 ఏళ్ల వరకు వేచి ఉండాల్సి రావచ్చు. దేశానికి, ఆర్థిక వ్యవస్థకు తోడ్పడే వారికి, నిబంధనలు పాటించే వారికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ సంస్కరణలు చేపట్టినట్లు హోం సెక్రటరీ షబానా మహమూద్ స్పష్టం చేశారు. ప్రతిపాదిత కొత్త విధానం ప్రకారం, వివిధ రంగాల వారికి వేర్వేరు కాలపరిమితులుంటాయి. నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్ఎస్)లో పనిచేసే డాక్టర్లు, నర్సులు 5 ఏళ్లకే సెటిల్‌మెంట్‌కు అర్హత సాధిస్తారు. అత్యధికంగా సంపాదించేవారు, పారిశ్రామికవేత్తలు కేవలం 3 సంవత్సరాల్లోనే స్థిరపడేందుకు అవకాశం ఉంటుంది. అయితే, తక్కువ వేతనం ఉన్న కార్మికులు 15 ఏళ్లు, ప్రభుత్వ ప్రయోజనాలు (బెనిఫిట్స్) పొందే వలసదారులు 20 ఏళ్లు వేచి ఉండాలి. అక్రమ వలసదారులు, వీసా గడువు ముగిసినా దేశంలోనే ఉన్నవారు స్థిరపడాలంటే 30 ఏళ్లు ఆగాల్సి ఉంటుంది. ఈ మార్పులు 2021 నుంచి యూకేకి వచ్చిన దాదాపు 20 లక్షల మంది వలసదారులపై ప్రభావం చూపనున్నాయి. వీరిలో అత్యధిక నైపుణ్యం కలిగిన వలసదారులుగా ఉన్న భారతీయుల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. అయితే, ఇప్పటికే సెటిల్డ్ స్టేటస్ పొందిన వారికి ఈ నిబంధనలు వర్తించవని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కొత్త ప్రణాళికలపై 12 వారాల పాటు ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి అమల్లోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. మరో కీలక మార్పు ఏంటంటే, వలసదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు, సామాజిక గృహ వసతి వంటివి సెటిల్‌మెంట్ పొందిన వెంటనే కాకుండా, బ్రిటిష్ పౌరసత్వం పొందాకే లభిస్తాయి. "బ్రిటన్‌లో స్థిరపడటం అనేది హక్కు కాదు, అదొక అదృష్టం. దాన్ని సంపాదించుకోవాలని హోం సెక్రటరీ షబానా మహమూద్ వ్యాఖ్యానించారు. ఈ సంస్కరణలు యూకే సెటిల్‌మెంట్ విధానాన్ని ఐరోపాలోనే అత్యంత కఠినమైనదిగా మార్చనున్నాయి.

# తక్షణమే 'సర్' నిలిపేయండి

- ఎన్నికల సంఘానికి మమతాబెనర్జీ లేఖ - ఘాటుగా జవాబిచ్చిన అమిత్ షా
- 'సర్'కు వ్యతిరేకంగా పిటిషన్లు - విచారణకు సుప్రీంకోర్టు అంగీకారం - ఇసికి త్రిసభ్య ధర్మాసనం నోటీసులు



**న్యూఢిల్లీ, నవంబరు 21:** పశ్చిమబెంగాల్‌లో తక్షణమే 'సర్'ను నిలిపేయాలని కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘం(సిఇసి)కు ముఖ్యమంత్రి మమతాబెనర్జీ లేఖ రాశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బెంగాల్‌లో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆ లేఖలో ఆరోపించారు. ప్రణాళిక లేకుండా, స్పష్టమైన సమాచారం లేకుండానే ఎస్ఐఆర్ చేపట్టారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే కొందరు ఉద్యోగులు ఆస్పత్రి పాలయ్యారు. ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. అందుకు దారితీసిన పరిస్థితులు, కారణాలు వివరిస్తూ సిఇసి జ్ఞానేశ్ కుమార్‌కు మూడు పేజీల లేఖ రాశారు. ఎస్ఐఆర్‌ను తక్షణమే నిలిపేయాలని కోరారు. క్రమంగా దేశంలోకి వస్తున్న చొరబాటుదారులను కొన్ని రాజకీయ పార్టీలు రక్షి ంచే ప్రయత్నం చేస్తున్నా యని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరో పించారు. కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీచొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్ని స్తున్నాయన్నారు. చొరబాటు దారులను అడ్డు కోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని చెప్పా రు. ప్రజాస్వామ్య పరి రక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటు దారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శిం చారు. ఈ మేరకు అమిత్ షా శుక్రవారం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. అయితే ఆయన నేరుగా మమతా బెనర్జీ పేరును ప్రస్తావించలేదు. ఇసికి మమత లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఆ తర్వాత బిఎస్ఎఫ్ డైమండ్ జూబ్లీ వేడుకల్లోనూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇదే అంశాన్ని పునరుద్ఘాటించారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కేరళ సహా ఇతర రాష్ట్రాల్లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పటిషన్లను విచారించ డానికి సుప్రీంకోర్టు శుక్రవారం అంగీకరించింది. కేరళ ప్రభుత్వంతోపాటు పలువురు రాజకీయ నేతలు వేర్వేరు కారణాలతో వివిధ రాష్ట్రాల్లో చేపట్ట నున్న ఎస్ఐఆర్‌ను సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. వీటిని విచారించ డానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. అంతేకాదు దీనిపై వివరణ ఇవ్వాలని ఎన్నికల కమిషన్‌కు త్రిసభ్య ధర్మా సనం నోటీసులు జారీ చేసింది. కేరళలో ఎస్ఐ ఆర్ చేపట్టడాన్ని సవాల్ చేసిన పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగాల్సి ఉందని, అందువల్ల ఎస్ఐఆర్ అత్యవసర విచారణ అవసమన్నారు. దీనితో కేరళలో ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై నవంబర్ 26న విచారణ చేస్తామని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అలాగే ఇతర రాష్ట్రాల్లో ఇదే అంశంపై దాఖలైన పిటిషన్లను డిసెంబర్ మొదటి లేదా రెండో వారంలో విచారణ చేస్తా మని స్పష్టం చేసింది. వాస్తవానికి దేశవ్యాప్తంగా ఎస్ ఐఆర్ నిర్వహించాలని ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు ఇప్పటికే విచారణ చేస్తోంది. ఇక నవంబర్ 11న, తమిళనాడు, బంగాల్‌లో ఎస్ఐఆర్ నిర్వహణను సవాల్ చేస్తూ డిఎంకె, సిపిఎం, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పిటిషన్లపై సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ నుంచి స్పందనలు కోరింది.

## గవర్నర్లకు గడువు విధించేలా రాజ్యాంగంలో సవరణలు తేవాలి

### అంతవరకు పోరాడుతూనే ఉంటాం: తమిళ సిఎం స్టాలిన్

**చెన్నై, నవంబర్ 21:** శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందించారు. బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు గడువు విధించే విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడించారు. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రాయం ఏప్రిల్ 8 నాటి తీర్పును ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభుత్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉండకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘాటించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే అవకాశం గవర్నర్లకు ఉండదు. బిల్లులను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్యవాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ ఆర్.మహదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువరించింది. ఆ తీర్పు రాష్ట్రపతి, గవర్నర్ అధికారాల్లో జోక్యం చేసుకున్నట్లుగా ఉండటంతో మే 13న ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము 14 ప్రశ్నలతో సిజెఐకి లేఖ రాశారు.

## ఐదేళ్లూ సిద్దరామయ్యే సిఎం

### స్పష్టం చేసిన డి సిఎం శివకుమార్

### కర్ణాటక రాజకీయ సంక్షోభానికి తెర



**బెంగళూరు, నవంబర్ 21:** కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వం మార్పు ప్రచారానికి ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా అయిదేళ్లు సిద్ధరామయ్యే కొనసాగుతారని డిప్యూటీ సిఎం డికె శివకుమార్ స్పష్టం చేశారు. తామంతా ఆయనకు సహకరిస్తామని వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ పోస్ట్‌తో క్లారిటీ ఇచ్చారు. మొత్తం 140 మంది శాసనసభ్యులు నా ఎమ్మెల్యేలే. గ్రూప్‌లు కట్టడం నా రక్తంలోనే లేదు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సిఎం నిర్ణయించారు. మంత్రి కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఈ క్రమంలోనే ఢిల్లీలోని హైకమాండ్‌తో వారు సమావేశం అవడం సాధారణమే. అది వారి హక్కు కూడా. అధిష్టానం వద్దకు వెళ్లవద్దని మేం వారిని ఆపలేం కదా! అయిదేళ్లు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిఎం చెప్పారు. ఆయనకు మేమంతా అభినందనలు తెలియజేస్తున్నాం. ఆయనతో కలిసి పనిచేస్తాం. సిఎం అయినా, నేనైనా పదే పదే చెప్పేది ఒక్కటే హైకమాండ్ ఆదేశాలకు మేం కట్టుబడి ఉంటాం అని డికె శివకుమార్ తన పోస్టులో రాసుకొచ్చారు. 2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. గురువారంతో సిద్ధరామయ్య నేతృత్వంలోని సర్కార్‌కు రెండున్నరేళ్లు నిండాయి. దీంతో రాజకీయం వేడెక్కింది. సిద్ధరామయ్య, డికె శివకుమార్ మద్దతుదారులు ఒక్కొక్కరుగా ఢిల్లీలకి వెళ్లడంతో ఈ ప్రచారం మరింత జోరందుకుంది. సిఎంగా శివకుమార్‌కు పగ్గాలు ఇవ్వాలని ఆయన మద్దతుదారులు హైకమాండ్‌ను అభ్యర్థించినట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే అధికార పంపిణీ అంశాన్ని మొదటి నుంచి తోసిపుచ్చుతున్న సిద్ధరామయ్య అయిదేళ్లు తానే సిఎంగా ఉంటానని పలుమార్లు బహిరంగంగానే చెప్పారు. ఎమ్మెల్యేల్లో అత్యధికుల మద్దతు తనకు ఉందని అన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఢిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలతో వేర్వేరుగా సమావేశమై మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. క్యాబినెట్‌లో మార్పులు చేస్తే అసంతృప్తులను బుజ్జగించవచ్చని సిఎం భావించారు.

## 23 యేళ్లనాటి మర్డర్ మిస్టరీ ఛేదించిన ఢిల్లీ పోలీస్!





**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఢిల్లీలో దాదాపు 23 ఏళ్ల క్రితం సంచలనం సృష్టించిన జంట హత్యల కేసు మిస్టరీని క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఛేదించారు. ఒక మహిళ, ఆమె రెండేళ్ల కుమార్తెను అత్యంత కిరాతకంగా హత్య చేసి దశాబ్దాలుగా తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు శుక్రవారం వెల్లడించారు. నిందితుల్లో ఒకరు 23 ఏళ్లుగా పరారీలో ఉండగా, మరొకరు ఇదే కేసులో శిక్ష పడి 18 ఏళ్ల క్రితం పెరోల్‌పై విడుదలై తప్పించుకు తిరుగుతున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితులను బీహార్ శివ్‌హర్ జిల్లాకు చెందిన అమలేష్ కుమార్, సుశీల్ కుమార్‌గా గుర్తించారు. 2002 జనవరి 28న సరితా విహార్‌లోని మదన్‌పూర్ ఖాదర్‌లో ఈ దారుణం జరిగింది. అనిల్ కుమార్ అనే వ్యక్తి ఇంటికి తిరిగి వచ్చేసరికి, అతని భార్య అనిత (22), రెండేళ్ల కుమార్తె మేఘ వంటగదిలో కత్తిపోట్లతో రక్తపు మడుగులో పడి ఉన్నారు. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టగా, టైలరింగ్ వ్యాపారంలో పోటీనే ఈ హత్యలకు కారణమని తేలింది. బాధితురాలి భర్త అనిల్ కుమార్‌కు వ్యాపారం బాగా జరగడంతో అసూయ చెందిన నిందితులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఈ కేసులో సుశీల్ కుమార్‌కు ట్రయల్ కోర్టు మరణశిక్ష విధించగా, ఢిల్లీ హైకోర్టు దానిని యావజ్జీవ శిక్షగా మార్చింది. అయితే 2007లో పెరోల్‌పై బయటకు వచ్చిన సుశీల్ అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. టెక్నికల్ అనాలిసిస్, గ్రౌండ్ ఇంటెలిజెన్స్ సాయంతో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. హత్య జరిగినప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్న అమలేష్ కుమార్‌ను గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో గుర్తించారు. అక్కడ అతను మారుపేరుతో కూలీగా పనిచేస్తున్నాడు. మరో నిందితుడు సుశీల్ కుమార్‌ను ఇండో నేపాల్ సరిహద్దులోని లాల్‌గఢ్ గ్రామంలో అదుపులోకి తీసుకున్నారు.

ఇద్దరు నిందితులు తమ నేరాన్ని అంగీకరించారని, వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేశామని డీసీపీ పంకజ్ కుమార్ తెలిపారు. ఎంతకాలం దాక్కున్నా చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని ఈ అరెస్టు నిరూపిస్తోందని పోలీసులు వెల్లడించారు.

## రాజీనామా తర్వాత తొలిసారి ప్రజల్లో కనిపించిన మాజీ ఉపరాష్ట్రపతి

### ఆర్ఎస్ఎస్ రచయిత పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న ధన్‌ఖడ్



**భోపాల్,నవంబరు 21:** ఉపరాష్ట్రపతిగా రాజీనామాచేసిన తర్వాతరాజ్యసభ మాజీ ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖర్ మొట్టమొదటిసారి ప్రజాబాహుళ్యంలో కనిపించారు. ఆరోగ్యకారణాల రీత్యా తాను తప్పుకుంటున్నట్లు ప్రకటించిన ధన్‌ఖర్ శుక్రవారం భోపాల్‌లో దర్శనమిచ్చారు. అందులోనూ ఆర్ఎస్ఎస్ అనుబంధ సమావేశంలో ఆయన కనిపించారు. 74 ఏళ్ల సుప్రీం న్యాయవాది గత జులై 21వ తేదీ వైద్యసలహామేరకు దిగిపోతున్నట్లు తెలిపారు. అంతకుముందు ఇదే ఏడాది గుండెపోటు కూడా రావడంతో ఆయన ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామాచేసారు. కాగా తాజాగా ఆయన ఆర్ఎస్ఎస్ ప్రతినిది డాక్టర్ మన్‌మోహన్ వైద్య "మనం మన విశ్వం" పేరిట రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించే సభలో పాల్గొన్నారు. కుశభవ్ థాక్రే కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యాక్రమం జరిగింది. సంఘ్ సిద్ధాంతకర్తలు, మేధావులు, బిజెపి ఆర్ఎస్ఎస్ మద్దతుదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రాజీనామా తర్వాత మొట్టమొదటిసారి తన పుస్తకావిష్కరణకు విచ్చేసిన ధన్‌ఖర్‌కు రచయిత వైద్య ధన్యవాదాల చెపుతూ కార్యకర్తలకు ఇది స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. పాశ్చాత్య ధోరణులమధ్యకొట్టుమిట్టాడుతున్న నేటి తరుణంలో భారత సంస్కృతి సంప్రదాయాలను చాటి చెపుతుందని ధన్‌ఖర్ అన్నారు.

## సంక్షిప్తంగా..

### కాప్ సదస్సులో అగ్నిప్రమాదం - 21 మందికి గాయాలు

**బ్రసిలా, నవంబరు 21:** బ్రెజిల్‌లోని బెలెమ్‌లో నిర్వహిస్తున్న కాప్-30 సదస్సులో అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 21 మంది గాయపడ్డారు. మైక్రోవేవ్‌లో మంటలు రేగడంతో ప్రమాదం సంభవించిందని అగ్నిమాపక అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. వాతావరణ సంక్షోభవం పరిష్కారానికి అంతర్జాతీయ ప్రయత్నాల బలోపేతానికి ఒప్పందం కుదుర్చుకోవడంపై చర్చలు జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. గురువారం సదస్సుకు సంబంధించిన సమావేశాలతోపాటు సంప్రదింపులు, వివిధ దేశాలు నెలకొల్పిన పెవిలియన్లు, మీడియా సెంటర్ వంటి కీలక ప్రదేశాలు ఉన్న 'బ్లూ జోన్'లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 21 మంది గాయపడగా.. సదస్సుకు హాజరైన వేలాది మంది ప్రాణభయంతో పరుగులు తీశారు.

ఈ క్రమంలో అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి.. మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

### మంటల్లో నుంచి ఎగిరిపడిన విమాన ఇంజిన్!



**వాషింగ్టన్, నవంబరు 21:** అమెరికాలోని కెంటకీలో ఇటీవల ఘోర విమాన ప్రమాదం జరిగింది. కార్గో విమానం కూలి 14 మంది దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన కీలక విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. విమానం నుంచి ఇంజిన్ విడిపోవడంతోనే ప్రమాదం జరిగినట్లు దర్యాప్తు బృందం నిర్ధారించింది. మంటల్లో నుంచి విమానం ఇంజిన్ ఎగిరిపడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. టేకాఫ్ అవుతుండగా విమానానికి ఎడమవైపున ఉన్న రెక్క భాగంలోని ఇంజిన్ విడిపోవడం మొదలుపెట్టిందని దర్యాప్తు బృందం నిర్ధారించింది. కాసేపటికే ఆ ఇంజిన్ విమానం నుంచి ఊడి ఎగిరిపడింది. విమానం మండుతూ ఊడి పడుతున్న దృశ్యాలు సిసిటివిలో రికార్డయ్యాయి. వాటిని దర్యాప్తు బృందం విడుదల చేసింది. ప్రమాద సమయంలో విమానం కేవలం భూమికి 30 అడుగుల ఎత్తులోనే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

### పంజాబ్‌ప్రావిన్స్‌లో బాయిలర్‌పేలుడు -15 మంది మృతి, ఏడుగురికి గాయాలు


**కరాచి, నవంబరు 21:** పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో గల ఒక జిగురు తయారీ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటనలో దాదాపు 15 మంది కార్మికులు మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. ఈ దుర్ఘటన లాహోర్ నుంచి 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫైసలాబాద్ జిల్లాలో శుక్రవారం ఉదయం సంభవించింది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, శిథిలాల కింద మరికొంతమంది ఉండి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.

ఈ ఘటన జరిగిన వెంటనే ఫ్యాక్టరీ యజమాని పరారీ కాగా, మేనేజర్‌ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### ఢిల్లీ కాలుష్యంపై క్రికెటర్ జాంటిరోడ్స్ ఆందోళన!



**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఢిల్లీ వాయు కాలుష్యంపై దక్షిణాఫ్రికా క్రికెటర్ జాంటీ రోడ్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. ప్రస్తుతం తన కుటుంబంతో గోవాలో నివసిస్తున్న రోడ్స్, ఢిల్లీకి రాగానే గాలిలో నాణ్యత ఎంత దారుణంగా ఉందో వెంటనే అర్థమైందని అన్నాడు. ఈ కాలుష్య వాతావరణంలో పిల్లలను బయటకు వెళ్లి ఆడుకోమని ప్రోత్సహించడం ఎలా సాధ్యమని ఆవేదన చెందాడు. ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రోడ్స్ ఈ కీలక వ్యాఖ్యలు చేశాడు. మేము గోవాలో సముద్రం పక్కన నివసిస్తాం. అక్కడ పరిశ్రమలు తక్కువ, గాలి ఎప్పుడూ స్వచ్ఛంగా ఉంటుంది. కానీ ఢిల్లీకి రాగానే ఆ తేడా స్పష్టంగా తెలిసిందని రోడ్స్ వివరించాడు. క్రీడలను ప్రోత్సహిస్తూ పిల్లలను బయట ఆడుకోమని చెప్పే తాను, ఢిల్లీ పరిస్థితులు చూసి అయోమయానికి గురయ్యానని తెలిపాడు.



## అమలులోకి కొత్త లేబర్‌కోడ్స్!

40 కోట్లమంది కార్మికులకు లబ్ధి
కేంద్ర కార్మిక మంత్రిమన్సుక్ మాండవీయ

**న్యూఢిల్లీ, నవంబరు 21:** కార్మికశాఖపరిధిలో అమలవుతున్న 29 చట్టాలస్థానంలో కేంద్రప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్‌లను తీసుకువచ్చింది. కొత్త లేబర్‌కోడ్‌లప్రకారం మహిళలు రాత్రి షిఫ్టుల్లోకూడా ఏ రంగంలో అయినా పనిచేసుకోవచ్చు. పనికి తగిన వేతనం, సమాన పని, సమాన వేతనం అనేవి ఇపుడు చట్టంగా అమలులోకి వచానచయి. 40 ఏళ్లకుపైబడిన ఉద్యోగులకు తరచూ వైద్యపరీక్షలునిర్వహించాలని కూడా నిబంధనలు విధించారు. సంఘటిత, అసంఘటి తరంగాల్లోని అందరు కార్మికులకు నియామక ఉత్తర్వులు అనేవి తప్పనిసరిచేసింది. కనీస వేతన హామీ, సామాజికభద్రత ప్రతి ఒక్క ఉద్యోగికి ఉండాలని నిర్ణయించింది. గిగ్,ప్లాట్‌ఫామ్ వర్కర్లకు కూడా సమానపని సమానవేతనాలు ఉంటాయని నిర్దేశించింది. ఇప్పటికే రాత్రిషిఫ్టుల్లో మహిళల విధినిర్వహణ అనేది 20 రాష్ట్రాలు అమలుచేస్తుండటం విశేషం. దేశవ్యాప్తంగా కార్మికులు అందరికీ కార్మిక రాజ్యభీమా (ఇఎస్ఐసి) వర్తింపచేయాలనినిర్ణయించింది. పదిమందికంటే తక్కువ కాని ఉద్యోగులున్న సంస్థలన్ని కూడా విధిగా ఇఎస్ఐ అమలుచేయాలి. ప్రమాదకర విభాగాల్లోపనిచేస్తున్నవారికయితే మరింత భద్రతాపూర్వక బీమా కల్పించాలనినిర్ణయించింది. కొన్ని నిర్దేశిత రంగాలకు మాత్రమే ఇఎస్ఐసి కవరేజి ఉండేది. పదిమంది ఉద్యోగులకంటేతక్కువ ఉన్నవారిని సహజంగానే మినహాయించింది. కార్మిక మంత్రి మన్సుక్ మాండవీయ మాట్లాడుతూ ప్రతి కార్మికుడికి కొత్త కార్మికచట్టాలు హుందాతనాన్ని పెంచుతాయని అన్నారు. 40 కోట్లమంది కార్మికులకు సామాజికభద్రత పెరుగుతుందని, గ్రాట్యుటీ సదుపాయం స్పష్టమైన ఉద్యోగులకు ఏడాది జరిగిన తర్వాతనే లభిస్తుంది. ఐటి ఉద్యోగులకు ఏడో తేదీలోపే వేతనాలు చెల్లించాలి. మహిళా ఉద్యోగుల కుటుంబంలో అత్తమామలకు చోటు. దీనివల్ల డిపెండెంట్‌కవరేజి పెరుగుతుంది. గిగ్‌వర్కక, ప్లాట్‌ఫామ్‌వర్క్, అగ్రిగేటర్స్‌కు చట్టంలో తొలిసారి నిర్వచనం. అగ్రిగేటర్లు వార్షిక టర్నోవర్‌లో 1నుంచి 2శాతం సామాజికభద్రతకు నిధులు కేటాయించాలి. ఆదార్ అనుసంధానిత యుఎఎన్ ద్వారా ఈ ప్రయోజనాలు అందించాలి.యుఎఎన్‌సాయంతో పోర్టబుల్‌చేసుకునే వెసులుబాటు కల్పించింది.



## గాజాలో ఏడు కిలోమీటర్ల నిడివికలిగిన సొరంగం

### 25 మీటర్లలోతున 80 అధునాతన గదులతో నిర్మాణం

**గాజాసిటీ, నవంబరు 21:** ఇజ్రాయెల్ రక్షణరంగ దళాలు గాజాస్ట్రిప్‌లో భారీ ఎత్తున నిర్మించుకున్న హమాస్ సొరంగాన్ని గుర్తించారు. ఇజ్రాయెల్ లెఫ్టినెంట్ హదర్ గోల్డిన్ మృతదేహం బయటపడిన చోట ఈ టన్నెల్ ఉన్నట్లు గుర్తించారు. గాజాపై ముప్పేట దాడిలో గోల్డిన్ మృతిచెందారు. రఫా పరిసరాల్లోనే ఈ అతిపెద్దభారీ టన్నెల్ ఉందని, ఈ సొరంగం హమాస్ కమాండర్లు ఆయుధ సామగ్రి భద్రపరుచుకోవడం, దాడులకు ప్రణాళికలు చేయడం, సుదీర్ఘకాలం బసచేసేందుకు వినియోగించేవారని తేలింది. ఏడు కిలోమీటర్ల పొడవున ఉన్న ఈ సొరంగంలో 80 గదులున్నాయి. 25 మీటర్ల లోతున ఏర్పాటుచేసిన ఈసొరంగం అత్యంత సురక్షితంగా ఉందని ఇజ్రాయెల్ దళాలు గుర్తించాయి. ఇజ్రాయెల్‌కు చెందిన షాయే టెట్13 నావల్ కమాండో యూనిట్, ఎలైట్ యాహాలోమ్ కంబాట్ ఇంజనీరింగ్ యూనిట్లు సంయుక్తంగా జరిపిన సోదాల్లో ఈ సొరంగం బయటపడింది. ముహమ్మద్ సిన్వర్‌తోపాటే చనిపోయిన మహమ్మద్ షబానాలు కూడా ఇక్కడే ఉన్నట్లు ఆనవాళ్లులభించాయి.

## ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలు.. వాటిలో భారత్ సంస్థలు సైతం!

**వాషింగ్టన్, నవంబరు 21:** ఇరాన్ నుంచి చమురును ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు సరఫరా కాకుండా అడ్డుకునేందుకు అమెరికా చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఆ దేశంలోని పలు కంపెనీలు, వ్యక్తులపై తాజాగా ఆంక్షలు విధించింది. ఇందులో భారత్‌కు చెందిన కంపెనీలతోపాటు కొందరు వ్యక్తుల పేర్లు కూడా ఉన్నాయి. టెహ్రాన్ సైనిక కార్యకలాపాలపై ఆర్థిక ఒత్తిడి తెచ్చే ప్రయత్నాల్లో భాగంగా ఈ ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. ఇటీవల ఇజ్రాయెల్‌తో జరిగిన 12 రోజుల యుద్ధంలో ఓటమి నేపథ్యంలో టెహ్రాన్ సైనిక దళాలకు నిధులు సమకూర్చేందుకు ఈ చమురు ద్వారా వచ్చే ఆదాయం కీలకంగా మారిందని ట్రెజరీ పేర్కొంది. 'ఇరాన్ అణ్వాయుధాల అభివృద్ధికి, ఉగ్రవాద ప్రాక్సీలకు మద్దతు ఇచ్చేందుకు నిధులు అందకుండా చేసేందుకు ట్రెజరీ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మొత్తం 17 సంస్థలు, వ్యక్తులపై ఆంక్షలు విధించింది. ఆ దేశంపై ఆర్థిక ఒత్తిడి తెచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంది' అని ట్రెజరీ శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. యుఎస్ విధించిన ఆంక్షల్లో భారత్ కేంద్రంగా పనిచేస్తున్న టిఆర్6 పెట్రో కంపెనీ కూడా ఉంది. ఈ సంస్థ 2024-25 మధ్య బహుళ కంపెనీల నుంచి 8 మిలియన్ డాలర్ల చమురును దిగుమతి చేసుకుందనే ఆరోపణలు ఉన్నాయి.

22-11pg6exHMNWJQE 10_22-11pg6exHMNWJQE.qxd 21/Nov/25 10:39 PM Page 1





# కరవు రహిత రాష్ట్రమే చంద్రబాబు లక్ష్యం

● కృష్ణా జలాలు తెచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు ● కుప్పానికి పరిశ్రమల రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ● మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి ● ఉపాధి పొందడం కాదు.. ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలి ● 3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి

కుప్పం, నవంబరు 21 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌ను కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. కృష్ణా జలాలు తీసుకొచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారని అన్నారు. మహిళలకు ఆర్థిక భద్రత అవసరమని, స్వయం ఉపాధి ద్వారా వారికి మరింత ఆదాయం లభిస్తుందని అన్నారు. 3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొన్నారు.

### మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత

నడింపల్లి గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి ముందుగా గంగమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. వారితో కలిసి కోలాటం ఆడారు. ఆపై వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... "మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో చంద్రబాబు డ్వాక్రా స్థాపించారు. నేడు డ్వాక్రా మహిళలు బ్యాంకుల నుంచి వేల కోట్ల రుణాలు తీసుకుని సకాలంలో చెల్లిస్తూ పారిశ్రామికవేత్తల స్థాయికి ఎదిగారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా చేయగలరు. మన వల్ల ఏమీ కాదు అనే భావన నుంచి ముందు బయటకు రావాలి. ఎదురుదెబ్బలు తగులుతుంటాయి. వాటి నుంచి నేర్చుకుని ముందుకు నడవాలి. మహిళల్లో ప్రతిభను వెలికితీసి వారికి సరైన శిక్షణ ఇవ్వడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా తయారుచేయడంలో ఎలీప్ చేస్తున్న కృషి అభినందనీయం. రమాదేవి ఆమె టీం సభ్యులంతా ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామివేత్తలుగా తీర్చిదిద్దారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కూడా మహిళల ఆర్థిక ప్రగతికి పాటుపడుతున్నాం. వారి స్వయం ఉపాధికి చేయూత అందిస్తున్నాం. టైలరింగ్, మగ్గం, చికెన్ కారీ వర్క్‌లో శిక్షణ ఇస్తున్నాం. నడింపల్లిలో 198 మందికి పింఛను అందుతోంది. టిడ్కో కింద 62 గృహాలు, రూ.1.30 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించారు. తల్లికి వందనం పథకం కింద 155 మంది లబ్ధి పొందుతున్నారు. 147 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం అందింది" అని నారా భువనేశ్వరి వివరించారు.

### దేశంలో ఏపీ నెంబర్ వన్‌గా నిలవాలి

"రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశారు. చంద్రబాబు దూరదృష్టితో కుప్పానికి నీటి కష్టాలు తీరాయి. కుప్పంలో ప్రతి గ్రామం పచ్చగా ఉండాలన్నదే ఆయన కోరిక. ఇటీవల కుప్పానికి 7 పరిశ్రమలు వచ్చాయి. త్వరలో మరో 8 సంస్థలు రాబోతున్నాయి. గత ఐదేళ్లలో ప్రజలు భయం గుప్పిట్లో బ్రతికారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గంజాయిపై ఉక్కుపాదం మోపారు. మహిళల రక్షణ కల్పించడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మేము ఎంత చేసినా కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేము. నేను నిజం గెలవాలి యాత్ర చేసినప్పుడు టీడీపీ కార్యకర్తలు, కుప్పం ప్రజల ఎంతో సహకరించారు. అలాగే...2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు తరపున నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు మీరు నాపై చూపిన అభిమానాన్ని మర్చిపోలేను" అని భువనేశ్వరి పేర్కొన్నారు.

### కృష్ణమ్మకు జలహారతి

తుమ్మిసి పెద్దచెరువు దగ్గర జలహారతి కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అంతకు ముందు శాంతిపురం నుంచి తుమ్మిసి వరకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రయాణికులతో ముచ్చటించారు. భువనేశ్వరి ఆర్టీసీ బస్సు ఎక్కగానే ఆధార్ తప్పనిసరి అని మహిళా కండెక్టర్ చెప్పింది. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నావని మహిళా కండెక్టర్‌ను భువనేశ్వరి అభినందించారు. ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, నారా భువనమ్మ కుప్పం ప్రజలపై చూపుతున్న అభిమానాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. అంతకుముందు నారా భువనేశ్వరి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి మహిళలతో ముచ్చటించారు. నడింపల్లిగ్రామంలో మహిళలతో సరదాగా కోలాటం ఆడారు. నారా భువనేశ్వరికి గ్రామాల్లో మహిళలు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, టిడిపి మండల అధ్యక్షులు ఉదయ్‌కుమార్, వెంకటరమణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీ స్టేడియం ఇక క్రీడావసరాలకే

## అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో మైదానం అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు

విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేలా ఉన్నత ప్రమాణాలతో కొత్త క్రీడా ప్రాంగణం ఏర్పాటుతోపాటు పాత వాటిని ఆధునీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా విజయవాడ నడిబొడ్డుననున్న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియాన్ని అభివృద్ధి చేసేందుకు సంకల్పించింది. 2028 చివరి నాటికి దీన్ని ఆధునీకరించి, 2029లో అంతర్జాతీయ క్రీడలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది. రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్), విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్(విఎంసి) సంయుక్తంగా ఈ స్టేడియం అభివృద్ధి, నిర్వహణ చేపటనున్నాయి. పనులకు రూ.53 కోట్లు అంచనా వేయగా, రూ.30 కోట్లతో మొదటి విడత పనులు ప్రారంభించనున్నారు. ఈ నెలాఖరు కల్లా అధికారులు డీపీఆర్‌ను ప్రభుత్వానికి అందించనున్నారు. స్టేడియంలో ఇకపై ప్రభుత్వ, ప్రైవేటు క్రీడేతర కార్యక్రమాలు ఉండవని అధికార వర్గాలు వెల్లడించాయి. స్టేడియంలో ఇప్పుడున్న కొన్ని నిర్మాణాలను ఆధునీకరించి, మరికొన్ని భవనాలు నిర్మించి అదనపు కోర్టులు,వసతులు అందుబాటులోకి తేవాలని ప్రతిపాదనలున్నాయి. ఇప్పుడున్న శాప్ ప్రధాన కార్యాలయాన్ని తొలగిస్తారు. ఆ స్థలంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ హాల్, బాక్సింగ్ ప్రాక్టీస్ ఎరీనా, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కమర్షియల్ హాల్‌ను నిర్మిస్తారు. స్టేడియంలో సాధనకు 3 సింథటిక్ ఔట్‌డోర్ టెన్నిస్ కోర్టులు ఉన్నాయి. అదనంగా రెండేసి చొప్పున టెన్నిస్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ ఔట్‌డోర్ కోర్టుల నిర్మాణం, ప్రాక్టీస్ కోసం క్రికెట్ నెట్ ఏర్పాటు, స్థలాభావం దృష్ట్యా అవసరం లేనప్పుడు పక్కన పెట్టే గ్యాలరీలు, ప్రధాన స్టేడియం మధ్యలో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ మధ్య ఫుట్‌బాల్ ఫీల్డ్, గ్యాలరీలకు అనుసంధానంగా ఓ వైపు భవనం నిర్మాణం, మొదటి అంతస్థులో మరో సింథటిక్ వార్మప్ ట్రాక్. గ్యాలరీ లకు నేరుగా ప్రధాన స్టేడియం చేరుకునేలా మార్గం ఏర్పాటు చేస్తారు. క్రీడా క్యాంపులకు వీలుగా గ్రౌండ్‌ఫ్లోర్‌లో కిచెన్, డార్మెంటరీ, వసతి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ప్రధాన స్టేడియం గ్యాలరీల కింద ఉన్న గదుల ఆధునీకరిస్తారు.




# జనవరి 4న తెనాలిలో ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్

## మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా

గుంటూరు, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ జనవరి 4న గుంటూరు జిల్లా తెనాలిలో భారీ స్థాయిలో జరుగుతుందని మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ (మా ఏపీ) వ్యవస్థాపకులు, సినీ దర్శకుడు దిలీప్ రాజా చెప్పారు. గుంటూరులో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా ఎపి నిర్వహిస్తున్న ఈపోటీల్లో ఆంధ్రప్రదేశ్‌లో నివాసముంటున్న వ్యక్తులకు మాత్రమే పాల్గొనే అర్హత ఉందన్నారు. ఒక్క రూపాయి కూడా ప్రవేశ రుసుం చెల్లించవలసిన అవసరం లేదన్నారు. 15 నిమిషాల నిడివి మించకుండా, ఏ మతాన్ని, కులాన్ని, రాజకీయ పార్టీలను విమర్శించకుండా షార్ట్ ఫిల్మ్‌లను ప్రతిభగల ఆంధ్రులు రూపొందించాలన్నారు. సమాజంపై విషం చిమ్ముతున్న వ్యవస్థలపై గాని, దేశ భద్రత పతిష్టతపై గాని, సృజనాత్మకతతో తమకిష్టమైన కథాంశాలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ దర్శక, నిర్మాతలకు ఉందని నిర్వాహకుడు దిలీప్ రాజా స్పష్టం చేశారు. సూపర్‌స్టార్ కృష్ణ స్మారక ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, మహానటి సావిత్రి స్మారక ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు, కొంగర జగ్గయ్య స్మారక తృతీయ బహుమతిగా 20 వేల రూపాయల నగదు, పర్మనెంట్ షీల్డ్, ప్రశంసా పత్రం విజేతలకు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. గుమ్మడి, జమునల పేరుతో కన్సోలేషన్ బహుమతులు అందిస్తామని చెప్పారు. వ్యక్తిగత బహుమతులను గోవిందరాజుల సుబ్బారావు, కాంచనమాల, సభారంజని, ఏవీయస్, వల్లూరి వెంకట్రామయ్య చౌదరి, కన్నెగంటి నాసరయ్య, ఆకుల వెంకయ్య, చక్రపాణి, బొల్లిముంత శివరామ కృష్ణ, మోదుకూరి జాన్సన్ పేరిట విజేతలకు బహుమతులు అందిస్తామని కో కన్వీనర్, సినీదర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. ఎంట్రీలను డిసెంబరు 20లోగా "మా ఏపి "కార్యాలయం, ఆలపాటి నగర్, సుల్తానా బాద్, తెనాలి 522202, గుంటూరు జిల్లా చిరునామాకు పూర్తి చేసిన ఎంట్రీ ఫారంతో షార్ట్ ఫిల్మ్‌ను పెన్‌డ్రైవ్‌లో పంపవలసిందిగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నివాసం ఉంటున్న ఆధార్ కార్డు నఖలును జతపర్చవలసిందిగా శ్రీనివాస్ యాదవ్ వివరించారు. పూర్తి వివరాల కోసంపై చిరునామాలో సంప్రదించవచ్చున్నారు. సమావేశంలో నటుడు మిలటరీ ప్రసాద్, మేకప్ ఉమన్ శిరీష, మోటూరి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దండి

● బ్యాంకు రుణాలు సకాలంలో అందేలా చూడండి ● సెర్ప్ పనితీరుపై సమీక్షలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్




సచివాలయం, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని, వారికి అవసరమైన బ్యాంకు రుణాలను సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం విజయవాడ సెర్ప్ కేంద్ర కార్యాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి శ్రీనివాస్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్‌ల ఏర్పాటుపై అధికారులతో మంత్రి చర్చించారు. రైతుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు వాసన్ సంస్థ ద్వారా అందిస్తున్న సేవలపై సమీక్షించారు. 202526 ఆర్థిక సంవత్సరంలో లక్ష మంది స్వయం సహాయక సంఘ సభ్యులను మహిళా వ్యవస్థాపకులుగా, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం, కొత్త సంస్థల ఏర్పాటుపై అధికారులతో మంత్రి చర్చించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.578.08 కోట్లతో, 39 వేల 371 మంది మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు వ్యాపార సేవా, పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేయగా, మిగిలిన లక్ష్యాలను వచ్చే ఏడాది మార్చి లోగా సాధించాలని అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశానిర్దేశం చేశారు.

బ్యాంకుల ద్వారా ఈ ఆర్థిక ఏడాదిలో ఇప్పటి వరకు రూ.16,846 కోట్ల రుణాలు ఇవ్వగా, మార్చి 2026లోగా రూ.32 వేల 322 కోట్ల రుణాలు స్వయం సహాయక సంఘాలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెర్ప్ ద్వారా 520 ఎఫ్పీవో (రైతు ఉత్పత్తిదారుల సంఘాలు)లు ఏర్పాటు చేయగా, హైఫర్ ఇంటర్నేషనల్, వాసన్, కాల్గుడి, బ్రెడ్స్ సంస్థల సహకారంతో రైతు ఉత్పత్తి సంస్థలు బలోపేతం చేసి, రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు అందించి, రైతులు పండించిన పంటలను, ఎఫ్పీఓ ద్వారా సేకరించి, పంటలను ప్రాసెస్ చేసి, బహిరంగ మార్కెట్ లో విక్రయించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆదాయం పెంచే విధంగా పనిచేయాలని సూచించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఈ ఆర్థిక ఏడాదిలో 175 కోట్ల సామాజిక పెట్టుబడి నిధి రుణాలను స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాధి మెరుగుపరుచుటకై మంజూరు చేయడం జరిగిందని, సామాజిక పెట్టుబడి నిధి రుణాలు మంజూరు మరియు తిరిగి చెల్లింపు సహా అన్ని వివరాలను ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా చేపట్టినందుకు అధికారులను మంత్రి అభినందించారు. స్వయం సహాయక సంఘ మహిళలను వ్యవస్థాపకులుగా తయారు చేయడానికై, ఐఐఎం విశాఖపట్నంను ఇన్క్యుబేషన్ సెంటర్‌గా భారత ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో, 150 మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు, శాఖా పరంగా అవసరమైన చర్యలను చేపట్టాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ, డిప్యూటి సీఈఓ శ్రీరాముల నాయుడు, స్త్రీనిధి ఎండీ హరిప్రసాద్ తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కొత్తగా 15 న్యూట్రిషన్ కేంద్రాలు

## గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో 11 ఏర్పాటు: మంత్రి సత్యకుమార్

విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని ముఖ్యమైన 15 ప్రభుత్వాసుపత్రుల్లో న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్స్ (ఎన్.ఆర్.సి.లు) త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఐదేళ్లలోపు వయస్సు కలిగిన చిన్నారులకు సేవలందుతాయి. ఈ 15లో 11 గిరిజన ప్రాంతాల్లో వస్తాయని పేర్కొన్నారు. వీటన్నిటిలో కలిపి 115 పడకలు చిన్నారులకు అందుబాటులోకి రానున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో 21 ఎన్ఆర్సీలు ఉండగా... వీటిల్లో 340 పడకలు ఉన్నాయని తెలిపారు. ఆశా, ఎ.ఎన్.ఎం.ల నుంచి అందే సమాచారంతో పీహెచ్సీ వైద్యులు పరిక్షలు చేసిన అనంతరం సదరు చిన్నారులను సమీపంలోని ఎన్ఆర్సీలకు పంపుతారు. ఈ కేంద్రాల్లో చిన్నారులు ఎత్తుకు తగ్గ బరువు ఉన్నారా? లేదా అని పరిశీలించి ట్రీట్మెంట్ ఇస్తారు. ఈ కేంద్రాల్లోనే ఉండే న్యూట్రిషన్ కౌన్సిలర్లు చిన్నారులకు ఎలాంటి ఆహారం (ఫీడింగ్) ఇవ్వాలన్న దానిపై చేసిన సిఫారసులు అనుసరించి సిబ్బంది సమకూరుస్తారు. ఇలా 2 వారాలపాటు వైద్యంతోపాటు సమాంతరంగా పౌష్టికాహారం (ప్రొటీన్ రిచ్ ఫుడ్) చిన్నారులకు అందిస్తారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు ఏరియా ఆసుపత్రి, ముంచింగిపట్టు, చింతపల్లి సీహెచ్‌సీల్లో వచ్చే ఈ సెంటర్లలో 10 చొప్పున పడకలు ఉంటాయి. అనకాపల్లి జిల్లా అసుపత్రి, బాపట్ల, పల్నాడు ఏరియా ఆసుపత్రులు, పల్నాడు జిల్లా నరసరావుపేట ఏరియా ఆసుపత్రి, నంద్యాల జిల్లా నంద్యాల బోధనాసుపత్రి, సున్నిపెంట ఏరియా ఆసుపత్రిలో వచ్చే ఈ కేంద్రాల్లో 10 చొప్పున పడకలు ఉంటాయి. ఈ పడకల కోసం ప్రతి ఆసుపత్రిలో ప్రత్యేకంగా వార్డులు ఏర్పడతాయి. పార్వతీపురం జిల్లా సాలూరు, పాలకొండ ఏరియా ఆసుపత్రులు, భద్రగిరి, కురుపాం, చిన్నమరంగి సీహెచ్‌సీల్లో, అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల ఏరియా ఆసుపత్రి, రామవరం సీహెచ్సీల్లో ఉన్న పడకలకు అదనంగా ఐదు చొప్పున ఈ సెంటర్ల కింద రానున్నాయి. 13 బోధనాసుపత్రుల్లో 20 చొప్పున, 8 జిల్లా, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పది చొప్పున పడకలు ఉన్నాయి. వీటి ద్వారా చిన్నారులు ప్రయోజనం పొందుతున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఈ కేంద్రాల కార్యకలాపాలు కొనసాగుతాయి.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య



విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని ప్రాంతంలో రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. అమరావతిని రాష్ట్ర రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటులో చట్టం చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న మూడు రాజధానుల కేసులు, ఆర్5 జోన్ కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. రిటనబుల్ ప్లాట్ల సమస్యలను తక్షణమే పరిష్కరించి, హద్దు రాళ్లను వేయాలన్నారు. ప్రైవేటు సంస్థలకు కేటాయించిన స్థలాల్లో పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. రాజధాని రైతులకు వార్షిక కౌలు బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. రాజధాని కోసం ఎంపిక చేసిన 29 గ్రామాల అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని, గత పదేళ్లుగా ఎన్నికలు జరగకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. సిఆర్‌డిఏ అధికారుల నిర్లక్ష్య ధోరణి, ప్రభుత్వం చూపుతున్న సాగదీత వైఖరి రైతులను తీవ్ర నష్టానికి గురిచేస్తోందన్నారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు కుట్ర



విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్రంతో కుమ్మక్కై విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి విడదల రజిని ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు సిఎం చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, ఉరి బిగించే పని చేస్తున్నారని విమర్శించారు. సిఐఐ సదస్సులో వైట్ ఎలిఫెంట్ వ్యాఖ్యల వెనుక అర్థం అదేనని పేర్కొన్నారు. ప్రైవేటీకరణకు అనుకూలమని చంద్రబాబు సంకేతాలు ఇస్తున్నారని వివరించారు. జగన్ వల్లే గత ఐదేళ్ల ప్లాంటు ప్రైవేటీకరణ ఆగిందని పేర్కొన్నారు. తాము ప్రైవేటీకరణకు వ్యతిరేకమన్నారు. ఇదే విషయాన్ని కేంద్రానికి, ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రూపంలో ఇచ్చామని చెప్పారు. ప్లాంటును కాపాడే మార్గాలను సూచిస్తూ మోడీకి లేఖ కూడా రాశామన్నారు. టిడిపి సపోర్టుతో కేంద్రంలో ఎన్డిఏ ఉన్నా.. స్టీల్ ప్లాంటును కనీసం కాపాడే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. ప్లాంటుపై ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ప్లాంటును ప్రైవేటీకరించబోమని ప్రధాని మోడీతో ప్రకటన చేయించాలని రజిని డిమాండ్ చేశారు. రెడ్‌బుక్ పైశాచికత్వానికి వెంకటరెడ్డి అరెస్టు పరాకాష్ట అని మాజీ మంత్రి అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని సిఎం చంద్రబాబు ప్రజల గొంతు నొక్కుతున్నారని విమర్శించారు.

# 'సత్యసాయి'కి ఉరవకొండతో విడదీయరాని బంధం!

● బాబా ధ్యానం చేసిన రాతిగుండుకు మందిరం నిర్మించి పూజలు ● కరిబసవస్వామి పాఠశాలలో 8వ తరగతి చదివిన బాబా ● 14వ యేట ఉరవకొండలో సత్యసాయిగా అవతార ప్రకటన ● సత్యసాయి శత జయంత్యుత్సవం సందర్భంగా 'వార్త' ప్రత్యేక కథనం



సత్యసాయి తన 14వ యేట అవతార ప్రకటన నాటి చిత్రం

ఉరవకొండ, నవంబరు 21 ప్రభాతవార్త: ప్రపంచ దేశాలకు ప్రేమ తత్వాలను చాటుతూ అనేక సేవా కార్యక్రమాల ద్వారా దైవంగా కొలువబడిన భగవాన్ సత్య సాయిబాబాకు ఉరవకొండతో విడదీయరాని బంధం ఉంది. తల్లి దండ్రులు పెట్టిన సత్యనారాయణరాజు పేరుతో పిలువబడి తన 14వ యేట సత్య సాయిబాబాగా ప్రకటించుకుంది ఉరవకొండలోనే. 1926 నవంబర్ 23న జిల్లాలోని పుట్టపర్తిలో పెద వెంకమరాజు, ఈశ్వరాంబ దంపతులకు 4వ సంతానంగా జన్మించిన సత్యనారాయణరాజు దాదాపు యేదాడి పాటు తన విద్యాభ్యాసం ఉరవకొండలోనే సాగించారు. బుక్కపట్నంలోని ఎలిమెంట్రీ పాఠశాలలో చదువుతున్న సత్యనారాయణ రాజు 1943-44 విద్యా సంవత్సరంలో 1-7-1943లో పట్టణంలోని స్థానిక కరిబసవస్వామి బోర్డు ఉన్నత పాఠశాలలో 8వ తరగతిలో అడ్మిషన్ (సంఖ్య: 422) పొందారు. పాఠశాలలో పండితుడిగా పనిచేస్తున్న సోదరుడు శేషమరాజు వద్ద ఉండి ఆయన విద్యాభ్యాసం కొనసాగించారు. ఆసమయంలోనే మౌనంగా ఉండటం, తనకు ఇష్టమైనప్పుడు పాఠశాలకు సమీపంలోని అబ్కారి ఇన్‌స్పెక్టర్ బంగళా ఆవరణంలోని పెద్ద రాతి గుండుపై కూర్చునేవారని చెబుతారు. 1940 అక్టోబర్ 20న పాఠశాలకు వెళ్లిన ఆయన తిరిగి వస్తూ ఇంటి వద్దకు రాగానే తన చేతిలోని పుస్తకాల సంచిని ఇంటిలోపలికి విసిరేసి "మాయ వీడినది, నేను సత్యనారాయణుడను కాను సత్యసాయి బాబాను నేను నా కర్తవ్యాన్ని నిర్వహించాల్సి వుంది..నన్ను నా భక్తులు పిలుస్తున్నారు.. నేను వెళ్తున్నానంటూ" వెళ్లి అబ్కారి ఇన్‌స్పెక్టర్ బంగళా ఆవరణలోని రాతి గుండుపై కూర్చుండిపోయారు. 14 సంవత్సరాల బాలుడు ఈవిధంగా మాట్లాడటం చూసి శేషమరాజు భార్య ఆశ్చర్యం చెంది వారించేందుకు యత్నించారు. అయితే ఆయన ఎంతవారించినా వినకుండా వెళ్లి రాతి గుండుపై ధ్యానంలో మునిగిపోయారు. భవ బంధాలు వీడి తన భక్తుల కోసం నిర్వహించాల్సిన కర్తవ్యం కోసం వెళ్తున్నానని వెళ్లిన ఆయన విషయం ఉరవకొండ ప్రజలకు తెలిసి భక్తులు మెల్ల మెల్లగా ఆయన కూర్చున్న స్థానం వద్దకు చేరుకోసాగారు. మానవజాతిని అసత్యం వైపు నుండి సత్యంవైపుకు, చీకటి నుండి వెలుగువైపుకు నడిపించే గురుచరణములను పూజించి దుర్భరమైన సంసార సాగరాన్ని దాటడానికి ప్రయత్నించడని ప్రభోదిస్తూ తొలిసారిగా 'మానస భజరే గురు చరణం' అన్న భజన గీతాన్ని భక్తులతో ఆలపింప చేశారని చెబుతారు.

సత్యనారాయణరాజు ఇంటి నుండి వెళ్లిపోయి అవతార ప్రకటన చేసిన విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు ఉరవకొండకు చేరుకొని బాబాను ఒప్పించి పుట్టపర్తికు పిలుచుకెళ్లారు. నాటి నుండి సత్యసాయి మహానిర్యాణం పొందే వరకు ఒక్కసారి కూడా ఉరవకొండకు రాకపోవడం విశేషం. బాబా నివశించిన ఇళ్లు పూర్తిగా శిధిలమైపోగా కొన్నేళ్ల క్రితం పునఃనిర్మించారు. బాబా ధ్యానం చేసిన గుండుకు మందిరం నిర్మించి బాల సాయిబాబా విగ్రహాన్ని కొలువుదీర్చి నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో భజన మందిరాన్ని ఏర్పాటుచేసి భజనలు కొనసాగిస్తున్నారు.



# నేడే సత్యసాయి వర్సిటీ 44వ స్నాతకోత్సవం

పుట్టపర్తి రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త: సత్యసాయి శతజయంతి ఉత్సవాలలో భాగంగా నేడు శ్రీ సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ 44వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో సాయంత్రం 04:00 గంటలకు జరుగనుంది. ఈ స్నాతకోత్సవంలో ఏపీజే అబ్దుల్ కలాం గోల్డ్ మెడల్, గురుగుల రామకృష్ణారావు గోల్డ్ మెడల్, ఆర్‌వి జానకి రామయ్య గోల్డ్ మెడల్, మొదలగు విశిష్ట గోల్డ్ మెడల్‌లను విద్యార్థులకు అందించనున్నారు. ఈ స్నాతకోత్సవంలో 20 బంగారు పతకాలను. 18 పి.హెచ్.డి పట్టాలను, 526 డిగ్రీ పట్టాలను విద్యార్థులకు అందజేయనున్నారు. ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ పాల్గొంటారు. ఆయన మధ్యాహ్నం 03:45 నిమిషాలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుండి 03:50 నిమిషాలకు ప్రశాంతి నిలయంలో సత్య సాయి మహా సమాధిని దర్శించుకుని, 4 గంటలకు స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ప్రసంగించనున్నారు. అనంతరం సాయి కుల్వంత్ సభ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# 'వ్యర్థాల' విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లలో యూనిట్ ధర ఖరారు

విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో విజయవాడ, తిరుపతిలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లలో యూనిట్ విద్యుత్తు ధరను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. రోజూ 12 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల తిరుపతి ప్లాంట్‌లో యూనిట్ ధర రూ.7.95గా నిర్ణయించారు. 15 మెగావాట్ల సామర్థ్యం గల విజయవాడ ప్లాంట్‌లో యూనిట్ ధర రూ.7.50గా నిర్ణయిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

22-11P□g7 GNY 11 GNT_22-11P□g7 GNY.qxd 22/Nov/25 12:52 AM Page 1




మహిళాభక్తులకు గాజులు పంచుతున్న దృశ్యం

# దుర్గమ్మ ఆలయంలో భవానీ దీక్షధారణ

**- మహిళా భక్తులకు గాజుల పంపిణీ**

ఇంద్రకీలాద్రి, నవంబరు 21 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో భవానీ దీక్షధారణలు శుక్రవారం ప్రారంభమైనాయి, ఇఒ వికె శీనా నాయక్ ఈ సందర్భంగా మాలధారణకు వచ్చిన భక్తులతో ముచ్చటించారు. ఈనెల 25 వరకు శ్రీభవానీ దీక్షలకు మాలధారణలు కొనసాగుతాయన్నారు. దుర్గమ్మవారి మహిళా భక్తులకు శుక్రవారం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ పాల్గొని గాజుల పంపిణీ ప్రారంభించారు. దుర్గమ్మ ఆలయంలో నలుగురు సెక్యూరిటీ సిబ్బంది వ్యక్తిగత విభేధాలతో ఆలయానికి చెడ్డపేరు తెస్తున్నారని వారిని విధుల నుండి తొలగించాలని ఇఒ ఆఫీసర్లకు ఆదేశాలిచ్చారు.

ఇఒ వికె శీనా నాయక్ శుక్రవారం ఘాట్‌రోడ్డు వద్ద ఆకస్మిక తనిఖీ చేశారు. వాహన నియంత్రణ, భక్తుల రద్దీని బట్టి నియంత్రించాలని ఆదేశాలిచ్చారు. ఓం టర్నింగ్ వద్ద వున్న విజయ కూల్‌డ్రింక్ షాప్, క్లోక్‌రూంలను వేరోచోటుకు తరలించాలని ఆదేశాలిచ్చారు. ద్విచక్రవాహనాల పార్కింగ్ క్రమబద్దీకరణకు మార్కింగ్ చేయాలన్నారు. వివిఐపి ల కార్లు కోసం ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. ఓం టర్నింగ్ వద్ద విఐపిల ఫిల్టరింగ్‌కోసం కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేయాలని, 40 మంది భక్తులు కూర్చునేందుకు వీలుగా రిసెప్షన్ వద్ద ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.


అధికారులకు ఆదేశాలిస్తున్న ఇఒ

# కార్మికుల సంక్షేమానికి ప్రధాని మోడీ కృషి

విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల సంక్షేమానికి ప్రధాని నరేంద్రమోడీ చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కొనియాడారు. కార్మికుల సంక్షేమాన్ని మరింత బలపరుస్తూ 29 పాత కార్మిక చట్టాల స్థానంలో 4శ్రమ స్మృతులు శుక్రవారం నుండి అమలులోకి వచ్చాయని ఆయన శుక్రవారం ఒప్రకటనలో తెలిపారు. కార్మికులకు సమయానికి కనీస వేతనం గ్యారెంటి, యువతకు నియామక పత్రం గ్యారెంటి, మహిళలకు సమాన వేతనం ఇస్తూ వారికి తగిన గౌరవం దక్కేలా మోడి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా 40కోట్ల మంది శ్రామికులకు సామాజిక భద్రత కల్పిస్తూ మోడి చారిత్రక నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు.

# కల్తీ నెయ్యి బాగోతం!

- 'సిట్'కే అంతుజిక్కని పరస్పర విరుద్ధ వాంగ్మూలాలు
- 'బోర్డు'నే సర్వస్వం: మాజీ ఇఒ ధర్మారెడ్డి
- అధికారులే నిర్ణయిస్తారన్న మాజీ చైర్మన్ వైవి

తిరుపతి, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా, వినియోగించారనే ఆరోపణల కేసు విచారణలో సిబిఐ సిట్ అధికారులకు దిమ్మతిరిగే సమాధానాలు రావడం ఆశ్చర్యంకలిగిస్తోంది. గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వ ఆధ్వర్యంలోని వైసిపి బోర్డు పెద్దలు, అధికారులు కలసి నెయ్యిటెండర్ల కేటాయింపుల నుండి పాల్గొన్న నిర్వాహకులు, కాంట్రాక్టర్లు మొత్తం అక్రమాలకు అవినీతికి పాల్పడ్డారనేది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలతో 2024లో రాష్ట్రంలో ఏర్పాటైన టిడిపి కూటమి ప్రభుత్వం కల్తీనెయ్యి సరఫరాలో కీలక పాత్రధారులు, సూత్రధారుల వ్యవహారం నిగ్గుతేల్చేందుకు సిద్ధమైంది. ఈ కేసును తొలుతరాష్ట్ర పోలీసు శాఖ లోని ఐజి స్థాయి అధికారి నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటుచేసింది. అయితే ఆ సిట్ రాజకీయకోణంలో పనిచేస్తుందని మాజీ టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దాంతో రాష్ట్రపోలీస్ సిట్‌ను రద్దుచేసి ఆ స్థానంలో గత ఏడాది నవంబర్/డిసెంబర్‌లో సిబిఐ అధికారులు, రాష్ట్రస్థాయి ఐజి హోదా అధికారులతో సిట్‌ను నియమించింది. ఈ సిట్ అధికారుల బృందం వరుసగా 2020వ సంవత్సరం నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరాకు టెండర్లలో పాల్గొన్న డెయిరీల యాజ మాన్యం, నిర్వాహకులు, కాంట్రాక్టర్లు, ఆ తరువాత నెయ్యిని ఎక్కడ నుండి సరఫరా చేశారు, ఎన్ని డెయిరీలు ఎంత మొత్తంలో అనే కీలక సమాచారం సేకరించింది. సిట్ అధికారులు దర్యాప్తులో విస్తుబోయే విషయాలు వెలుగు చూశాయి. తిరుపతి అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లోని పాత ఎస్వీబిసి కార్యాలయం కేంద్రంగా సిట్ బృందం నిమగ్నమై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించింది. లడ్డూల తయారీలో వినియోగిస్తున్న నెయ్యిలో పలు నూనెలు కల్తీచేసి సరఫరా చేశారనేది తేల్చారు. కల్తీనెయ్యిని పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కు పంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు పాత్రపై నివేదికలు తయారుచేశారు. ఆ నివేదికల ఆధారంగా తమిళనాడు ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరాదారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబా డైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒ అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలతో బాటు మరో 20మంది వరకు నిందితులను అరెస్టుచేసింది. అంతేగాక ఇటీవల కల్తీరసాయనాలు సరఫరా చేసి ప్రధాన కాంట్రాక్టర్ అజయ్ కుమార్, మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి పాత పిఎ చిన్న అప్పన్నను అరెస్ట్ చేసింది. వీరందరి నుండి రాబట్టిన రిమాండ్ రిపోర్టు ఆధారంగా పదిరోజుల క్రిందట సిట్ అధికారులు టిటిడిలో కీలకంగా వ్యవహ రించిన మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిని రెండురోజులు పాటు పూర్తిస్థాయిలో విచారణ చేసింది. ఆయన టిటిడిలో అధికారుల పాత్ర నామమాత్రమేనని, టిటిడి పాలకమండలి సర్వస్వం...కీలకమని సిట్‌కు సమాచారం ఇచ్చారు. బోర్డు తీసుకున్న నిర్ణయాలను అమలుచేయడం అధికా రుల బాధ్యత అని కూడా సిట్‌కు వెల్లడించినట్లు తెలిసింది. దీంతో ధర్మారెడ్డిని విచారణచేసి రాబట్టిన సమాచారం మేరకు గురువారం హైదరాబాద్‌లోని సుబ్బారెడ్డి ఇంటి కెళ్ళిన సిట్ అధికారుల బృందం దాదాపు ఆరుగంటలపైగా విచారణ చేపట్టింది. టిటిడిలో అధికారులు చేసిన సూచనలు, విష యాలకు బోర్డు కేవలం నామమాత్రపు ఆమోదం తెలిపి తదుపరి పూర్తిస్థాయి పర్యవేక్షణ, పరిశీలన బాధ్యతలు అధికారులదేనని సిట్‌కు తెలియజేసినట్లు తెలిసింది. దేవుని చెంత సేవకులుగా, నిజాయితీగా టిటిడి ఆదాయాన్ని కాపాడటంలో బోర్డు పాలన ఉంటుందేగానీ ఆదాయం దుర్వినియోగం చేసే పనులు చేపట్ట దనే విషయాలు వెల్లడించారనేది ఇప్పుడు సిట్ అధికారులకు అందిన సమాచారం. ఇప్పుడు సిట్ అధికారులు తదుపరి ఎలాంటి చర్యలకు ఉపక్రమించనున్నారో.. రానున్న రోజుల్లో ఎవరినీ మళ్ళీ విచారణకు పిలుస్తారనేది మాత్రం సంచలనమే. కల్తీనెయ్యి సరఫరాలో మరీ ఇలా ఇద్దరు కీలక వ్యక్తులు పరస్పరం విరుద్ధ సమాధానాలు ఇవ్వడం మాత్రం సిట్‌ను విస్తుగొలిపిస్తోంది. చిన్న అప్పన్న 2018 తరువాత తనకు సంబంధంలేదని, అతనిని తాను కలవలేదని కూడా సుబ్బారెడ్డి చెప్పడం విశేషం. మరీ కల్తీనెయ్యి తతంగం మొత్తం ఎవరి నేతృత్వంలో సాగిందనేది, కల్తీనెయ్యికి సూత్రధారులు ఎవర నేది తేల్చాల్సిన కీలక అంశం. టిటిడి మాజీ అధికారి, అప్పటి కొనుగోళ్ళ కమి టీ, పోటు అధికారులపై చర్యలకు సిట్ ముందుకు వెళ్ళనుందనేది తెలుస్తోంది.

## సంపూర్ణ పారిశుద్ధ్యానికి చర్యలు తీసుకోవాలి

**వేమూరు నవంబరు 21 (ప్రభాతవార్త) :** గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్య అమలుకు గ్రామ పంచాయితీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రవికుమార్ తెలియజేశారు. శుక్రవారం వేమూరు పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి సిబ్బందితో పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలుపై చర్చించారు. ఈ సంద ర్భంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలకు తీసుకుంటున్న చర్యలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రభుత్వ ఆదేశాల సారం సర్వేలను త్వరలో పూర్తి చేయాలని సిబ్బందికి వివరించారు. ఆయనతో పాటు డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు, పంచాయితీ ఇన్‌చార్జి కార్యదర్శి నవరాణి సిబ్బంది ఉన్నారు.



## ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి

వేమూరు నవంబరు 21 (ప్రభాతవార్త) : ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యం సేకరించేందుకు కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యం సేకరించేందుకు కొనుగోలు కేంద్ర సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తహాశీల్దార్ సుశీల తెలియజేశారు. శుక్రవారం వేమూరు మార్కెట్ యార్డులో డిసిఎంఎస్ ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోతాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా కొనుగోలు కేంద్ర సిబ్బంది సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు. ఆమెతో పాటు ఏవో ప్రేమ్‌సాగర్, డిసిఎంఎస్ సిబ్బంది ఉన్నారు.



# రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించి న్యాయ చేస్తాం

**పురపాలక శాఖ మంత్రి నారాయణ**

విజయవాడ, నవంబరు 21 పభాతవార్త ప్రతినిధి: రైతులకు ఏ సమస్య ఉన్న సీఆర్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటాం. లంక భూములకు ఎన్జీటీ అనుమతులు ఇవ్వాలి. ఒకరిద్దరు రైతులు తమ కోరుకున్న చోటే ఫ్లాట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఏ ఒక్కరికి ప్లాట్లు కేటాయించే అవకాశం లేదు.రైతులకు ఇచ్చిన హామీలన్నీ 100 పూర్తి చేస్తామని మరోసారి స్పష్టం చేశారు మంత్రి నారాయణ. రైతులతో ఎవరు అవహేళనగా మాట్లాడలేదని, రైతులకు ఏ సమస్య ఉన్న రాజధాని లోని సి ఆర్ డి ఏ కార్యాలయంలో ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని మంత్రి నారాయణ తెలిపారు.. ఈరోజు ఉదయం రాజధాని గ్రామాలైన వెంకటపాలెం, ఉద్దండరాయినిపాలెం గ్రామాలలో పర్యటించి అమరావతిలో సిటీస్ ప్రాజెక్ట్ ద్వారా చేపట్టిన ఈ హెల్త్ సెంటర్స్, అంగన్వాడీ కేంద్రాల, స్కూల్ ను పరిశీలించారు.. నిర్మాణం జరుగుతున్నా 15 అంగన్వాడీ భవనాలు, 14 పీహెచ్సీ భవనాలు, 14 స్కూల్, ఒక మల్టీ పర్పస్ స్మశాన వాటిక నిర్మాణం, మౌలిక సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.. వీటి ద్వారా రాజధాని గ్రామాలలో నాణ్యమైన విద్య వైద్య సదుపాయాలు కలగనున్నాయి. వీలైనంత త్వరగా మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గ్రామ కంఠాలు, జరీబు భూములు జరీబు, లంక భూములు సమస్యలపై ప్రతిరోజు అధికారులతో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. లంక భూములకు ఎన్జీటీ అనుమతులు ఇవ్వడం లేదని, ఒకరిద్దరు రైతులు తమకు కోరుకున్న చోటా ఫ్లాట్స్ కావాలని డిమాండ్ చేస్తున్నారని, నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కడ రిటర్న్ బుల్ ఫ్లాట్స్ ఇచ్చే అవకాశం లేదనిలేదని మంత్రి నారాయణ తెలియజేశారు. రాజధాని రైతులకు ఇచ్చిన ప్లాట్‌లలో మౌలిక సదుపాయిల పనులు వేగంగా జరుగుతున్నాయని, రాజధానిలో మొత్తం 29,421 మంది రైతులకు 61,433 ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇంకా కేవలం 2,270 మంది రైతులకు 7,988 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, ప్రతిరోజు 30 నుంచి 40 రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయని వివరించారు. గత 21 రోజుల్లో 231 మందికి 443 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తి చేసామని తెలిపారు. మొత్తం30,635 మంది రైతులలో 29,644 మందికి ప్లాట్లు కేటాయింపు పూర్తయిందని తెలిపారు. ఇంకా 991 మంది రైతులకు మాత్రమే ప్లాట్లు కేటాయించాల్సి ఉందని వివరించారు. కోర్టు కేసులు, కుటుంబ తగాదాలు కారణంగా ప్లాట్ల కేటాయింపు, పెండింగ్లో ఉన్నాయని అన్నారు.ఒకరిద్దరు రైతులు అనవసరంగా సోషల్ మీడియాలో రకరకాల పోస్ట్ పెడుతున్నారని, రైతుల ఎవరికీ అన్యాయం జరగదని రైతులకు ఏ సమస్య ఉన్న పరిష్కారం చూపిస్తామని మూడు సంవత్సరాల రాజధాని పూర్తి చేసి తీరుతామని మరోసారి మంత్రి నారాయణ స్పష్టం చేశారు.



# రైతుల ధాన్యం విక్రయాలకు వాట్సప్ సేవలు

- 7337359375 నంబరుకు హాయ్ అని పంపాలి
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: రైతులు ధాన్యం విక్రయించేందుకు వాట్సప్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరులో ధాన్యం రైతులతో మాట్లాడిన తర్వాత గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు. 7337359375 నంబరుతో సేవలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ధాన్యం అమ్మదల్చిన రైతులు వాట్సప్ నెంబరుకు హాయ్ అనే మెసేజ్ పంపగానే ఏఐ ద్వారా ప్రత్యేక వాయిస్‌తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని చెప్పారు. రైతు తన ఆధార్ నంబరు నమోదు చేశాక పేరును ధృవీకరించాలి. తర్వాత ధాన్యం అమ్మదల్చిన తేదీకి మూడు ఆప్షన్లు ఇస్తుంది. ఏదో ఒక తేదీని సమయాని న్ని నిర్ణయించుకోవాలి. తర్వాత ధాన్యం రకం నమోదు చేశాక ఎన్ని బస్తాలు అమ్ముతారో నమోదు చేయాలి. తర్వాత ఓ మెసేజ్ ద్వారా రైతులకు ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు కూపన్ కోడ్ వస్తుంది. దీంతో రైతు తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్ళి సులభంగా ధాన్యాన్ని అమ్మవచ్చని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ఈ ఏడాది 51 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి మనోహర్ చెపా ్పరు. చిర్రావూరులో రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించాక...రైతుల వద్ద ఉన్న ధాన్యం నాణ్యతను చూశారు. 4వేల రైతు సేవాకేంద్రాలతో పాటు 3వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు రూ.680 కోట్ల విలువైన ధాన్యం కొన్నామని, కొన్న రోజే రైతుల ఖాతాలకు నగదు జమచేసినట్లు చెప్పారు. తేమ శాతం పేరిట మిల్లర్లు ఇబ్బందులు సృష్టిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు.తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి బాదరబందీ లేకుండా అమ్ముకోవచ్చు. ప్రతి ఆప్షన్ కేవలం ఒక క్లిక్ తో రైతు సులభంగా స్లాట్ బుక్ చేసుకునే విధంగా వాట్సప్ ఆప్షన్లు అందరికీ అర్ధమయ్యే రీతిలో ఇవ్వడం విశేషం. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటలకు గంటలు రైతులు వేచి ఉండటం... ధాన్యాన్ని ఎప్పుడు కొంటారా అని కొనుగోలు కేంద్రాల వద్ద బతిమిలాడుకోవడం వంటి విషయాలకు చెక్ పెడుతూ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుంటూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానం తరహాలో ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ చేస్తోంది మా కూటమి ప్రభుత్వం. ఇది రైతులకు మేలు చేసే ప్రభుత్వం. వారి ఇబ్బందులను గ్రహించి సాంకేతికత వినియోగించి ధాన్యం కొనుగోలు సరళతరం చేశాము. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ కింద ఈ సేవలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.



# నేరాల నియంత్రణలో ఎపి టాప్

- ఉగ్రవాదులు, తీవ్రవాదుల అణిచివేతలో దేశంలోనే ప్రథమ స్థానం
- డిజిపి హరీష్‌కుమార్ గుప్తా వెల్లడి

విజయవాడ, నవంబర్ 21,ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వృత్తిపరంగా అన్నిరంగాలలోనూ నేర నిరోధక విభాగంలో, అరాచకశక్తుల పీచుమణచడంలో, ఉగ్రవాదులు, తీవ్రవాదుల అణిచివేతలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థ నిఘా విభాగంలో ఎప్పటినుంచో దేశంలోనే అగ్రగామిగా కొనసాగుతూ అనేక రాష్ట్రాలకు ఈ విషయంలో మార్గదర్శకంగా ఉన్న విషయం జగద్విదితమే. అయితే కొన్ని, సామాజిక మాధ్యమాల్లో రాజకీయ దురుద్దేశంతో ఆంధ్రప్రదేశ్ పోలీసుల గొప్పదనాన్ని, సాధించిన ఘనతను శ్లాఘించలేక కుట్రపూరితమైన ఉద్దేశంతో... తప్పుడు కథనాలను ప్రచారం చేస్తూ... పోలీస్ ఫోర్స్ యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని, ప్రజలలో భయము, అభద్రతా, అపనమ్మకం కలిగించాలనే రాజకీయపరంగా కొందరికి లబ్ధిపొందాలనే చెడు ఉద్దేశంతో తప్పుడు కథనాలను వండి వార్చుతున్నాయి. కొత్తగా వచ్చిన చట్టాలు అమలులో ఏపీ పోలీస్ శాఖ అన్ని విభాగాలలో ముందంజలో ఉంది. ఈ కొత్త చట్టాల అమలు విషయంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, హోం మంత్రి ఎప్పటికప్పుడూ సమీక్షి స్తూ మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. కానీ జాతీయ నేర విభాగ సంస్థలో సాంకేతికపరమైన సమస్యలతో మనం అందించిన సమాచారాన్ని వారు అప్డేట్ చేయకపోవడం వలన అది ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఈ విభాగంలో వెనుకబడి ఉన్నదనే అసత్య ప్రచారం చేస్తున్నారు. ఈ విషయం పోలీస్ శాఖ దృష్టికి రాగానే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కొన్ని పత్రికలు, సోషల్ మీడియా విభాగాలు సాంకేతికపరమైన లోపాలతో సమాచారం అప్డేట్ చేయకపోవడాన్ని పోలీస్ శాఖ యొక్క వైఫల్యంగా అభివర్ణిస్తూ... సరిగా పనిచేయడం లేదని ప్రచారం చేస్తూ వారి వారి దురుద్దేశాలను బైట పెట్టకుంటూ ప్రజలలో పోలీసులపై ఉన్న నమ్మకాన్ని, గుర్తింపును దెబ్బతీయాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తూ... ఈ తప్పుడు కథనాలను ప్రచారం చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తీవ్రంగా ఖండిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ యొక్క స్థానం ఎందుకు కింద ఉన్నదో అని విచారణ చేయకుండా... పోలీస్ శాఖ నుంచి వివరణ కోరకుండా దురుద్దేశపూర్వకంగా ఈ తప్పుడు ప్రచారాలను చేయడాన్ని పోలీస్ శాఖ తీవ్రంగా ఖండిస్తూ ఈ ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ కొత్త చట్టాల అమలులో ఏపీ పోలీస్ శాఖ ఎప్పుడూ ముందంజలోనే ఉంది. ఇందుమూలంగా సామాన్య ప్రజలు, విజ్ఞులు, విజ్ఞానవంతులు, మేధావులు ఇటువంటి తప్పుడు ప్రచారాన్ని ఖండించి పోలీస్ శాఖకు ఎప్పటివలనే వాళ్ల సహాయ, సహకారాలు అందిస్తూ.. ప్రజలకు మరింత సేవ చేయడానికి సహకరించవలసిందిగా ఏపీ పోలీస్ అభ్యర్థిస్తుంది. భవిష్యత్తులో కూడా పోలీస్ శాఖ దేశంలోనే మొట్ట మొదటి స్థానంలో కొనసాగేటట్టు సహకరించాలని అన్నివర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. పోలీస్ శాఖ పై దురుద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టప్రకారం చర్యలుంటాయని, అటువంటి పనులు భవిష్యత్తులో చేయవద్దని వారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాము. ఇటువంటి తప్పుడు ప్రచారాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించటం జరిగింది.



## 32వ వార్డులో సీసీ రోడ్డు ప్రారంభించిన చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ,నవంబర్21,ప్రభాతవార్త:** సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో పరుగులు తీస్తోందని చీఫ్‌విఫ్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 32వ వార్డు నందు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో వార్డులో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి వార్డులోని ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. రూ.2.49కోట్లతో 31,32 వార్డుల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ,త్రాగునీటి పైపులైన్లు వంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్, 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పల్నాటి వీరుల ఉత్సవాలు

**వినుకొండ,నవంబర్21,ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గం కారంపూడిలో జరుగుతున్న పల్నాటి వీరుల ఉత్సవాల్లో చీఫ్‌విప్,వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరుల ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఎడ్ల పందేల పోటీలను జీ.వీ ప్రారంభించారు. ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మారెడ్డి,చదలవాడ అరవింద్‌బాబుతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



## భక్తిశ్రద్ధలతో కార్తీకమాసం 'పోలిస్వర్గం'

**వినుకొండ,నవంబర్21,ప్రభాతవార్త:** కార్తీక మాసం ముగింపు సందర్భంగా స్థానిక శ్రీనివాసనగర్ వద్ద గల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నందు తెల్లవారుజామున పోలిస్వర్గం కోనేరు ఏర్పాటు చేశారు. మహిళా భక్తులు వేకువజామున ఆలయానికి చేరుకొని పూజలు చేసిన అత్యంత భక్తిశ్రద్ధలతో పోలిస్వర్గం కోనేరులో దీపాలు విడిచారు. ఆలయ కమిటీ బృందం రెడ్డి బంగారయ్య,అచ్యుత కృష్ణ సుబ్బారావు,కాళ్ళ రామకోటేశ్వరరావు,మోటమర్రి నాగేశ్వరరావు,రామడుగు కోటేశ్వరరావు,వెంకటప్రసాదరావు,మాదాల అనిల్,చితిరాల పుల్లారావు,జీ.వీ మాధవరావు తదితరులు పాల్గొని భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అలాగే స్థానిక బోసుబొమ్మ సెంటర్ నందు గల శిరిడిసాయిబాబా మందిరం నందు పోలిస్వర్గం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.



## మద్యం దుకాణాల్లో డెకాయ్ ఆపరేషన్

**ఈపూరు,నవంబర్21,ప్రభాతవార్త:** ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వెల్లటూరు,బొల్లాపల్లి,రేమిడిచర్ల గ్రామాల్లోని మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేశారు. డెకాయ్ ఆపరేషన్‌లో భాగంగా మద్యం కొనుగోలుదారులతో మాట్లాడి ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు జరుగుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. క్యూఆర్ స్కాన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం కేసులోని ఏడుగురు నిందితులను బొల్లాపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



## దాసును మర్యాదపూర్వకంగా కలిసిన యోహాను

**క్రోసూరు, నవంబర్ 21 ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం దుగ్గిరాల గ్రామంలో పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు, కళాతపస్వి డాక్టర్ పెద్దిటి యోహాను నివాసంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానరబుల్ చైర్మన్ "ప్రజాసేవ రత్న" గార్లపాటి దాసు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సమాజ హితానికి, సేవా కార్యక్రమాలకు సంబంధించిన పలు విషయాలను ఇద్దరూ చర్చించారు. అనంతరం డాక్టర్ పెద్దిటి యోహాను,గార్లపాటి దాసుకు "మహాకవి జాషువా కవితా వైభవం" (జాతీయ స్థాయి శతాధిక కవుల కవితా సంకలనం) పుస్తకాన్ని ఆప్యాయంగా బహుమతిగా అందజేశారు.



## ఛలో కలెక్టరేట్...కు అనుమతి కోరిన సిఆర్పీలు

**పెదకూరపాడు, నవంబర్ 21, ప్రభాతవార్త.** మండలంలో విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష సిబ్బంది వారి హక్కుల సాధనకై నవంబర్ 24, డిసెంబర్ 10 తేదీన చలో కలెక్టర్ కార్యాలయం చేపట్టామని ఎంఈఓ ఏ కుల ప్రసాదరావు కు వినతి అందించారు.రాష్ట్ర వ్యాప్త నిరసన కార్య క్రమంలో పాల్గొనుటకు సామూహిక సెలవు కొరకు పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారులకు నోటీసులు అందించమని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు శివా జయప్రకాష్ తెలిపారు . సీఆర్పీలు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# నేడే సౌతాఫ్రికాతో కీలక పోరు

## రిషబ్ కెప్టెన్సీలో ఆరుగురు స్పెషలిస్ట్‌లు

### చావోరేవో తేల్చుకోనున్న టీమిండియా





**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో చావోరేవో తేల్చుకునేందుకు టీమిండియా సిద్ధమైంది. సిరీస్‌లో 0-1 తేడాతో వెనుకబడిన భారత జట్టు గౌహతిలోని బర్సపారా క్రికెట్ స్టేడియంలో రెండో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ టీమిండియాకు డూ ఆర్ డై మ్యాచ్ అవుతుంది. సిరీస్‌ను కాపాడుకోవాలంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ మ్యాచ్ గెలవాల్సిందే. ఈ నెల 22 నుండి మొదలయ్యే ఈ రెంటో టెస్టు మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్‌ను 1-1తో సమం చేయాలని రిషబ్ పంత్ కెప్టెన్సీలోని టీమిండియా పట్టుదలతో ఉంది. ఇక భారత్ దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగే ఈ రెండో టెస్టు ప్రత్యేకంగా నిలవనుంది. ఈశాన్య ప్రాంతంలో సూర్యోదయం త్వరగా ఉండటంతో ఆట ప్రారంభ సమయం, విరామాలు మారనున్నాయి. ఉదయం 9 గంటలకే తొలి బంతి పడనుంది. చలికాలంలో సూర్యకాంతి త్వరగా తగ్గిపోవడంతో రోజుకు 90 ఓవర్లు పూర్తి చేయడానికి బిసిసిఐ ఈ మార్పులు చేసింది. ఇది భారత టెస్టు క్రికెట్‌లో ఇలాంటి షెడ్యూల్‌తో మ్యాచ్ జరగడం కూడా మొదటిసారి. కాగా ఈ సిరీస్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పి కారణంగా దీనికి దూరంగా ఉన్నాడు. శుభ్‌మన్ స్థానంలో రిషబ్ పంత్‌ను తాత్కాలిక కెప్టెన్‌గా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) నియమించింది. అయితే తుది జట్టులో గిల్ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారన్నది మాత్రం ప్రశ్నార్థ కంగా మిగిలింది. మరోపక్క ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంపిక చేయడంలో గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు మేనేజ్‌మెంట్‌కు కొన్ని ముఖ్యమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో సాయి సుదర్శన్ లేదా నితీష్ కుమార్‌లలో ఒకరికి అవకాశం దక్కవచ్చు. అదనపు స్పిన్నర్ అక్షర్ పటేల్‌ను బెంచ్‌కే పరిమితం చేసే అవకాశం ఉంది. మ్యాచ్‌కు ముందు జరిగిన నెట్ ప్రాక్టీస్‌లో కేఎల్ రాహుల్,యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ మాత్రమే పాల్గొన్నారు.గిల్ తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుని టెస్ట్‌లో ఆడాలనుకున్నప్పటికీ, జట్టు యాజమాన్యం అతని భవిష్యత్తును దృష్టిలోఉంచుకుని ఎటువంటిరిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేదు.

ఈ మ్యాచ్‌లో ఆరుగురు స్పెషలిస్టు బ్యాటర్లు, ఇద్దరు సీమర్లు, ముగ్గురు స్పిన్నర్లతో టీమిండియా బరిలోకి దిగబోతోంది. గుహవాటిలో గెలవాలంటే ఇదే సరైన కాంబినేషన్‌గా భావిస్తోంది. దీంతో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను తప్పించే అవకాశాలు ఉన్నాయి. బ్యాటింగ్, బౌలింగ్‌లో వైవిధ్యం కోసం అతడిపై వేటు పడనుంది..

# డెఫ్లింపిక్స్‌లో దీక్షకు మరో స్వర్ణం



**న్యూఢిల్లీ:** డెఫ్లింపిక్స్‌లో దీక్షా డాగర్ వరుసగా రెండో స్వర్ణం గెలుచుకుంది. జపాన్‌లోని టోక్యోలో జరిగిన 25వ సమ్మర్ డెఫ్లింపిక్స్‌లో భారత గోల్ఫ్ క్రీడాకారిణి దీక్ష డాగర్ తన బంగారు పతకాన్ని కాపాడుకోవడం ద్వారా చరిత్ర సృష్టించింది. టోక్యోలోని పార్-72 వాకాసు గోల్ఫ్ లింక్స్‌లో దీక్ష 68, 65, 72 రౌండ్లు సాధించి మహిళల వ్యక్తిగత స్ట్రోక్‌ప్లే పోటీలో 14 స్ట్రోక్ తేడాతో పోడియంను అగ్రస్థానంలో నిలిపింది. 2021 డెఫ్లింపిక్స్‌లో స్వర్ణం మరియు 2017 ఎడిషన్ గేమ్స్‌లో రజతం గెలుచుకున్న దీక్ష, మూడు రోజుల మొత్తం 11అండర్ 205 పాయింట్లను నమోదు చేసింది. ఫ్రాన్స్‌కు చెందిన మార్గాక్స్ రెజో మొత్తం మూడు ఓవర్లలో 219 పాయింట్లతో రెండో స్థానంలోను, కెనడాకు చెందిన ఎరికా డాన్ రివార్డ్ ఐదు ఓవర్లలో 221 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. 24 ఏళ్ల దీక్ష, ప్రపంచవ్యాప్తంగా డెఫ్లింపిక్స్, ఒలింపిక్ క్రీడలలో దేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారిణి. ఆమె టోక్యో 2020 మరియు పారిస్ 2024 ఒలింపిక్స్‌లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించింది. ఆమె స్వదేశీయులు హర్ష్ సింగ్, మూడు రోజుల పాటు 22 ఓవర్ల 238 స్కోరుతో, సోలో 12వ స్థానంలో, విభు త్యాగి 24ఓవర్ల 240 స్కోరుతో 14వ స్థానంలో నిలిచింది.

## మహిళల కబడ్డీ ప్రపంచ కప్..

# సెమీఫైనల్‌కు భారత్

### జర్మనీ 63-22 తేడాతో ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్-2025లో జర్మనీని ఓడించి భారత్ పూల్ ఎ లో అగ్రస్థానంలో నిలిచింది. ఢాకాలోని షహీద్ సుహ్రావర్డీ ఇండోర్ స్టేడియంలో జరిగిన చివరి పూల్ ఎ మ్యాచ్‌లో జర్మనీపై 63-22 తేడాతో ఘన విజయం సాధించిన తర్వాత భారత్ మహిళల కబడ్డీ ప్రపంచ కప్ సెమీఫైనల్‌కు చేరుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్లుగా మూడు ఔటింగ్‌లలో మూడు విజయాలు, +143 పాయింట్ల తేడాతో గ్రూప్ దశను పూర్తి చేసింది. థాయిలాండ్ (65-20), ఉగాండా (72-15) పై సమగ్ర విజయాల తర్వాత, భారత్ జర్మనీపై మరో దృఢమైన ప్రదర్శనను కనబరిచింది. హాఫ్ టైం ముగిసే సమయానికి 329 ఆధిక్యంలో ఉంది. జర్మనీ రక్షణాత్మక లోపాలను సద్వినియోగం చేసుకుని రైడింగ్ యూనిట్ 12 బోనస్ పాయింట్లు సాధించి 48 విజయవంతమైన రైడ్‌లను పూర్తి చేసింది. నిధి శర్మ 15 రైడ్ పాయింట్లతో అత్యుత్తమంగా నిలిచింది, కెప్టెన్ రీతు నేగి సూపర్ రైడ్‌తో సహా 10 పాయింట్లను అందించింది. 25 టాకిల్ పాయింట్లను నమోదు చేసింది. మోహిత్ రాణి ఎనిమిది టాకిల్ పాయింట్లు అందించాడు మరియు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయింది. పూల్ ఎ ముగిసిన తరువాత, భారత్ తొమ్మిది పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది, బంగ్లాదేశ్, థాయిలాండ్, ఉగాండా, జర్మనీ కంటే ముందుంది..

## ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో..

# బంగ్లాదేశ్ 194 రన్స్ భారీ స్కోర్

### ఆట ముగిసేసరికి 53తో టీమిండియా



**న్యూఢిల్లీ:** ఎసిసి మెన్స్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీ-2025లో టీమిండితో జరుగుతున్న మ్యాచ్‌లో బంగ్లాదేశ్ భారీ స్కోర్ చేసింది. దోహా వేదికగా శుక్రవారం తొలి సెమీ ఫైనల్ టాస్ గెలిచిన భారత్ బంగ్లాదేశ్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించింది. ఓపెనర్ హబిబుర్ రెహ్మాన్ సోహన్ (65), ఆఖర్లో మెహ్రాబ్ (48 నాటౌట్) చెలరేగడంతో బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 194 పరుగుల భారీ స్కోర్ చేసింది. బంగ్లా ఇన్నింగ్స్‌ల జిషన్ అలమ్ (14 బంతుల్లో 26, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), జవాద్ అబ్రార్ (13), యాసిర్ అలీ (9 బంతుల్లో 17 నాటౌట్, 2 ఫోర్లు, సిక్స్) ఓ మోస్తరు ఇన్నింగ్స్ ఆడారు. ఆ జట్టు కెప్టెన్ అక్బర్ అలీ 9 పరుగులు, మహిదుల్ ఇస్లాం ఒక పరుగు చేయగా, అబూ హైదర్ డకౌటయ్యాడు. భారత్ బౌలర్లలో విజయకుమార్ వైశాక్ (4-0-51-0) భారీ పరుగులు సమర్పించుకోగా, గుర్‌జప్నీత్ సింగ్ (4-0-39-2), హర్ష దూబే (4-0-22-1), సుయాశ్ శర్మ (4-0-17-1) అద్భుతంగా బౌలింగ్ చేశారు. రమన్‌దీప్ సింగ్ (2-0-29-1), నమన్ ధిర్ (2-0-33-1) పర్వాలేదనిపించాడు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో భారత్ ఓపెనర్లు చెలరేగిపోయారు. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ (38 నాటౌట్), మరో ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (15 నాటౌట్)తో భారీ షాట్లు ఆడుతున్నారు. ఫలితంగా ఆట ముగిసే సమయానికి భారత్ 3.3 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 53 పరుగులు చేసింది.

## ఇండియన్ ఓపెన్ స్క్వాష్..

# సెమీఫైనల్‌కు అనాహత్, జోష్నా





**న్యూఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ స్క్వాష్‌లో అనాహత్ సింగ్, జోష్నా చిన్నప్ప సెమీఫైనల్‌కు చేరుకున్నారు. పిఎస్ఎ కాంస్య టోర్నమెంట్ అయిన డాలీ కాలేజ్ ఎస్సార్‌ఎఫ్ఐ ఇండియన్ ఓపెన్ మహిళల డ్రాలో భారత్ రెండు సెమీఫైనల్ బెర్తులను కైవసం చేసుకుంది. అనాహత్, జోష్నా అద్భుతమైన క్వార్టర్ ఫైనల్ విజయాలు నమోదు చేశారు. టాప్ సీడ్ అనహాత్, జర్మన్ ఎనిమిదో సీడ్ కాటెరినా టైకోవాను 11-5, 11-1, 11-4 తేడాతో ఓడించింది. ఈ టీనేజర్ టైకోవాను ప్రారంభం నుండే పోటీని నియంత్రించింది. రెండవ ఆటలో అనహాత్ తన ప్రత్యర్థికి ఒక పాయింట్ మాత్రమే ఇచ్చింది. చివరి దశల వరకు పూర్తి ఆధిపత్యాన్ని కొనసాగించి సెమీఫైనల్‌కు చేరుకుంది. అనుభవజ్ఞురాలైన జోష్నా చిన్నప్ప కూడా 11-4, 11-6, 11-3 తేడాతో స్పెయిన్‌కు చెందిన సోఫియా మాటియోస్‌ను ఓడించి ముందుకు సాగింది. మొదటి గేమ్‌లో ముందుకు సాగి, రెండవ గేమ్‌లో మాటియోస్ నుండి వచ్చిన చిన్న సవాలును ఎదుర్కొని జోష్నా మ్యాచ్‌ను సమర్థవంతంగా ముగించింది. ఇక పురుషుల డ్రాలో భారత్‌కు చెందిన రమిత్ టాండన్ టాప్ సీడ్ యూసఫ్ సోలిమాన్ చేతిలో ఓటమి పాలయ్యాడు. తొలి గేమ్‌లో ఓడిపోయిన తర్వాత టాండన్ కోలుకుని తరువాతి రెండు గేమ్‌లను 2-1తో ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. అయితే, నాల్గవ గేమ్‌లో సోలిమాన్ తిరిగి ఊపందుకుని పోటీని 11-5తో ముగించాడు. చివరి దశల్లో ఈజిప్టు ప్లేయర్ 11-5, 9-11, 3-11, 11-3, 11-5 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్లో చోటు దక్కించుకున్నాడు.

# వారాంతంలో తప్పని నష్టాలు

## సెన్సెక్స్, నిఫ్టీల్లో అమ్మకాల వెల్లువ

వాణిజ్యం



**ముంబయి, నవంబరు 21:** భారత స్టాక్ మార్కెట్లలో రెండు రోజుల లాభాల తర్వాత మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో దాదాపు అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 400.76 పాయింట్లు క్షీణించి 85,231.92 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 124 పాయింట్లు నష్టపోయి 26,068.15 వద్ద ముగిసింది. అమెరికాలో వ్యవసాయేతర కార్మికడేటా బలంగా ఉండటంతో డిసెంబర్‌లో వడ్డీ రేట్ల కోతపై ఆశలు సన్నగిల్లడం ఆసియా మార్కెట్లపై ప్రభావం చూపింది. రూపాయి బలహీనపడటం, మ్యానుఫ్యాక్చరింగ్ పీఎంఐ గణాంకాలు నిరాశపరచడం కూడా నష్టాలకు కారణమయ్యాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ మెటల్ సూచీ 2.34 శాతం పడిపోయింది. పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ రంగాలు కూడా 1.43 శాతం, 1.86 శాతం చొప్పున నష్టపోయాయి. అయితే, ఒక్క ఎఫ్‌ఎంసీజీ రంగం మాత్రమే 0.14 శాతం స్వల్ప లాభంతో గ్రీన్ జోన్‌లో ముగిసింది. బ్రాడర్ మార్కెట్‌లో మిడ్ క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా 1 శాతానికి పైగా నష్టపోయాయి. ప్రధాన షేర్లలో మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, ఎం అండ్ ఎం లాభపడగా టాటా స్టీల్, హెచ్‌సీఎల్‌టెక్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ భారీగా నష్టపోయాయి. మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం, నిఫ్టీకి 26,000 25,900 స్థాయిల వద్ద బలమైన మద్దతు లభిస్తోంది. 26,200 పైన స్థిరపడితేనే తదుపరి అప్‌ట్రెండ్ మొదలయ్యే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు.ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ స్మాల్‌క్యాప్‌సూచీలు రెండూ కూడా 1.30శాతంచొప్పున క్షీణించాయి. మొత్తం 1872 కంపెనీలు పెరిగితే 2304 కంపెనీలు క్షీణించాయి. 186 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. ఎంసిఎక్స్‌లో బంగారం ఫ్యూచర్స్ 0.38శాతం పెరిగి 1,23,191కి చేరాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 89.59వద్ద తచ్చాడింది. ఇక కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు జనవరి సెటిల్‌మెంట్‌కు చేసినవి 1.03 సెంట్లు తగ్గి బ్యారల్‌కు 62.35 చొప్పున కొనసాగాయి. వారంతం మార్కెట్‌లో హిందాల్కో 2.81శాతం క్షీణించింది. బిలియన్‌బ్రెన్స్ గారేజ్ వెంచర్స్ గ్రో 0.84శాతంపెరిగింది. ఆర్‌ఎంసి స్విచ్‌గేర్స్ 2.11శాతం పెరిగితే ఇంటర్‌గ్లోబ్‌ఏవియేషన్ ఇండిగో 0.92శాతం పెరిగాయి. రేట్‌గెయిన్ ట్రావెల్ టెక్నాలజీస్ 4.13శాతం క్షీణించాయి. ఎక్సెల్‌సాఫ్ట్ ఐపిఒకు 37.55 రెట్లు కొనుగోళ్లు జరిగాయి. 19న ప్రారంభించినీ ఇష్యూ 21తో ముగిసింది.ఐపిఒ ధరలు రూ.114నుంచి 120గా నిర్ణయించారు. సుదీప్‌ఫార్మాకూడా 1.11రెట్లు ఎక్కువ బిడ్లు దాఖలయ్యాయి. 25వతేదీ బిడ్డింగ్ ముగుస్తుంది. ఐపిఒ ఇష్యూధరలు రూ.563 నుంచి రూ.593గా కంపెనీ నిర్ణయించింది.

# బిట్‌కాయిన్ భారీ పతనం



**ముంబయి, నవంబరు 21:** ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ భారీగా పతనమైంది. అమెరికా ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో డిజిటల్ ఆస్తులలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో, శుక్రవారం బిట్‌కాయిన్ ఈ ఏడాది ఏప్రిల్ తర్వాత అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ట్రేడింగ్ సెషన్‌లో బిట్‌కాయిన్ 7.18 శాతం నష్టపోయి 85,966.75 డాలర్ల వద్దకు చేరింది. దీని మార్కెట్ విలువ 1.71 ట్రిలియన్ డాలర్లుగా ఉండగా, గత 24 గంటల్లో ట్రేడింగ్ వాల్యూమ్ 94 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇదే బాటలో, రెండో అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన ఈథర్ కూడా 7.92 శాతం తగ్గి 2,797.50 డాలర్లకు పడిపోయింది.అమెరికా ఆర్థిక పరిస్థితులపై నెలకొన్న అనిశ్చితి కారణంగానే క్రిప్టో మార్కెట్ పతనమవుతోందని విశ్లేషకులఅంచనా. సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఉద్యోగాల డేటాలో నిరుద్యోగం ఊహించిన దానికంటే ఎక్కువగా నమోదు కావడం ఇన్వెస్టర్లలో ఆందోళన పెంచింది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతపై అనుమానాలు మొదలయ్యాయి. ఫలితంగా, పెట్టుబడిదారులు క్రిప్టో కరెన్సీల వంటి ప్రమాదకర ఆస్తుల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. ఈ వారం మొత్తం బిట్‌కాయిన్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మంగళవారం ఏడు నెలల్లో తొలిసారిగా 90,000 డాలర్ల దిగువకు పడిపోయింది. ఈ తాజా పతనంతో 2025లో సాధించిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. అక్టోబర్‌లో నమోదైన 1,26,000 డాలర్ల గరిష్ట స్థాయి నుంచి బిట్‌కాయిన్ ఇప్పుడు దాదాపు 30 శాతం నష్టపోయింది. అదేవిధంగా, ఈథర్ కూడా ఆగస్టులో ఉన్న 4,955 డాలర్ల గరిష్ఠ స్థాయి నుంచి సుమారు 40 శాతం పతనమైంది.

# ఎస్ఎంఇ ఐపిఒలపై ఇన్వెస్టర్ల ఫోకస్

### ఈవారం మూడు కొత్త ఐపిఒలు రాక..




**ముంబయి, నవంబరు 21:**దలాల్‌స్ట్రీట్‌లోని ప్రైమరీ మార్కెట్ కార్యకలాపాలు అత్యంత రద్దీగా జరిగిన లావాదేవీలు వచ్చేవారంలో కొంతమేర తగ్గవచ్చున్న అంచనాలున్నాయి. ఈనెల 24నుంచి 28వ తేదీవరకూ కొంతమేర స్తబ్దత కనిపించే అవకాశం ఉంది. మెయిన్‌బోర్డు ఐపిఒ ప్లాట్‌ఫామ్‌లో ఇప్పటికే 92 కంపెనీలు ఐపిఒకు వచ్చి దలాల్‌స్ట్రీట్‌లోప్రవేశించాయి. ఇకపై కొతనత ఐపిఒలు వచ్చేవారంలో వచ్చే అవకాశాలు లేవు. అయితే ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌లో మాత్రం కొత్తగా రెండు ఐపిఒలు వస్తున్నాయి. మెయిన్‌బోర్డు ఇన్వెస్టర్లు ప్రధానంగా ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్, సుదీప్ ఫార్మా ఐపిఒలపైనే ఎక్కువ ఫోకస్‌పెంచారు. పరిమిత మెయిన్‌బోర్డు కార్యకలాపాలతో అనే ఎస్ఎంఇ ఆఫర్లు వచ్చేవారంలో రానున్నట్లు అంచనా. అయితే వీటిలో ఎంపిక చేసిన ఇన్వెస్టర్లకు మాత్రమే అవకాశాలున్నాయి. మెయిన్‌బోర్డు ఐపిఒలో ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్, సుదీప్‌ఫార్మాలు రెండూ కూడా 26వ తేదీ ఒకటి, 28వ తేదీ మరో కంపెనీ వస్తోంది. ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీ 500 కోట్లు ఐపిఒద్వారా సమీకరించనున్నది. కేటాయించే విధానాలను 24వ తేదీ ఖరారుచేస్తుంది. ఇక సుదీప్‌ఫార్మాకూడా 895 కోట్ల నిధుల సమీకరణకు ప్రైమరీమార్కెట్లనుంచే సేకరించాలనినిర్ణయించింది. 26వ తేదీ కేటాయింపుల అంశం ఖరారవుతుంది. ఇక ఎస్ఎంఇ ఐపిఒ విభాగంలో గల్లార్డ్ స్టీల్ బిఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌పై 26వ తేదీ లిస్టింగ్‌చేస్తోంది. 37.5 కోట్ల నిధులు సమీకరించేందుకు నిర్ణఇంచింది. ఇన్వెస్టర్లు కొత్తగా వచ్చే మూడు ఎస్ఎంఇ ఆఫర్‌లపైనా ఫోకస్ పెంచారు. మదర్‌న్యూట్రీ ఫుడ్స్, కెకెసిల్క్ మిల్స్, ఎస్ఎస్ఎండి ఆగ్రోటెక్ ఇండియా కంపెనీలు ఐపిఒకు రానున్నాయి. కెకెసిల్క్ మిల్స్ 26వ తేదీనే బిడ్లను ప్రారంభిస్తుంది. ఎస్ఎస్ఎండి ఆగ్రోటెక్ ఇండియా ఇష్యూ మాత్రం 25నుంచి అందుబాటులోకి వస్తుందని స్టాక్ నిపుణులు వెల్లడించారు.

# మార్కెట్లకు ఇన్‌ఫ్రాట్రస్టుల అనుసంధానం

### సెబీ ఛైర్మన్ తుహిన్‌కాంత పాండే



**న్యూఢిల్లీ, నవంబరు 21:**స్టాక్ మార్కెట్లనియంత్రణ సంస్థ సెబీ ఇపుడు కొత్తగా మౌలికవనరుల ట్రస్టులు, మార్కెట్లమధ్య లింక్‌ను మరింతగా పెంచాలనినిర్ణయించింది. రీట్స్ అండ్ ఇన్విట్స్ 2025 సదస్సులో సెబీ ఛైర్మన్ తుహిన్‌కాంత పాండే తాము ఈ అనుసంధానతను పెంచడం ద్వారా రీట్, ఇన్వెట్‌లలోకి మరింతగా పెట్టుబడులు రాగలవని చెప్పారు. ప్రైమరీ మార్కెట్ల పరంగా ఐపిఒలద్వారా నిధులు సేకరణ మరింత సులభతరంచేసామని రైట్స్ ఇష్యూ, బాండ్లజారీ ప్రక్రియ మాత్రమే కాకుండా ఇపుడు ఇన్వెట్స్, రీట్స్‌లో కూడా పెట్టుబడులకు సరళీకృత విధానాలు అమలుచేయాలని యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం తాము ఆర్థిక మంత్రిత్వ శాఖ, అనేక రాష్ట్ర ప్రభుత్వాలనను కూడా ఇందులో భాగస్వాములను చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే బీమా క్రమబద్ధీకరణ అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డిఎఐ), పెన్షన్‌ఫండ్ రెగ్యులేటర్ డెవలప్‌మెంట్ అథారిటీ పిఎఫ్‌ఆర్డీయే, ఇపిఎఫ్‌ఒల వంటి వాటిని కూడా వీటిలో పెట్టుబడులకు భాగస్వాములను చేయాలని సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.అమెరికాలో అయితే రీట్స్ ఆస్తులు 360 లక్షలకోట్ల రూపాయలవరకూ ఉన్నాయని, జపాన్, సింగపూర్‌లలో గ్లోబల్ లిస్ట్ చేసిన రియాల్టీ మార్కెట్ సంస్థలున్నట్లు తెలిపారు. భారత్ ఇప్పటికీ 12శాతం వద్దనే ఉందన్నారు. ప్రస్తుతం భారత్‌లో 24 లిస్టెడ్ ఇన్విట్స్ ఉన్నాయని, రోడ్లు, విద్యుత్ పంపిణీ, పునరుత్పత్తి ఇంధనం, టెలికాం, గోదాములు, వాణిజ్య రియాల్టీల్లో విస్తరించాయని రీట్స్ మొత్తం విలువలు, ఇన్వెట్స్, ఎస్ఎం రీట్స్ మొత్తం కలిపితే 9.25 లక్షలకోట్లవరకూ ఉన్నాయని, ఏడులక్షలకోట్లు ఇన్విట్స్‌లోను, రూ.2.25 లక్షలకోట్లు రీట్స్, ఎస్ఎంరీట్స్‌లో ఉన్నాయని అన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం అయితే ర్యాష్ట ఇన్‌ఫ్రా ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టు ఏర్పాటుచేసిందని, రాష్ట్ర స్థాయిలో ఇన్‌ఫ్రా రంగంలో ఫండింగ్ ప్రోత్సహిస్తోందని తుహిన్‌కాంత పాండే అన్నారు. మున్సిపల్ బాండ్లు, రాష్ట్రస్థాయి ఇన్వెట్స్ సహజంగానే మరింత రాణిస్తాయని అన్నారు.



# క్షీణించిన పసిడి, వెండి ధరలు

**న్యూఢిల్లీ, నవంబరు 21:** బంగారం, వెండి ధరలు ఈరోజు భారీగా పతనమయ్యాయి. అమెరికాలో సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఉద్యోగాల గణాంకాలు అంచనాలను మించి బలంగా నమోదు కావడంతో ఫెడరల్ రిజర్వ్ సమీప భవిష్యత్తులో వడ్డీరేట్లను తగ్గించకపోవచ్చనే అంచనాలు పెరిగాయి. ఈ పరిణామం పసిడి ధరలపై ప్రతికూల ప్రభావాన్నిచూపింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర 10గ్రాములకు రూ. 1,067 (0.87శాతం) తగ్గి రూ. 1,21,697 వద్దకు చేరింది.వెండి డిసెంబర్ కాంట్రాక్టులు కిలోకు రూ.3,349 (2.17శాతం)పతనమై రూ. 1,50,802వద్ద ట్రేడ్ అయ్యాయి. ఇండియా బులియన్ అండ్‌జువెలర్స్ అసోసియేషన్ (ఐబిజెఎ) ప్రకారం 24క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు గురువారం నాటి రూ. 1,22,881 నుంచి రూ. 1,22,149కి దిగివచ్చింది.

# 90కోట్ల మందిని కనెక్ట్ చేసిన టెలివిజన్ నెట్‌వర్క్




**న్యూఢిల్లీ, నవంబరు 21:** ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రసార రంగం తన అద్భుతమైన వృద్ధిని వెల్లడించింది. దేశంలో 23కోట్ల కుటుంబాల్లోని 90 కోట్ల మంది వీక్షకులను టెలివిజన్ నెట్‌వర్క్ కలుపుతోందని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక గణాంకాలను విడుదల చేసింది. 2025 మార్చి నాటికి దేశంలో 918 ప్రైవేట్ శాటిలైట్ ఛానళ్లు పనిచేస్తున్నాయని ఈ నివేదిక పేర్కొంది. భారత మీడియా, వినోద రంగం 2024లో దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.2.5 లక్షల కోట్లు అందించింది. ఇది 2027 నాటికి రూ.3 లక్షల కోట్లు దాటుతుందని అంచనా. కేవలం టెలివిజన్, బ్రాడ్‌కాస్టింగ్ విభాగం నుంచే 2024లో దాదాపు రూ.68,000 కోట్ల ఆదాయం సమకూరింది. డిజిటల్ విస్తరణ, 4రీ ప్రసారాలు, స్మార్ట్ టీవీలు, 5బి, ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లు ఈ వృద్ధికి మరింత ఊతమిస్తున్నాయి. **డీడీ ఫ్రీ డిష్ కీలక పాత్ర:** దేశంలో డిజిటల్ సేవలను అందరికీ చేరువ చేయడంలో డీడీ ఫ్రీ డిష్ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6.5 కోట్ల ఇళ్లలో డీడీ ఫ్రీ డిష్ సేవలు అందుబాటులో ఉన్నాయి. 2014లో కేవలం 59 ఛానళ్లతో ప్రారంభమైన ఈ ఉచిత డీటీహెచ్ సేవ, 2025 నాటికి 482 ఛానళ్లకు విస్తరించడం విశేషం. 1959లో ప్రయోగాత్మకంగా ప్రారంభమై, 1982 ఏషియన్ గేమ్స్‌తో కలర్ టీవీ యుగంలోకి అడుగుపెట్టిన భారత టెలివిజన్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రసార నెట్‌వర్క్‌లలో ఒకటిగా నిలిచింది. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ మార్గనిర్దేశంలో టెలివిజన్ రంగం దేశ సామాజికఆర్థికాభివృద్ధికి అద్దం పడుతోంది. నవంబర్ 21న ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు ఏటా ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రసార భారతి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14